# ఆళ్వారుల పాశురాల్లో
# శ్రీవేంకటేశ్వర వైభవం


తెలుగు అనువాదం

**ఆచార్య శ్రీపాద జయప్రకాశ్**



ప్రచురణ

కార్యనిర్వహణాధికారి

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

**2012**

# ĀLWĀRULA PĀSURĀLLŌ
# SRĪ VĒNKATĒSWARĀ VAIBHAVAM

**By**
**Dr. S. JAYA PRAKASH**
Project Professor
Department of Tamil
Sri Venkateswara University
Tirupati -517 502

T.T.D. Religious Publications Series No. 932
© All Rights Reserved

First Edition: 2012

Copies: 1000

*Published by :*
**L.V. SUBRAHMANYAM**, I.A.S.,
Executive Officer,
Tirumala Tirupati Devasthanams,
Tirupati.

*D.T.P:*
Editor -in- Chief Office,
T.T.D, Tirupati.

*Printed at :*
Tirumala Tirupati Devasthanams Press,
Tirupati

# ముందుమాట

ద్రావిడ భాషలను తులనాత్మకంగా పరిశీలించినపుడు తమిళం లోనే అత్యంత ప్రాచీన సాహిత్యం లభ్యమవుతుందన్న విషయం తెలియవస్తుంది. క్రీ.పూ. 3వ. శతాబ్దం నుండి క్రీ.శ. 3వ శతాబ్దం వరకు తమిళంలో వచ్చిన సాహిత్యాన్ని సంగ సాహిత్యంగా చరిత్రకారులు నిర్ధారించారు. సంగ సాహిత్యానికి చెందిన అగనానూరు, పురనానూరు, కురుందొగై మొదలైన గ్రంథాలలో వేంగడం ప్రాంతానికి సంబంధించిన వర్ణన చాలా చోట్ల కనిపిస్తుంది. తిరుమలను ఆ రోజుల్లో వేంగడం అని పిలిచేవారు. ఇలంగోవడిగళ్ మహాకవి తన శిలప్పదిగార కావ్యంలో శ్రీవేంకటేశ్వరస్వామి అర్చామూర్తిని అత్యంత రమణీయంగా వర్ణించియున్నాడు. సంస్కృతం తప్ప మిగిలిన భాషల్లో శ్రీవేంకటేశ్వరుని స్తుతిస్తూ రచించిన మొట్టమొదటి పద్యంగా కూడ పండితులు దీనిని పరిగణించారు.

శ్రీమహావిష్ణువు ఒక్కడే పరతత్వమని నిరూపించడానికిశ్రీమన్నారాయణుని అనంత కళ్యాణ గుణ గణాలను పాశురాల రూపంలో గానం చేసి ప్రజలలో విష్ణు భక్తిని ప్రబోధించడానికి విష్ణుభక్తులైన ఆళ్వారులు తమిళ దేశంలో అవతరించారు. వీళ్లు మొత్తం 12మంది. వీరిని పన్నిద్దరాళ్వారు లంటారు. ఈ పన్నిద్దరాళ్వారుల పాశురాలను శ్రీ నాథమునులు సంకలనం చేశారు. ఈ పవిత్రగ్రంథానికి నాలాయిర దివ్య ప్రబంధం అని పేరు. ఆళ్వారులు ఆయా దివ్య దేశాల్లో వెలసిన శ్రీమన్నారాయణుని స్తుతిస్తూ పాశురాలను రచించారు. పన్నిద్దరాళ్వారులలో తొండరడి ప్పొడి ఆళ్వారు, మధురకవి ఆళ్వారు తప్ప మిగిలిన ఆళ్వారులందరూ తిరుమలలో వెలసిన శ్రీవేంకటేశ్వరుని భక్తిరసోదంచితములైన పాశురాలలో స్తుతించారు. తిరుమలకు సంబంధించి ఆళ్వారులు రచించిన పాశురాల ద్వారా ఆనాటి తిరుమల ప్రకృతి రామణీయకత, ఆళ్వారుల భక్తి ప్రపత్తులు, ఆనాటి ప్రజల ఆరాధనాది సంప్రదాయాలు మొదలైన ఎన్నో విషయాలు తెలుస్తున్నాయి.


శ్రీ కులశేఖరులు రచించిన పాశురాల ద్వారా తిరుమలలోశ్రీవేంకటేశ్వరుని సన్నిధి ముందున్న ద్వారానికి 'శ్రీకులశేఖర పడి' అనే పేరు వచ్చిన విషయం తెలుస్తుంది. (చూడండి పాశురం. 114) అలాగే శ్రీవేంకటేశ్వరుని అర్చామూర్తిని చూస్తున్నపుడు స్వామి తన దక్షిణ హస్తంతో తన తిరుపాదాలను చూపిస్తున్నట్లు కనిపిస్తుంది. దీని అంతరార్థాన్ని నమ్మాళ్వారు తన "అడిక్కీళ్ అమర్న్దు....." (చూడండి పాశురం-101) అనే పాశురం ద్వారా చక్కగా ఆవిష్కరించారు.

శిష్టరక్షణ, దుష్టశిక్షణ కోసం ఆ యుగాల్లో వేర్వేరు అవతారాలను ధరించిన ఆ శ్రీమహావిష్ణువు నేడు భక్తసంరక్షణార్థమై తిరుమలలో శ్రీవేంకటేశ్వరుడుగా దర్శన మిస్తున్నాడని అళ్వారులు పెక్కు పాశురాలలో వర్ణించారు. దీనినిబట్టి ఆ శ్రీమహావిష్ణువే నేడు కలియుగ ప్రత్యక్షదైవంగా తిరుమలలో వెలసియున్నాడనే అంశం స్పష్టమవుతుంది.

పవిత్ర క్షేత్రమైన తిరుమలను, భక్తజన పారిజాతమైన తిరుమలేశుని కీర్తిస్తూ ఆళ్వారులు రచించినతమిళ పాశురాలను సులభ సుందరమైన తెలుగులో ఆచార్య శ్రీపాద జయప్రకాశ్ అందించారు.

భక్తులీ గ్రంథాన్ని ఆదరిస్తారని ఆశిస్తున్నాను.

సదా శ్రీవారి సేవలో....



**(ఎల్.వి.సుబ్రహ్మణ్యం,** ఐ.ఏ.యస్.,)
కార్యనిర్వహణాధికారి
తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి.

# ప్రవేశిక

**వేంకటాద్రిసమం స్థానం**
**బ్రహ్మాండే నాస్తి కించన ।**
**వేంకటేశసమో దేవో**
**న భూతో న భవిష్యతి ॥**

శ్రీవేంకటాచలం వంటి దివ్యక్షేత్రంగాని, శ్రీవేంకటేశ్వరుని వంటి కళ్యాణ గుణ సంశోభితుడైన దేవుడుగాని ఎప్పుడూ ఎక్కడాలేదని పై శ్లోక భావం.

మన పాపాలన్నింటినీ సమూలంగా దహించివేయగల కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరుడేనని బ్రహ్మాండపురాణం చెబుతోంది.

**కృతే వరదరాజస్తు**
**త్రేతాయాం రంగనాయకః**
**ద్వాపరే చ జగన్నాథః**
**కలౌ వేంకటనాయకః ॥**

ఈ విధంగా వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలు, కావ్యాలు శ్రీవేంకటేశ్వరుని మహిమాతిశయాన్ని వేనోళ్ల కీర్తించాయి.

శ్రీవేంకటేశ్వరునికి సంబంధించిన ప్రసక్తి తమిళ సాహిత్యంలో అత్యంత ప్రాచీన కాలం నుండి కనిపిస్తూ ఉంది. తమిళ సాహిత్యంలో మనకు లభించే మొట్ట మొదటి గ్రంథం తొల్కాప్పియం. ఇది వ్యాకరణ, లక్షణ గ్రంథం. ఇది పాణినీయం కంటె ముందటిదని తమిళ పండితుల అభిప్రాయం. ఈ గ్రంథంలో వేంగడం ప్రసక్తి కనిపిస్తూ ఉంది. తమిళ దేశానికి ఎల్లలు చెబుతూ

**"వడ వేంగడ తెన్ కుమరి యాయిడై**
**తమిళ కూరు నల్లులగమ్"**

ఉత్తరాన వేంగడం, దక్షిణాన కన్యాకుమారి, మధ్య ఉన్నది తమిళం మాట్లాడే మంచి దేశం అని వేంకటాచలాన్ని తమిళ దేశానికి ఉత్తరపుటెల్లగా కీర్తించియున్నారు.

ప్రాచీన తమిళ సంగ సాహిత్యానికి సంబంధించిన అగనానూరు, పురనానూరు, కురుందొగై, ఐంగురునూరు మొదలైన గ్రంథాలలో వేంగడం ఒక మహా పర్వతంగానూ, తమిళ దేశానికి ఒక సరిహద్దుగాను వర్ణింపబడింది. మూడవ శతాబ్దికి చెందిన శిలప్పదిగారం కావ్యంలో తిరుమల అతి పవిత్రమైన పుణ్యక్షేత్రంగా పేర్కొనబడింది. కృతికర్త అయిన ఇలంగోవడిగళ్ శ్రీవేంకటేశ్వరుని దివ్యమంగళ విగ్రహాన్ని ఈ కావ్యంలో అద్భుతంగా వర్ణించాడు.

**వీంగు నీరరువి వేంగడ మెన్నుం**
**ఓంగు ఉయర్ మలైయత్తు ఉచ్చి మీమిసై**
**విరికదిర్ జాయిఱుం తింగళుం విళంగి**
**ఇరు మరుంగు ఓంగియ ఇడైనిలై త్తానత్తు**
**మిన్ను క్కొడి ఉడుత్తు విళంగువిల్ పూండు**
**నల్ నిఱ మేగం నిన్దదు పోల**
**ప్పగై అణంగు ఆழிయుం పాల్వెణ్ సంగముమ్**
**తగై పెఱు తామరై క్కైయిల్ ఏంది**
**నలంగిళర్ ఆరం మార్బిల్ పూండు**
**పొలంబూ ఆడైయిట్ పొలిందు తోన్ఱియ**
**సెంగణ్ నెడియోన్ నిన్ఱ వణ్ణముమ్**
**ఎన్ కణ్ కాట్టు ఎన్ఱు ఎన్ ఉళమ్ కవఱ్ఱ**
**వందేన్ .......** **(శిలప్పదిగారం, మదురై కాండం**

**కాడుకాణ్ గాదై 41-53)**



పొంగులు వారుతూ ప్రవహించే జల పాతాలుగల తిరువేంగడ మనే సమున్నత పర్వత శిఖరంలో తనకు ఇరువైపులా సూర్య చంద్రులు కాంతి కిరణాలతో దేదీప్యమానంగా ప్రకాశిస్తుండగా, నడుమ నల్లని వర్షా కాలపు మేఘము మెరుపులనే బంగారు వస్త్రాన్ని ధరించి ఇంద్ర ధనుస్సును ఆభరణంగా అలంకరించు కొని నిలబడి ఉన్నట్లు, అరిభీకరమైన చక్రాయుధం, పాలవంటి తెల్లని వర్ణముగల శంఖం, తామర తూడుల వంటి చేతులలో ప్రకాశిస్తుండగా, బంగారు పుష్పాలను పోలిన వస్త్రాన్ని, కాంతులీనుతున్న మణిహారాన్ని ధరించి. కెందామరలను పోలిన నేత్రాలతో, నీలమేఘ వర్ణ స్వరూపంతో నిలబడి ఉన్న శ్రీవేంకటేశ్వరుని దివ్యమంగళ విగ్రహాన్ని నాకు చూపించవా?" అని నా కళ్లు నా హృదయాన్ని కోరుతున్నాయి.

సంస్కృతం తప్ప మిగిలిన భారతీయభాషల్లో శ్రీవేంకటేశ్వర అర్చామూర్తి వైభవాన్ని అత్యద్భుతంగా వర్ణించిన మొట్ట మొదటి పద్యంగా దీనిని భావించవచ్చు. తమిళ సంగసాహిత్యం ఆధారంగా తిరుమలలో నెల కొనిఉన్న శ్రీవేంకటేశ్వరుడు క్రీ.శ. మొదటి శతాబ్దం నుండి తమిళులకు అత్యంత ప్రీతిపాత్రమైన దైవంగా పూజలందుకుంటున్నట్లు తెలుస్తున్నది.

విష్ణు భక్తులైన పన్నిద్దరాళ్వారులలో తొండరడి ప్పొడి ఆళ్వారు, మధుర కవి ఆళ్వారు తప్ప మిగిలిన ఆళ్వారులందరూ పవిత్రక్షేత్రమైన తిరుమలనూ, అక్కడ నెలకొని ఉన్న శ్రీవేంకటేశ్వరుని ప్రస్తుతిస్తూ పాశురాలను రచించారు. ఈ తమిళ పాశురాల భావాలను తెలుగు వారికి అందించాలనే సంకల్పంతో ఈ పుస్తకం రాయడం జరిగింది. ఇందులో ఒక్కొక్క ఆళ్వారుకు సంబంధించిన తిరునక్షత్రాలను, వారి రచనలను పొందు పరచడం జరిగింది.

ఆళ్వారుల పాశురాలకు తెలుగు లిప్యంతరీకరణం (Transliteration), తరువాత వాటి తెలుగు అనువాదం వరుసగా ఇవ్వడం జరిగింది. తమిళంలోని ழ వర్ణం లిప్యంతరీకరణంలో అలాగే ఇవ్వడం జరిగింది. ఇది తెలుగులో ళ, వర్ణానికి

సన్నిహితంగా ఉంటుంది. ర ఱ లభేదం నియతిగా పాటించలేదు. ఈ పాశురాలు ఆ నాటి తిరుమల ప్రకృతి రామణీయకతను, శ్రీవేంకటేశ్వరుని మహిమాతి శయాన్ని సంపూర్ణంగా ఆ విష్కరిస్తున్నాయి.

ఈ గ్రంథాన్ని దేవస్థానం ప్రచురణగా స్వీకరించి అందంగా ముద్రించిన తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీ L.V. సుబ్రహ్మణ్యంగారికి, ఎడిటర్ ఇన్ చీఫ్ ఆచార్య రవ్వా శ్రీహరిగారికి, ప్రధాన సంపాదకులు డా॥ శైలకుమార్‌గారికి హృదయపూర్వక నమస్కారాలు. కావలసిన పుస్తకాలను అందించి ప్రోత్సహించిన ఆత్మీయులు ఆచార్య కె. సర్వోత్తమ రావుగారికి కృతజ్ఞతా పూర్వక నమస్కారాలు. గ్రంథరచనలో నాకు సహకరించిన నా అర్ధాంగి డా॥ ఎం. సత్యవతికి, మా అమ్మాయి చిరంజీవి శ్రీదివ్యకు నా శుభాకాంక్షలు.

**శ్రీపాద జయప్రకాశ్**



# విషయ సూచిక


| ఆళ్వారులు | పాశురాల సంఖ్య | పుటలు |
|---|---|---|
| ముందుమాట | - | III |
| ప్రవేశిక | - | V |
| పొయ్‌గై ఆళ్వారు | 10 | 1 |
| పూదత్తాళ్వారు | 9 | 7 |
| పేయాళ్వారు | 19 | 13 |
| తిరుమళిసై ఆళ్వారు | 15 | 23 |
| నమ్మాళ్వారు | 52 | 33 |
| కులశేఖర ఆళ్వారు | 11 | 65 |
| పెరియాళ్వారు | 7 | 74 |
| తిరుప్పాణాళ్వారు | 2 | 81 |
| తిరుమంగై ఆళ్వారు | 63 | 84 |
| శ్రీ ఆండాళ్ | 16 | 124 |
| పాశురాల అకారాది పట్టిక : 135 | | |

శ్రీః

# శ్రీమతే రామానుజాయ నమః

## పొదు తనియనులు

శ్రీ శైలేశ దయాపాత్రం ధీభక్త్యాదిగుణార్ణవమ్
యతీంద్రప్రవణం వందే రమ్యజామాతరం మునిమ్.॥

లక్ష్మీనాథ సమారంభాం నాథయామునమధ్యమాం
అస్మదాచార్యపర్యంతాం వందే గురుపరంపరాం॥

యో నిత్యమచ్యుత పదాంబుజయుగ్మరుక్మ
వ్యామోహిత స్తదితరాణి తృణాయ మేనే
అస్మద్గురోర్భగవతోఽస్య దయైకసింధో
రామానుజస్య చరణౌ శరణం ప్రపద్యే॥

మాతా పితా యువతయ స్తనయా విభూతిః
సర్వం యదేవ నియమేన మదన్వయానామ్
ఆద్యస్య నః కులపతేర్వకుళాభిరామమ్
శ్రీమత్తదంఘ్రియుగళం ప్రణమామి మూర్ధ్నా॥

భూతం సరశ్చ మహదాన్వయ భట్టనాథ
శ్రీభక్తిసారకులశేఖరయోగివాహాన్
భక్తాంఘ్రిరేణు పరకాలయతీంద్రమిశ్రాన్
శ్రీమత్పరాంకుశమునిం ప్రణతోఽస్మి నిత్యమ్॥

ఆళ్వార్‌గళ్ వాழ్ది, అరుళిచ్చెయల్ వాழ్ది,
తాழ్వాదు మిల్ కురవర్ తామ్ వాழ్ది- ఏழ్ పారుం
ఉయ్య అవర్‌గళ్ ఉరైత్త వైగళ్ తామ్ వాழ్ది,
శెయ్యమఱై తన్నుడనే సేర్‌న్దు.

# పొయ్‌గై ఆళ్వారు

**తులాయాం శ్రవణే జాతం**
**కాంచ్యాం కాంచనవారిజాత్**
**ద్వాపరే పాంచజన్యాంశం**
**సరోయోగినమాశ్రయే.**

పొయ్‌గై ఆళ్వారులు కాంచీపురంలో తిరువెగ్గాకు చేరువనున్న తటాకంలోని తామర పుష్పంలో సిద్ధార్థి నామ సంవత్సరం, ఆశ్వయుజమాసం (తమిళం–ఐప్పసినెల), శుక్లపక్షం, అష్టమి మంగళవారం నాడు, శ్రవణా నక్షత్రంలో శ్రీమహావిష్ణువు శంఖమైన పాంచజన్యం అంశంలో ప్రభవించారు. వీరు తటాకంలో జన్మించినందువలన వీరికి పొయ్‌గై ఆళ్వారు అనీ, సరోయోగి అనీ నామాంతరాలున్నాయి. వీరు అంత్యాది పద్ధతిలో నూరు పాశురాలతో కూడిన 'ముదల్ తిరువందాది' అనే ప్రబంధాన్ని రచించారు.

# పొయ్‌గై ఆళ్వారులు

**ముదల్ తిరువందాది తనియన్**

**ముదలియాండాన్ అనుగ్రహించినది**

**కైదైసేర్ పూంబొழిల్ చూழ் కచ్చినగర్ వందుదిత్త,**
**పొయ్‌గై ప్పిరాన్ కవిఙ్ఞర్ పోరేరు,- వైయత్తు**
**అడియవర్‌గళ్ వాழ అరుందమిళ్ నూఱ్ఱందాది,**
**పడి విళంగ చ్చెయ్‌దాన్ పరిందు.**

తామర పుష్పాలను సమృద్ధిగా కలిగి అందమైన పొలాలతో కూడిన కాంచీ నగరంలో కవి వృషభమైన పొయ్‌గై ఆళ్వారులు అవతరించారు. ఈ లోకంలో భక్తులైన శ్రీవైష్ణవులను ఉజ్జీవింప జేయడానికై, అందమైన తమిళ భాషలో నూఱ్ఱందాది (ముదల్ తిరువందాది) అనే దీపాన్ని అనుగ్రహించి ప్రపంచంలో అజ్ఞానాంధకారాన్ని పొగొట్టారు.

**1.** **ఎழுవార్, విడై కొళ్వార్, ఈన్‌తుழாழியానై**
**వழுవా వగై నినైన్దు, వైగల్-తొழுవార్**
**వినై చ్చుడరై నందువిక్కుం వేంగడమే, వానోర్**
**మన చ్చుడరై త్తూండుం మలై** **26**

ఇహలోక సంపదలను ఆశించి ప్రార్థించే ఐశ్వర్యార్థులు, భగవదనుభవం కన్న ఆత్మానుభవమే గొప్పదని భావించే కైవల్యార్థులు, తులసి మాలాధరుడైన శ్రీమహావిష్ణువును ఒక్క క్షణమైనా ఎడబాసి ఉండలేని భగవత్ శరణార్థులైన జ్ఞానులు–ఈ మువ్వురికీ తమ తమ కర్మఫలాలను అనుభవించడానికి అడ్డంకిగా ఉన్న పాపమనే అగ్నిని దివ్యదేశమైన ఈ తిరుమల క్షణంలో ఆర్పివేస్తుంది. మరోవైపు ఈ తిరుమల పరమపదంలో నిత్యసూరుల హృదయదీపాలను ప్రజ్వలింపజేస్తూ ఉంది.



**2.** **వగైయఱు నుణ్ కేళ్వి వాయ్‌వార్‌గళ్ నాళుం**
**పుగై విళక్కుం పూంబునలుం ఏంది-దిసై దిసైయిన్**
**వేదియర్‌గళ్ సెన్ఱిఱైంజుం వేంగడమే వెణ్‌సంగం**
**ఊదియ వాయ్ మాలుగంద ఊర్** **37**

ఇల్లు, ఇల్లాలు, పిల్లలు, సిరిసంపదలు, పదవులు మొదలైన అల్పఫలాలను, దేవతాంతరాలను  పరిత్యజించగల సూక్ష్మబుద్ధులూ, శ్రుతజ్ఞానంగల విప్రులు అన్ని దిక్కులనుండి ధూపదీపాలను, సురభిళ పుష్పాలను, పవిత్ర జలాలను తీసుకొని శ్రీవేంకటాచలంలో నెలకొని ఉన్న శ్రీవేంకటేశ్వరుని సేవించడానికై రోజూ వస్తున్నారు. తెల్లని పాంచజన్య శంఖాన్ని తన పగడంవంటి పెదవులతో ఊదిన శ్రీవేంకటేశ్వరునికి దివ్యదేశమైన ఈ తిరుమల మిక్కిలి ప్రీతి పాత్రమైంది.

**3.** **ఊరుం వరియరవం ఒణ్ కుఱవర్ మాల్ యానై**
**పేర వెఱింద పెరుమణియై- కారుడైయ**
**మిన్నెన్ఱు పుఱ్ఱడైయుం వేంగడమే, మేలసురర్**
**ఎమ్మెన్నుంమాల దిడం** **38**

మచ్చిక చేయబడిన ఏనుగులు పొలాల్లో జొరబడి పంటను తిని వేస్తున్నాయి. వాటిని చూసి కురవలు తమ చేతుల్లో ఉన్న మాణిక్యాలను విసిరి ఏనుగులను పొలాల నుండి బయటకు తరుముతున్నారు. మాణిక్య కాంతులను మెరుపులుగాను, ఏనుగులను గర్జించే నల్లని మేఘాలుగను భావించి పాములు భయపడి  పుట్టలోనికి వెళ్లి తల దాచుకుంటున్నాయి. నిత్యసూరులు మాది అని అభిమానించే, అద్భుతమైన దృశ్యాలతో విరాజిల్లే ఈ తిరుమల శ్రీమహావిష్ణువు నెలకొని ఉన్న దివ్యదేశం అవుతుంది.

**4.** **ఇడందదు బూమి, ఎడుత్తదు కున్ఱం**
**కడందదు కంజనై, మున్నంజ-కిడందదువుం**
**నీరోద మాకడలే నిన్ఱదువుం వేంగడమే,**
**పేరోద వణ్ణర్ పెరిదు.** **39**

సముద్రజలాలను పోలిన వర్ణంగల శ్రీమహావిష్ణువు వరాహావతారాన్ని ధరించి భూమిని ఉద్ధరించాడు. శ్రీకృష్ణుడిగా అవతరించి గోవర్ధనపర్వతాన్ని ఎత్తి గోకులాన్ని రక్షించాడు. కంసుని భయంతో నశించేలాగ చేశాడు. క్షీరసాగరంలో పవళించి ఉన్న ఆ శ్రీమహావిష్ణువు నేడు తిరుమలలో భక్తులకు దర్శన భాగ్యాన్ని అనుగ్రహిస్తున్నాడు.

**5. పెరువిల్ పగ*ళ్గి* క్కుఅవర్ కై ఛ్చెందీ,**
**వెరువి ప్పూనం తుఅంద వే*ళ్గం*-ఇరు విసుంబిల్**
**మీన్ వీ*ళ్గ* క్కండు అంజుం వేంగడమే, మేలసురర్**
**కోన్ వీ*ళ్గ* క్కండుగందాన్ కున్రు. 40**

ఒక చేత్తో పెద్దవింటిని, మరొక చేత్తో మండుతున్న కొరివి కట్టెలను పట్టుకొని కొరవలు పొలాల్లో ఉన్న ఏనుగులను తరుమసాగారు. అదే సమయంలో ఆకాశాన్నుండి ఒక నక్షత్రం మండుతూ రాలి కిందపడింది. దాన్ని చూసి వేటగాళ్లు విసిరిన కొరివి కట్టెలని భయపడి ఏనుగులు భయశంకలతో స్తంభించి నిలిచి పోయాయి. అటువంటి శ్రీ వేంకటాచలంలో పూర్వం మహాక్రూరుడైన రాక్షసరాజు హిరణ్యకశిపుడు నిర్జీవుడై కిందపడగా చూసి సంతోషించిన శ్రీనరసింహావతారమూర్తి అయిన శ్రీమహావిష్ణువు నేడు తిరుమలలో నెలకొని ఉన్నాడు.

**6. ఉణర్వార్ ఆర్ఉన్ పెరుమై? ఊ*ళ్గి* దోఱు*ళ్గి***
**ఉణర్వార్ ఆర్ ఉన్నురువం దన్నై ?- ఉణర్వారార్**
**విణ్ణగత్తాయ్! మణ్ణగత్తాయ్! వేంగడత్తాయ్! నాల్వేద**
**పణ్ణగత్తాయ్! నీ కిడంద పాల్? 68**

పరమ పదమనే శ్రీవైకుంఠంలో నివాసమున్న స్వామీ! ఈ భూలోకంలో పెక్కు అవతారాలను ధరించిన ఓ పరంధామా! శ్రీ వేంకటాచలంలో నెలకొని ఉన్న నారాయణా! చతుర్వేదాలలో ప్రశంసింపబడిన పుణ్యమూర్తీ!. నీ మహిమాతిశయాన్ని గ్రహించగల సమర్థులు ఎవరు? కల్పముల పర్యంతం ఆలోచించినప్పటికీ నీ స్వభావాన్ని,



నీ స్వరూపాన్ని గ్రహించడానికి ఎవరివల్ల సాధ్యమవుతుంది? నీవు పవళించి ఉన్న క్షీరసాగరమహిమను గ్రహించగల సమర్థులు ఎవరు?

**7. వ*ళ్గి* నిన్రు నిన్నై తొ*ళ్గు*వార్, వ*ళ్గు*వా**
**మొ*ళ్గి* నిన్ర మూర్తియరే యావర్, ప*ళ్గు*దొన్రుం**
**వారాద వణ్ణమే విణ్కొడుక్కుం మణ్ణలంద**
**సీరాన్ తిరువేంగడమే. 76**

విశ్వాన్నంతా కొలిచిన ఆ పుణ్య శ్లోకుడు నెలకొని ఉన్న తిరుమలయే పరమ పదాన్ని ప్రసాదిస్తున్నపుడు భక్తితో నిన్ను సేవించిన వాళ్లు మోక్షాన్ని పొందుతారు అనడంలో ఏమాత్రమూ సందేహం లేదు.

**8. వేంగడముం విణ్ణగరుం వెగ్గావుం, అగ్గాద**
**పూం గిడంగిన్ నీళ్ కోవల్ పొన్నగరుం- నాన్గిడత్తుం**
**నిన్రాన్ ఇరుందాన్ కిడందాన్ నడందానే,**
**ఎన్రాల్ కెడుమాం ఇడర్. 77**

దివ్యదేశమైన తిరుమలలో శ్రీనివాసుడు అర్చామూర్తియై నిలబడి దర్శన మిస్తున్నాడని తలచి ధ్యానిస్తే మనం నిలబడి చేసే పాపాలన్నీ నశించి పోతాయి. పరమపదమైన ఆ శ్రీవైకుంఠంలో శ్రీమహావిష్ణువు ఆసీనులై ఉన్నారని తలచి ప్రార్థిస్తే మనం కూర్చొని చేసే పాపాలన్నీ మటుమాయమవుతాయి. తిరు వెగ్గా అనే పవిత్ర క్షేత్రంలో పరంధాముడు పవళించి ఉన్నాడని భావించి అర్చిస్తే మనం పడుకొని చేసే పాపాలన్నీ తొలగి పోతాయి. తిరుక్కోవలూరులో శ్రీమన్నారాయణుడు గమన రూపంలో మనోహరాకారంలో దర్శనమిస్తున్నాడని స్తుతిస్తే మనం నడుస్తూ చేసే పాపాలన్నీ నిర్మూలనమవుతాయి.

**9. పడైయారుం వాట్ కణ్ణార్ పారసినాళ్ పైంబూమ్**
**న్దొడైయలోడు ఏందియ దూబం - ఇడైయిడైయిల్**

**మీన్మాయ మాసూణుం వేంగడమే, మేలొరునాళ్**
**మాన్మాయ వెయ్దాన్ వరై** 82

కాంతివంతములైన నయనాలుగల స్త్రీలు ద్వాదశినాడు అందమైన పూల హారాలను ధరించి చేతిలో ధూపములతో స్వామిని అర్చిస్తున్నారు. వాళ్ల చేతుల్లోని ధూపములనుండి లేచిన పొగలు ఆకాశంలో మెరిసే నక్షత్రాలను కనిపించకుండా చేస్తున్నాయి. పూర్వం మాయలేడి వేషంలో వచ్చిన మారీచుని సంహారం చేసిన శ్రీరాముడు నివాసమున్న పర్వతం శ్రీవేంకటాచలం.

**10.** **ఉళన్ కండాయ్ నన్నెంజే! ఉత్తమన్ ఎన్నుం**
**ఉళన్ కండాయ్, ఉళ్లువా రుళ్లత్తు – ఉళన్ కండాయ్,**
**వెళ్లత్తి నుళ్లానుం వేంగడత్తు మేయానుం,**
**ఉళ్లత్తి నుళ్లా నెన్రోర్.** 99

ఓ మనసా! పురుషోత్తముడైన శ్రీమహావిష్ణువు మనల్ని అన్ని కాలాల్లోను రక్షించడానికి సిద్ధంగా ఉన్నాడు. అతడు సదా భక్తుల హృదయాల్లో నివసిస్తూ ఉంటాడు. క్షీరసాగరంలో పవళించి ఉన్నవాడునూ, శ్రీవేంకటాచలంలో నెలకొని ఉన్నవాడునూ అయిన ఆ పుణ్యశ్లోకుడు నా హృదయంలో నిత్యనివాసం చేస్తున్నాడని తెలుసుకో.

### వాళ్తిత్తిరునామం

**సెయ్యతులా వోణత్తిల్ సెగత్తుదిత్తాన్ వాళ్తియే,**
**తిరుక్కచ్చి మానగరం సెళ్తిక్క వందాన్ వాళ్తియే,**
**వైయందగళి నూరుం వగుత్తురైత్తాన్ వాళ్తియే,**
**వనజమలర్ క్కరువదినిల్ వందమైందాన్ వాళ్తియే,**
**వెయ్య కదిరోన్ తన్నై విళక్కిట్టాన్ వాళ్తియే,**
**వేంగడవర్ తిరుమలైయై విరుంబుమవన్ వాళ్తియే,**
**పొయ్గై ముని వడివళ్గుం పొర్పదముం వాళ్తియే,**
**పొన్ ముడియుం తిరుముగముం బూదలత్తిల్ వాళ్తియే,**

**పొయ్గై ఆళ్వార్ తిరువడిగళే శరణం**

# పూదత్తాళ్వారు

**తులా ధనిష్ఠాసంభూతం**
**భూతం కల్లోలమాలినః**
**తీరే ఫుల్లోత్పలే మల్ల**
**పుర్యామీడే గదాంశజమ్.**

మహాబలిపురానికి సమీపంలో ఒక మాధవీ పుష్పంలో సిద్ధార్థి నామసంవత్సరం ఆశ్వయుజమాసం (తమిళ ఐప్పసి నెల) శుద్ధ నవమి, బుధవారం, ధనిష్ఠా నక్షత్రంలో శ్రీమహావిష్ణువు ఆయుధమైన కౌమోదకి అనే గద అంశంలో పూదత్తాళ్వారు ఆవిర్భవించారు. వీరు అంత్యాది పద్ధతిలో నూరు పాశురాలతో కూడిన "ఇరండాం తిరువందాది" అనే ప్రబంధాన్ని రచించారు.

# పూదత్తాళ్వారు

**ఇరండాం తిరువందాది తనియన్**

**తిరుక్కురుగైప్పిరాన్ పిళ్లాన్ అనుగ్రహించినది**

**ఎన్ పిఱవి దీర ఇఱైంజినేన్ ఇన్నముదా,**
**అన్బే తగళియలిత్తానై, నన్ పుగళ్ సేర్**
**సీదత్తార్ ముత్తుగళ్ సేరుం, కడల్మల్లై**
**పూదత్తార్ పొన్నంగళల్.**

చల్లనిదీ, ముత్యాలచే సమృద్ధమైనదీ. సాటిలేనిదీ, అందరిచే ప్రస్తుతింపబడేదీ అయిన 'తిరుకుడల్ మల్లె' (మహాబలిపురం) అనే ఊరిలో అవతరించిన వారునూ. 'అన్బేతగళి' – అనే పాశురంతో ప్రారంభమయ్యేదీ, అమృతం వలె మధురమైనదీ అయిన 'ఇరండాం తిరువందాది' ని అనుగ్రహించిన వారునూ అయిన పూతద్దాళ్వారుల అందమైన తిరుచరణాలను నా జన్మబంధాలనుండి విముక్తి పొందడానికై నేను ప్రార్తిస్తున్నాను.

**11. శెన్దదు ఇలంగై మేల్ సెవ్వేదన్ సీట్రత్తాల్,**
**కొన్దదు ఇరావణనై క్కూఱుంగాల్, నిన్దదువుం**
**వేయోంగు తణ్ సారల్ వేంగడమే, విణ్ణవర్ తం**
**వాయోంగు తొల్ పుగళాన్ వందు. 25**

సకల దేవతల చేతనూ, పరమ పదంలోని నిత్య సూరుల చేతనూ ప్రస్తుతింపబడే సమస్త కళ్యాణగుణాత్మకుడు పరంధాముడు. ధర్మస్వరూపుడైన శ్రీరాముడు లంకకు వెళ్లి తన కోపాగ్నులచే రావణాసురుని భస్మీకృతుని గావించాడు. అతని పరత్వ సౌలభ్య గుణాలు అనంతమైనవి. భక్తులకోసం ఎన్నో అవతారాలను ధరించాడు. ఆ అవతారాల సమయాల్లో తన్ను దర్శించలేని వారి కోసమై, ఆర్తుల కష్టాలను పోగొట్టడానికై పవిత్రక్షేత్రమైన తిరుమలను ఆవాసంగా చేసుకొని భక్తులను



అనుగ్రహిస్తున్నాడు. దట్టంగా, ఏపుగా పెరిగిన వెదురు పొదలతో చల్లగా ఉన్న పర్వతప్రాంతం తిరుమల.

**12. మనత్తుళ్లాన్ వేంగడత్తాన్ మాకడలాన్, మట్రుం**
**నినై ప్పరియ నీళరంగత్తుళ్లాన్, ఎనై ప్పలరుం**
**దేవాది దేవ నెనప్పడువాన్, మున్నొరు నాళ్**
**మావాయ్ పిళంద మగన్. 28**

వేదజ్ఞులచే దేవాది దేవుడుగా ప్రస్తుతింపబడుతున్న వాడునూ, క్షీరసాగరంలో పవళించిన వాడునూ, గుఱ్రం రూపంలో తనను ఎదిరించడానికి వచ్చిన కేశి అనే రాక్షసుని నోటిని చీల్చి సంహరించిన గోపాల బాలకుడైన శ్రీకృష్ణుడునూ, దివ్యదేశమైన తిరుమలలో భక్తులకు దర్శనమిస్తూ నిలబడి ఉన్నవాడునూ, శ్రీరంగంలో శయనరూపంలో ప్రపన్నులకు సాక్షాత్కరించిన వాడునూ అయిన శ్రీమన్నారాయణా! నీవు నా జ్ఞాపకాల్లోనూ, నా హృదయంలోనూ శాశ్వతంగా కొలువున్నావు.

**13. తుణిందదు సిందై తుళాయలంగల్, అంగం**
**అణిందవన్ పేర్ ఉళ్లత్తు ప్పల్గాల్, పణిందదువుం**
**వేయ్ పిఱంగు సారల్ విఱల్ వేంగడవనైయే,**
**వాయ్ తిఱంగళ్ సొల్లుం వగై. 33**

తన దివ్య మంగళ శరీరంలో తులసిమాలను ధరించిన శ్రీమహా విష్ణువు తిరునామాలపైనే నా ఆలోచనలన్నీ స్థిరంగా కుదురుకొని ఉన్నాయి. వెదుళ్ల పొదలతో నిండిన తిరుమలలోని శ్రీవేంకటేశ్వరునికి నేను సాష్టాంగ నమస్కారా లర్పిస్తున్నాను. ఆ స్వామి తిరుకళ్యాణగుణాలనే నానోరు సదా జపిస్తూఉంది.

**14. ఉళదెన్ఱిఱు మావార్ ఉండిల్లై యెన్ఱు**
**తళర్దల్ అదనరుగుం శారార్, అళవరియ**

**వేదత్తాన్, వేంగడత్తాన్, విణ్ణోర్ ముడి దోయుం**
**పాదత్తాన్ పాదం పయిన్దు. 45**

వేదాలచే ప్రస్తుతింప బడుతున్న వాడునూ, తిరుమలలో నిత్యవాసం చేస్తున్న వాడునూ, నిత్యసూరులచే కైంకర్యాలందుకుంటున్న వాడునూ అయిన శ్రీమహావిష్ణువు తిరుచరణాలను నిత్యమూ సేవిస్తున్న వాళ్లు సంపదలు వస్తే మురిసి పోవడంగాని, సంపదలు కోల్పోయినపుడు దుఃఖించడం గాని చేయరు.

**15. పయిన్దదు అరంగం తిరుక్కోట్టి, పన్నాళ్**
**పయిన్దదువుం వేంగడమే, పన్నాళ్- పయిన్దదు**
**అణి తిగழుం సోలై అణి నీర్ మలైయే**
**మణి తిగழుం వణ్ తడక్కై మాల్. 46**

నీలమణిని పోలిన దేహ కాంతులను గలవాడునూ, తన్ను దర్శించిన వాళ్ల సంకటాలన్నీ తొలగి పోయేలా చేస్తున్న పురుషోత్తముడునూ, కరుణామృతాన్ని పంచి పెట్టే పెద్ద చేతులు గలవాడునూ, భక్తవత్సలుడునూ అయిన శ్రీమహా విష్ణువు శ్రీరంగం, తిరుగోష్టియూరు, తిరుమలై, తిరునీర్మలై మొదలైన దివ్యదేశాలలో నెలకొని ఉన్నాడు.

**16. నెఱియార్ కుழల్ కత్రై మున్నిన్దు పిన్ తాழ్న్దు**
**అఱియా దిళంగిరి యెన్రెణ్ణి, పిరియాదు**
**పూంగొడిగళ్ వైగుం పొరుపునల్ కున్రెన్నుం,**
**వేంగడమే యాం విరుంబుం వెఱ్పు. 53**

శ్రీవేంకటేశ్వరుని ధ్యానిస్తూ తమ్ముతాము మరిచి భక్తులు తిరుమలలో తపం చేస్తూ వస్తున్నారు. వాళ్ల తలవెంధ్రుకలు నిడుపుగా పెరిగి వ్రేలాడుతున్నాయి. వాటిపై పూల తీగలు వ్యాపించి ఉన్నాయి. పెక్కు జలపాతాలతో పుణ్యతీర్థాలతో కూడిన తిరుమలలో శ్రీవేంకటేశ్వరుడు సాక్షాత్కరించి ఉన్నాడు. ఆ దివ్యదేశం భక్తులమైన మాకు అత్యంత ప్రీతికరమైన పవిత్రక్షేత్రం.

**17. వెఱ్పెన్రిరుం జోలై వేంగడ మెన్రు ఇవ్విరండుం,**
**నిఱ్పెన్రు నీ మదిక్కుం నీర్మై పోల్, - నిఱ్పెన్రు**
**ఉళంగోయిల్ ఉళ్లం వైత్తుళ్లినేన్, వెళ్లత్తు**
**ఇళంగోయిల్ కైవిడే లెన్రు. 54**

తిరుమల అని చెప్పబడే పెక్కు పర్వతాలలో తిరుమల అని ప్రసిద్ధిగాంచినవి రెండు మాత్రమే, అవి దక్షిణ దిగ్భాగంలోని తిరుమాలిరుంజోలై, ఉత్తర దిగ్భాగంలోని తిరువేంగడమలై. ఈ రెండు దివ్యదేశాలు నీకు అత్యంత ప్రియమైనవి కదా! అలాగే ఓ భక్తవత్సలా! నీవు నా హృదయాన్ని కూడ నీకు ఇష్టమైన ప్రదేశంగా భావించి ఆవాసంగా చేసుకొని ఉండడం గ్రహించాను. నా హృదయాన్ని వాస స్థానంగా భావించిన ఓ భక్త జన పారిజాతా! నీవు ఎన్నడూ నీ ఆవాసమైన క్షీరసాగరాన్ని మాత్రము విడిచి పెట్ట వద్దు సుమా!

**18. పోదఱిందు వానరంగళ్ పూంజునై పుక్కు, ఆంగలర్న్ద**
**పోదరిందు కొందేత్తుం, పోదు ఉళ్లం! - పోదు**
**మణి వేంగడవన్ మలరడిక్కే శెల్ల,**
**అణి వేంగడవన్ పేరాయ్న్దు. 72**

తిరుమలలో జీవించే వానరాలన్నీ తెల్లవారు జామునే లేచి తామర పుష్పాలతో నిండిన జలాశయాలలో స్నానం చేసిన పిదప అప్పుడే వికసిస్తున్న పుష్పాలను కోసుకొని తిరుమలేశుడైన శ్రీవేంకటేశ్వరునికి సమర్పించి నమస్కరిస్తున్నాయి. ఓ నా హృదయమా! నీవు కూడ ఆ విధంగా బయలుదేరి ఈ భూలోకానికే ఆభరణంగా విరాజిల్లుతున్న, సమున్నతమైన తిరుమలలో వెలసిన శ్రీవేంకటేశ్వరుని తిరునామాలను జపిస్తూ అతని తిరుచరణాలను చేరుకోవాలనే కోరికతో పుష్పాలను సమర్పించు.

**19. పెరుగు మద వేழం మాప్పిడిక్కు మున్నిన్రు**
**ఇరుకణ్ ఇళ మూంగిల్ వాంగి, అరు గిరుంద**

**తేన్ కలందు నీట్టుం తిరువేంగడం కండీర్,**

**వాన్ కలంద వణ్ణన్ వరై** **75**

మద జలాన్ని స్రవిస్తున్న మగ ఏనుగు లేత వెదుళ్లను కోసి వాటిని పక్కనున్న తేనె తుట్టెలో ముంచి తనకు ప్రియమైన ఆడు ఏనుగుకు అందిస్తోంది. అటువంటి సంపద్భరితమైన తిరుమలలో జలధరశ్యాముడైన శ్రీమహావిష్ణువు ఆవాసముంటున్నాడు.

### వాళ్ళి త్తిరునామం

**అన్బేతగళి నూఱు మరుళినాన్ వాళ్ళియే,**
**ఐప్పసి యిల విట్టత్తి లవతరిత్తాన్ వాళ్ళియే,**
**నన్పుగళ్ సేర కురుక్కత్తి నాణ్మలరోన్ వాళ్ళియే,**
**నల్లతిరు క్కడన్ మల్లై నాదనార్ వాళ్ళియే,**
**ఇన్బురుగు చింద్దై తిరియిట్ట పిరాన్ వాళ్ళియే,**
**ఎళ్ళిల్ జ్ఞాన చ్చుదర్ విళక్కై యేట్రినాన్ వాళ్ళియే,**
**పొన్ పురైయుం తిరువరంగర్ పుగళ్ఘరై ప్పోన్ వాళ్ళియే,**
**బూదత్తాల్ తాళిణై యిప్పుదత్తిల్ వాళ్ళియే,**

**పూదత్తాళ్వార్ తిరువడిగళే శరణం**



# పేయాళ్వారు

**తులా శతభిష గ్జాతం**
**మయూర పురి కైరవాత్**
**మహాంతం మహదాఖ్యాతం**
**వందే శ్రీనందకాంశజమ్.**

చెన్నైలోని మైలాపూరులో సిద్ధార్థి నామ సంవత్సరం ఆశ్వయుజ మాసం (తమిళ ఐప్పసినెల) శుద్ధ దశమి గురువారం శతభిష నక్షత్రంలో శ్రీమహావిష్ణువు ఆయుధమైన నందకాంశంలో పేయాళ్వారు ఆవిర్భవించారు. వీరు అంత్యాది ప్రణాళిక తో నూరు పాశురాలను కలిగిన “మూన్టాం తిరువందాది” అనే ప్రబంధాన్ని రచించారు, వీరికి ‘మహాయోగి’ అనే పేరుకూడ ఉంది.

పొయ్గై ఆళ్వారు, పూదత్తాళ్వారు, పేయాళ్వారు ఈ ముప్పురనీ కలిపి ముదలాళ్వారులు (తొలి ఆళ్వారులు) అని పిలుస్తారు.

# పేయాళ్వారు

**మూన్ఱాం తిరువందాది తనియన్**

**కురుగై క్కావలప్పన్ అనుగ్రహించినది.**

**సీరారుం మాడ తిరు క్కోవలూరద నుళ్,**
**కారార్ కరు ముగిలై క్కాణ ప్పుక్కు– ఓరా**
**త్తిరుక్కండే నెన్ఱు ఉరైత్త సీరాన్ కழలే,**
**ఉరై క్కండాయ్ నెంజే! ఉగందు.**

అందమైన మేడలు కలిగిన తిరుక్కోవలూరులో వర్షాకాలపు నల్లని మేఘాన్ని పోలిన శ్రీమహావిష్ణువును సేవించడానికి వెళ్లి హృదయమనే అంతర్ దృష్టిచే దర్శించి "తిరుక్కండేన్..." అని ప్రారభించి నూరు పాశురాలతో కూడిన "మూన్ఱాంతిరువందాది" అనుగ్రహించిన పేయాళ్వారుల తిరుచరణాలను ఓ నా హృదయమా! సంతోషంగా కీర్తించు

**20. మాఱ్పాల్ మనం జుழிప్ప మంగైయర్ తోళ్ కైవిట్టు,**
**నూఱ్పాల్ మనం వైక్క నొయ్విదాం, నాఱ్పాల**
**వేదత్తాన్ వేంగడత్తాన్ విణ్ణోర్ ముడితోయుం**
**పాదత్తాన్ పాదం పణిన్దు. 14**

చతుర్వేదాలకు మాత్రమే కాక సాధారణ దృష్టికి కూడ సులభంగా వశీభూతుడయ్యే సౌలభ్యగుణ సముపేతుడు తిరుమలలోని శ్రీవేంకటేశ్వరుడు. దేవలోకవాసులు తమ తల మీదున్న కిరీటాలను అతని పాద పద్మాలకు సోకేలాగా అవనత శిరస్కులై నమస్కరిస్తుంటారు. పురుషోత్తముడైన ఆ స్వామి తిరు చరణాలకు నమస్కరించి ఎవరైతే వాటిని తమ హృదయల్లో నిలుపుకుంటారో వాళ్లకు యువతులను కౌగలించుకోవాలనే కామభావాలు తొలగిపోయి, వేదశాస్త్రాలలో మనసు కుదురు కొని శేషగిరినిలయుని అందుకోవడం సులభతరమవుతుంది.

**21. శిఱంద ఎన్ సిందైయుం సెంగణరవుం**
**నిఱైంద సీర్ నీళ్ కచ్చియుళ్ళుం, ఉఱైందదువుం**
**వేంగడముం వెఃగ్గావుం వేళుక్కై ప్పాడియుమే,**
**తామ్ కడవార్ తందుழாయార్. 26**

చల్లని తులసి మాలను ధరించిన శ్రీమహావిష్ణువు నిత్యవాసం చేసే పుణ్యక్షేత్రాలు (ఏవంటే) – స్వామినే సదా ధ్యానిస్తున్న నా హృదయం, ఎర్రని కన్నులు గల ఆదిశేషుడు, సంపద్భరితమైనదీ, విశాలమైనదీ అయిన కాంచీ నగరం, పవిత్రమైన తిరుమల, దివ్యదేశమైన తిరువెగ్గా, పుణ్యస్థలమైన తిరువేళుక్కై.

**22. శేర్న్ద తిరుమాల్ కడల్ కుడందై వేంగడం**
**నేర్న్ద ఎన్ సిందై నిఱై, విసుంబుం, వాయ్న్ద**
**మఱైపాడగం అనందన్ వణ్తుழாయ్ క్కణ్ణి,**
**ఇఱై పాడియాయ ఇవై 30**

క్షీరసాగరం, తిరుక్కుడందై (కుంభకోణం), తిరుమల, దృఢమైన నా హృదయం, నిండైన పరమ పదం, రహస్యార్థాలను పొందించుకొన్న చతుర్వేదాలు, తిరుప్పాడగం, ఆదిశేషుడు – ఇవన్నీ తులసి మాలాధరుడైన శ్రీమహావిష్ణువు ప్రీతితో నిత్యవాసం చేస్తున్న పవిత్ర క్షేత్రాలు.

**23. పాఱ్కడలుం వేంగడముం పాంబుం పని విసుంబుం,**
**నూఱ్ కడలుం నుణ్ణూల తామరైమేల్ – పాఱ్ప**
**ట్టిరుందార్ మనముం ఇడమాగ క్కొండాన్,**
**కురుందొసిత్త గోపాలగన్, 32**

వెలగ వృక్షాన్ని పెకలించి అందులో దాగి ఉన్న అసురుని సంహరించి, గోవత్సాలను రక్షించిన గోపాలకృష్ణుడు క్షీర సాగరంలో, తిరుమలలో, ఆదిశేషునిలో చల్లని పరమ పదంలో, సముద్రాన్ని పోలిన గంభీరమైన వేదాలలో, శాస్త్రాలలో

చెప్పబడిన విధంగా యోగసమాధిలో ఉన్న యోగుల హృదయాలలో నిత్యవాసం చేస్తున్నాడు.

**24. ఇఱైయాయ్ నిలనాగి ఎణ్ దిసైయుం తానాయ్,**
**మఱైయాయ్ మఱైప్పొరుళాయ్ వానాయ్ - పిఱైవాయ్న్ద**
**వెళ్లత్తరువి విళంగొలి నీర్ వేంగడత్తాన్,**
**ఉళ్లత్తి నుళ్లే ఉళన్. 39**

సకల జీవ కోటికి నాయకుడునూ, అష్టదిక్కుల్లోని సకల పదార్థాలను తనలో అంతర్భూతం చేసుకొన్నవాడునూ, వేదాలచే ప్రస్తుతింపబడుతున్న వాడునూ, వేదాలకు మూలరూపమైన వాడునూ, పరమపదానికి అధినాయకుడునూ, అయిన శ్రీవేంకటేశ్వరుడు చంద్రమండలానికి దగ్గరగా ఘోషిస్తున్న జలపాతాలతో కూడిన తిరుమలలో నిత్యవాసం చేస్తున్నాడు. పుణ్యమూర్తి అయిన ఆ తిరుమలేశుడు నా హృదయంలోనూ చోటుచేసుకొని ఉన్నాడు.

**25. ఉళన్ కండాయ్ నల్నెంజే! ఉత్తమనెన్టుం**
**ఉళన్ కండాయ్, ఉళ్లువారుళ్లత్తు - ఉళన్ కండాయ్,**
**విణ్ణొడుంగ క్కోడుయరుం వీంగరువి వేంగడత్తాన్**
**మణ్ణొడుంగ త్తానళంద మన్. 40**

మంచి హృదయమా! వినువీధిలోని సమస్త లోకాలన్నింటినీ ఒక మూలకు కుంచించుకు పోయేలా సమున్నతంగా పెరిగిన శిఖరాలను కలిగినదీ, ఎడతెగకుండా ప్రవహిస్తున్న జలపాతాలను పెక్కింటిని కలిగినదీ అయిన ఆ తిరుమల పవిత్రక్షేత్రంలో వెలసిన వాడునూ, సమస్త భూప్రపంచాన్ని తన తిరుచరణాలచే కొలిచిన వాడునూ, దేవాది దేవుడునూ, పురుషోత్తముడునూ అయిన శ్రీనివాసుడు మనల్ని రక్షించడంలో సదా జాగరూకుడై ఉంటాడు. తన్ను నిత్యమూ సేవించే భక్తుల హృదయాలలో ఆ దివ్యలీలామానుషమూర్తి ఆవాసముంటున్నాడు.



**26. పురిందు మదవేழ்ழం మాప్పిడియోడు ఊడి,**
**తిరిందు సినత్తాల్ పొరుదు - విరిందసీర్**
**వెణ్కోట్టు ముత్తుదిర్క్కుం వేంగడమే, మేలొరునాళ్**
**మణ్ కోట్టు కొండాన్ మలై. 45**

మదించిన మగ ఏనుగు ఆడు ఏనుగు మీదున్న ప్రణయకలహం కారణంగా తీవ్రమైన కోపంతో తన దంతాలను తిరుమల పర్వత సానువులపై మోదడం వలన దంతాల నుండి ముత్యాలు చెల్లా చెదరై కింద పడుతున్నాయి. పూర్వమొక యుగంలో సమస్త ప్రపంచాన్ని తన కోరలచే పైకెత్తి సంరక్షించి వరాహ మూర్తిగా అవతరించిన శ్రీమహావిష్ణువు ఆవాసమున్న పవిత్రస్థలం ఈ తిరుమల.

**27. తెళింద సిలాదలత్తిన్ మేలిరుంద మంది,**
**అళింద కదువనైయే నోక్కి, - విళంగియ**
**వెణ్ మదియం తావెన్నుం వేంగడమే, మేలొరునాళ్**
**మణ్ మదియిల్ కొండుగందాన్ వాழ்వు. 58**

ఎలాంటి కళంకమూ లేని స్వచ్ఛమైన స్ఫటికపురాతి తిన్నెపై కూర్చొని ఉన్న ఆడు కోతి మగ కోతిని చూసి, "కాంతులు విరజిమ్ముతున్న ఆ చంద్రబింబాన్ని తెచ్చి పెట్టవా?" అని అడుగుతోంది. అటువంటి పవిత్రప్రదేశం తిరుమల. ఈ తిరుమల పుణ్యక్షేత్రంలో పూర్వమొక కాలంలో వామనుడుగా అవతరించి మహాబలి చక్రవర్తి దగ్గర తన బుద్ధి చాతుర్యంతో ఈ భూమండలాన్ని దానంగా స్వీకరించిన శ్రీమహావిష్ణువు ప్రీతితో నెలకొని ఉన్నాడు.

**28. పండెల్లాం వేంగడం పాఱ్కడల్ వైగుందం,**
**కొండంగుఱై వార్క్కు క్కోయిల్ పోల్ వందు**
**వళంగిళరుం నీళ్సోలై వణ్ పూంగడిగై**
**ఇళం గుమరన్ తన్ విణ్ణగర్. 61**

పరమపదమైన శ్రీవైకుంఠాన్ని తన ఆవాసంగా చేసికొని దేవతలందరికీ దర్శన భాగ్యం అనుగ్రహిస్తున్న శ్రీమహావిష్ణువునకు ప్రీతికరమైన ప్రదేశాలు – క్షీరసాగరం, తిరుమల, తుమ్మెద గుంపులచే, ఆరామాలచే నిండిన తిరుక్కడిగై, తిరువిణ్ణగరం మొదలైనవి. ఈ ప్రదేశాలన్నీ ఆ స్వామి నా హృదయంలో ఆవాస మేర్పరచుకోవడానికి పూర్వం అతనికి ఆవాసాలుగ ఉండేవి.

**29. విణ్ణగరం వెఃగ్గా విరిదిరైనీర్ వేంగడం,**
**మణ్ణగరమ్ మామాడ వేళుక్కై – మణ్ణగత్త**
**తెన్ కుడందై తేనార్ తిరువరంగం తెన్‌కోట్టి,**
**తన్ కుడంగై నీరేట్రాన్ తాళ్ వు. 62**

తిరు విణ్ణగరం, తిరువెఃగ్గా, పెద్ద పెద్ద అలలచే నిండి జలసమృద్ధితో కూడిన తటాకాలు గల తిరుమల, "నగరమంటే ఇది కదా నగరం!" – అని అందరినీ ఆశ్చర్య పరవశులను చేసే పెద్ద పెద్ద భవంతులలో కూడిన తిరువేళుక్కై, భూమికి నాయక మణిగ విలసిల్లే తిరుక్కుడందై, తేనెలు జాలువారే ఆరామాలతో కూడిన శ్రీరంగం, దక్షిణదిగ్భాగాన నున్న తిరుగోష్ఠియూరు. – ఇవన్నీ వామనుడుగ అవతరించి దేవతలను రక్షించడానికి మూడడుగుల భూమిని యాచించిన శ్రీమహావిష్ణువు సంతోషంతో ఆవాసమున్న పవిత్ర క్షేత్రాలు.

**30. తాళ్ జడైయుం, నీళ్ ముడియుం, ఒణ్ మళువుం, శక్కరముం,**
**శూళ్రవుం పొన్నాణుం, తోన్టుమాల్ – శూళుం**
**తిరండరువి పాయుం తిరుమలై మేల్ ఎన్దైక్కు**
**ఇరండురువుం ఒన్గాయ్ ఇసైందు. 63**

కురుచయైన జడలను, పొడవాటి కిరీటాన్ని, అందమైన 'మళు' అనే ఆయుధాన్ని, శ్రీహస్తంలో చక్రాయుధాన్ని, కంఠంలో సర్పాలనే ఆభరణాలను, బంగారంతో చేయబడిన మొలతాటిని ధరించిన శంకరనారాయణుని రెండువిభిన్న



రూపాలు – నాలుగు దిక్కులా పెద్ద పెద్ద జలపాతాలతో కూడిన తిరుమలలో ఆవాసమున్న శ్రీమహావిష్ణువునకు ఏకరూపమై వెలసింది. ఇది ఏమి అద్భుతం!

**31. పార్త్త కడువన్ సునైనీర్ నిళల్ కండు,**
**పేర్ త్తోర్ కడువనెన ప్పేర్న్దు – కార్త్త**
**కళంగనిక్కు కైనీట్టు వేంగడమే, మేల్‌నాళ్**
**విళంగనిక్కు కన్టైఱిందాన్ వెఱ్పు. 68**

జలపాతాలలోని స్వచ్ఛమైన నీటి దగ్గరికి వచ్చిన మగ కోతి ఆ నీటిలో కనిపిస్తున్న తన ప్రతిబింబాన్ని చూసి అక్కడ వేరొక కోతి ఉన్నదను కొని భయపడి పరిగెత్తుతోంది. కొంత సేపైన తరువాత మళ్లీ అక్కడికి వచ్చి చెట్టుమీద కూర్చొని అక్కడి వెలగ పళ్లను కోయడానికి చేతులు చాస్తోంది. ఇవన్నీ దివ్యదేశమైన తిరుమలలో రోజూ జరిగే సన్ని వేశాలు. పూర్వమొక యుగంలో శ్రీకృష్ణావతారంలో వెలగపళ్లను రాల్చడానికై చేతి కర్రగా వృత్రాసురుని విసరి మట్టు పెట్టిన ఆ స్వామి పవళించిన పుణ్యక్షేత్రం తిరుమల.

**32. వెఱ్ పెన్టు వేంగడం పాడుం, వియన్‌తుళాయ్**
**కఱ్ పెన్టు శూడుం కరుంగుళల్ మేల్ – మల్‌పొన్ఱ**
**నీండ తోళ్ మాల్ కిడంద నీళ్ కడల్ నీరాడువాన్,**
**పూండ నాళెల్లాం పుగుం 69**

ఏదైనా ఒక పర్వతం గూర్చిన ప్రసక్తి వచ్చినపుడు నా కూతురు వెంటనే తిరుమలను ప్రస్తుతిస్తూ గానం చేయడం ప్రారంభిస్తుంది. తన వ్రతానికి సరియైనది అని భావించి తుమ్మెదలను పోలిన శిరోజాలలో తులసిమాలను అలంకరించు కొంటుంది. మల్లురనే రాక్షసులను మట్టి కరిపించిన బలిష్ఠములైన భుజాలను గల శ్రీమహావిష్ణువు పవళించిన క్షీరసాగరంలో స్నానం చేయడానికి సదా ఉవ్విళ్లూరు తుంటుంది.

**33. పుగు మదత్తాల్ వాయ్పూసి క్కీళ్ర్త్తాళ్ళ్న్దు, అరువి**
**ఉగు మదత్తాల్ కాల్కళువి క్కైయాల్ - మిగు మద త్తేన్**
**విండ మలర్ కొండు విఱల్ వేంగడవనైయే,**
**కండు వణంగుం కళిఱు. 70**

దివ్యదేశమైన తిరుమలలోని మత్తేభం తన కపోలాల నుండి ప్రవిస్తున్న మద జలాలను నోటితో కుప్పళించి ఆచమనం చేస్తుంది. పైనుండి కింద వరకు జలపాతంవలె వర్షిస్తున్న మదజలాలతో కాళ్లను శుభ్రంగా కడుగుకొని, తన తొండంతో మధువులు జాలువారుతున్నవీ, విరబూసినవీ అయిన సురభిళ పుష్పాలను కోసుకొని దేవాదిదేవుడైన తిరుమలవాసునికి సమర్పించి నమస్కరిస్తున్నది.

**34. కళిఱు ముగిల్ గుత్త క్కైయెడుత్తోడి,**
**ఒళిఱు మరుప్పొసి గై యాళి - పిళిఱి**
**విళ, కొన్ఱు నిన్ఱదిరుం వేంగడమే, మేల్ నాళ్**
**కుళ క్కన్ఱు కొండెఱిందాన్ కున్ఱు. 71**

మదించిన ఒక ఏనుగు తన తొండాన్ని పెకెత్తుకొని వేగంగా పరిగెత్తుకుంటూ వెళ్లి మేఘాలను తన ప్రత్యర్థి అయిన ఏనుగుగా భావించి వాటిని గుద్దుతోంది. దీన్ని చూసి 'యాళి' అనే మృగం ఆ ఏనుగు దంతాలను కిందపడేలా విరగ గొట్టి దాని ప్రాణాలను హరించి వేస్తోంది. ఈ సన్నివేశం దివ్యదేశమైన తిరుమలలో జరుగుతుంటుంది. పూర్వమొక యుగంలో శ్రీకృష్ణుడుగా అవతరించి వెలగ చెట్ల మీదికి చేతికర్రగా వత్సాసురుని విసిరి సంహరించిన పరమ పవిత్ర క్షేత్రం తిరుమల.

**35. కున్ఱొన్ఱినాయ కుఱమగళిర్ కోల్ వళై క్కై**
**సెన్ఱు విళైయాడుం తీంగిళైయ్ - వెన్ఱు**
**విళంగు మది కోళ్ విడుక్కుం వేంగడమే, మేలై**
**ఇళంగుమరర్ కోమా నిడం. 72**



దివ్యదేశమైన తిరుమల తప్ప వేరొక ప్రదేశం తెలియని కురవజాతి యువతులు గాజులను ధరించిన అందమైన చేతులతో నాట్యమాడుతున్నారు. వాళ్లు విహరిస్తున్నపుడు వాళ్లు చేతులతో కిందికిలాగి విడిచిన వెదురు కర్రలు చంద్రమండలంలోని రాహువును తాకగా దాని వలన చంద్రగ్రహణం తొలగి పోతున్నది. పరమ పదంలోని నిత్యసూరులకు నాయకుడైన శ్రీమన్నారాయణుడు నెలకొని ఉన్న పరమ పవిత్రక్షేత్రం తిరుమల.

**36. ఇడం వలమేళ్ పూండ ఇరవి త్తేరోట్టి,**
**వడముగ వేంగడత్తు మన్నుం, - కుడం నయంద**
**కూత్తనాయ్ నిన్ఱాన్ కురై కళలే కూఱువదే,**
**నాత్తనాలుళ్ల నలం. 73**

ఏడు గుర్రాలను పూన్చిన సూర్య భగవానుని రథాన్ని అంతర్యామియై నడిపిస్తున్న వాడునూ, ఉత్తర దిగ్భాగాన కనిపించే సమున్నత తిరుమల శిఖరంలో ఆవాసమేర్పరచుకొన్నవాడునూ, శ్రీకృష్ణుడుగా అవతరించి ప్రీతితో ఒక కుండను తల మీద పెట్టుకొని నాట్యమాడిన వాడునూ అయిన శ్రీమహావిష్ణువు తిరుచరణాలను ఆశ్రయించి స్తుతించడమే నాలుక వలన మనం పొందే పరమప్రయోజనం.

**37. శార్న్ద కడు తేయ్ప్ప త్తడావియ కోట్టు చ్చివాయ్**
**ఊర్న్దియంగుం వెణ్మదియి నొణ్ ముయలై - సేర్న్దు**
**సిన వేంగై పార్క్కుం తిరుమలైయే - ఆయన్**
**పున వేంగై నాఱుం పొరుప్పు. 75**

తిరుమల దివ్య దేశం సువిశాలమైనదిగా, పెక్కు శిఖరాలతో కూడినదిగా ప్రసిద్ధిగాంచింది. ఆ పర్వత శిఖరాగ్రాన తన పొట్ట ఒరుసుకొని పోతున్నట్లుగా మెల్లగా కదులుతోంది తెల్లని చంద్రబింబం. ఆ చంద్రబింబాన్ని పోలినట్లు తెల్లగా ఉన్న ఒక కుందేలును అటు ఇటూ కదలనీయకుండా కోపంగా చూస్తోంది ఒక పులి. ఇది

తిరుమల పర్వత సానువుల్లో జరిగే ఒక సన్నివేశం. పవిత్రమైన ఈ తిరుమలలో శ్రీకృష్ణుని అభిమానాన్ని చూర గొన్నవీ, సౌరభాలను విరజిమ్మేవీ అయిన వేంగై వృక్షాలు దట్టంగా విస్తరించి ఉన్నాయి.

**38.** **ముడింద పొழுదిల్ కుఱవాణర్, ఏనం**
**పడిందుழுసాల్ పైందినైగళ్ విత్త, - తడిన్దెழுంద**
**వేయ్ంగழై పోయ్ విణ్ తిఱక్కుం వేంగడమే, మేలొరునాళ్**
**తీంగுழల్ వాయ్ వైత్తాన్ సిలంబు.** **89**

మరణానికి అతి చేరువలో ఉన్న కురవజాతి వృద్ధనాయకులు అడవి పందులు వెదుళ్ల వేర్లను తినడం కోసం తమ కోరలచే లోతుగా తవ్విన భూముల్లో తినై ధాన్యాన్ని వెదజల్లిపైరు చేస్తుంటారు. నరకబడిన వెదుళ్లు మళ్లీ మోసులెత్తి మెల్లగా పెరిగి పెద్దవై అంతరిక్షాన్ని తాకడానికి ప్రయత్నిస్తుంటాయి. అటువంటి దివ్యదేశం ఈ తిరుమల. పూర్వమొక యుగంలో తన వేణుగానంచే రేపల్లెలోని ఆబాలగోపాలాన్ని సమ్మోహిత పరిచిన శ్రీకృష్ణభగవానుని అభిమానక్షేత్రంకూడ ఈ తిరుమలయే.

### వాழிత్తిరునామం

**తిరుక్కండే నెను నూఱుం జెప్పినాన్ వాழிయే,**
**చిఱంద వైప్పసియిఱ్ సదయం చెనిత్త వళ్లల్ వాழிయే,**
**మరు క్కమழுం మయిలైనగర్ వాழுవందోన్ వాழிయే,**
**మలర్ క్కరియ నెయ్దల్ తనిల్ వందుదిత్తాన్ వాழிయే,**
**నెరుక్కిడవేయిడై కழிయిల్ నిన్ఱ చెల్వన్ వాழிయే,**
**నేమి చంగన్ వడి వழగై నెంజిల్ వైప్పోన్ వాழிయే,**
**పెరుక్క ముడన్ తిరు మழிసై ప్పిరాన్ తొழுవోన్ వాழிయే,**
**పేయాళ్వార్ తాళిణైయిప్పెరు నిలత్తిల్ వాழிయే,**

**పేయాళ్వార్ తిరువడిగళే శరణం.**

# తిరుమழிసై ఆళ్వారు

**మఖాయాం మకరే మాసే**
**చక్రాంశం భార్గవోద్భవమ్**
**మహీసారపురాధీశం**
**భక్తిసారమహం భజే.**

చెన్నై సమీపంలో తిరుమళిసై అనేగ్రామం ఉంది. దీనికి మహీసార క్షేత్రం అనే పేరుకూడ ఉంది. ఈ పవిత్రక్షేత్రంలో విభవనామసంవత్సరం పుష్యమాసం (తమిళనెల తై) మఖనక్షత్రం, కృష్ణ దశమి శుక్రవారంనాడు తిరుమళిసై ఆళ్వారులు జన్మించారు. వీరు 96 పాశురాలను కలిగిన "నాన్ముగన్ తిరువందాది", 120 పాశురాలతోకూడిన 'తిరుచ్చందవిరుత్తం' అనే ప్రబంధాలను రచించారు. వీరికి భక్తిసారుడు అనే పేరుకూడ ఉంది.

# తిరుమఴిసై ఆళ్వారు

## నాన్ముగన్ తిరువందాది తనియన్

## శ్రీరామ పిళ్లై అనుగ్రహించినది

**నారాయణన్ పడైత్తాన్ నాన్ముగనై, నాన్ముగనుక్కు**
**ఏరార్ శివన్ పిఱందా నెన్నుంజొల్ – సీరార్**
**మొఴి సెప్పి వాఴలాం నెంజమే!, మొయ్పు**
**మఴిసై ప్పాండియే వాఴ్త్తు.**

శ్రీమన్నారాయణుడు చతుర్ముఖుడైన బ్రహ్మదేవుని పుట్టించాడు. ఆ బ్రహ్మదేవునికి పరమేశ్వరుడు ఉద్భవించాడు. ఆదిగా శ్రీమహా విష్ణువు మహిమాతిశయాలను ప్రస్తుతిస్తున్న ఈ ప్రబంధాన్ని చదివి సకలైశ్వర్యాలను కైవశం చేసుకోవచ్చు. ఓమనసా! సురభిళపుష్పాలతో నిండిన తిరుమళిసై ఆళ్వారుల తిరు చరణాలను ఆరాధించు.

**39.** **కుఱిప్పు ఎనక్కు కోట్టియూర్ మేయానై యేత్త**
**కుఱిప్పు ఎనక్కు నన్మై పయక్క, – వెఱుప్పనో?**
**వేంగడత్తు మేయానై మెయ్ వినైనోయ్ ఎయ్దామల్,**
**తాన్ కడత్తుం తన్మైయాన్ తాళ్ ?** **34**

తిరుగోష్ఠియూరులో వెలసిన ఆ శ్రీమన్నారాయణుని సదా పూజించాలన్నదే నా లక్ష్యం. దానివలన శుభాలు లభించాలని కోరుకోవడం కూడ నా లక్ష్యమే. ఈ విధమైన నా లక్ష్యాలవలన తిరుమలలో ఉన్న శ్రీ వేంకటేశ్వరుని అర్చించడంలో నేను నిర్లక్ష్యం వహిస్తానా? వ్యాధులను నాచెంత చేరకుండా అడ్డగించి నన్ను సంరక్షిస్తూ సకల శుభాలను అనుగ్రహిస్తూ వచ్చిన కరుణాసముద్రుడతడు. పరమపదాన్ని వదలి నాకోసమే తిరుమలలో వెలసిన శ్రీవేంకటేశ్వరుని తిరుచరణాలను నేను నిర్లక్ష్యం చేయగలనా? ఎవరైనా ఇల్లు వెతుక్కుంటూ వచ్చిన శ్రీ మహాలక్ష్మిని తిరస్కరిస్తారా?



**40.** **అఴైప్పన్ తిరువేంగడత్తానై క్కాణ,**
**ఇఴైప్పన్ తిరుక్కూడల్ కూడ – మఴైప్పేర్**
**అరువి మణి వరన్ఱి వందిఴియ, యానై**
**వెరువి యరవొడుంగుం వెఱ్పు.** **39**

తిరుమల వాసియైన శ్రీవేంకటేశ్వరుని కన్నుల విందుగా చూద్దామనే కోరికతో దర్శన భాగ్యం కలిగించమని నోరు తెరిచిప్రార్థిస్తున్నాను వర్షాకాలాల్లో తిరుమలలోని జలపాతాల్లో నీటిప్రవాహం అధికంగా ఉన్నపుడు అమూల్యములైన రకరకాల రత్నాల రాళ్లు ఆ వెల్లువలో కొట్టుకు వస్తుంటాయి. వాటిని నిప్పు కణికలుగా భావించి ఏనుగుల గుంపులు భయసంకోచాలతో నిర్విణ్ణులై నిలబడ్డాయి. రత్నాలనుండి వెలువడే కాంతులను మెరుపులుగా భావించి పాములు తమ పుట్టల్లోకి వెళ్లి దాక్కొంటున్నాయి. అటువంటి సన్నివేశాలతో కూడిన తిరుమలకు వెళ్లి శ్రీవేంకటేశ్వరుని దర్శించాలని నేను శకునం (కూడల్ ఇఴైత్తల్) చూస్తున్నాను. (కూడల్ ఇఴైత్తల్– అనేది ఒక రకమైన శకునం చూసేపద్ధతి.ఒక పెద్ద వలయంలో చిన్న చిన్న వలయాలను (లెక్కపెట్టకుండా) గీస్తారు. తరువాత ఆ చిన్న వలయాలను లెక్కపెట్టినపుడు అవి సరి సంఖ్యలో ఉన్నట్లయితే మనం అనుకొన్నది జరుగుతుందని పెద్దల నమ్మకం.)

**41.** **వెఱ్పెన్టు వేంగడం పాడినేన్, వీడాక్కి**
**నిఱ్కిన్టేన్ నిన్టు నినైక్కిన్టేన్ – కఱ్కిన్ట**
**నూల్వలైయిల్ పట్టిరుంద నూలాట్టి కేళ్వనార్,**
**కాల్ వలైయిల్ పట్టిరుందేన్ కాణ్.** **40**

వేర్వేరు పర్వతాల పేర్లను గానం చేస్తూ వస్తున్నప్పుడు తిరుమలను గురించి కూడ గానం చేశాను. అలా గానం చేసినపుడే నాకు వైకుంఠపదవి అనుగ్రహింపబడిందని భావించాను. నేను పలికిన చిన్న మాటకే నాకు సంప్రాప్తించిన మహద్భాగ్యం ఎంతటిదో కదా! ఈ రహస్యం తెలిసిన నేను సదా పవిత్ర క్షేత్రమైన తిరుమలనే ధ్యానిస్తున్నాను. వేదాలనే వలలో ఆ లక్ష్మీనాథుడు ఏ విధంగా అయితే

బంధింప బడి ఉన్నాడో ఆ విధంగా శ్రీవేంకటేశ్వరుని తిరుచరణాలనే వలలో నేను శాశ్వతంగా బంధింపబడి ఉన్నాను.

**42. కాణల్‌ఉఱుగిన్తేన్ కల్లరువి ముత్తుదిర,**
**ఒణ విఝవిల్ ఒలియదిర - పేణి**
**వరు వేంగడవా! ఎన్నుళ్లం పుగుందాయ్,**
**తిరు వేంగడమ్ అదనై చ్చెన్రు. 41**

ఘోషిస్తూ వేగంగా ప్రవహించే జలపాతాల నుండి ముత్యాలు. రత్నాలు వర్షిస్తున్నాయి. శ్రావణ నక్షత్ర శుభదినాన భక్తులు చేస్తున్న స్తోత్రపాఠాల ఘోష అంతటా ప్రతిధ్వనిస్తున్నది. ఇటువంటి తిరుమలలో ఆవాసమున్న ఓ పరంధామా! నీవు నా హృదయంలో ప్రవేశించి అక్కడే నెలకొని ఉన్నప్పటికీ నేను నీ ఆవాసమైన తిరుమలకు వచ్చి నిన్ను అర్చించాలని అభిలషిస్తున్నాను.

**43. శెన్రు వణంగు మినో సేణుయర్ వేంగడత్తై,**
**నిన్రు వినై కెడుక్కుం నీర్మైయాల్ - ఎన్రుం**
**కడిక్కమల నాన్ముగనుం కణ్ మూన్రత్తానుం,**
**అడిక్కమల మిట్టేత్తుం అంగు. 42**

మీపాపాలు నిర్మూలనం కావాలంటే ఆకాశాన్నంటే శిఖరాలతో, ముల్లోకాలు వ్యాపించిన కీర్తితో పరమ పవిత్రంగా ప్రస్తుతింపబడుతున్న తిరుమలకు వెళ్లి ప్రార్థించండి. మనకు విరోధులుగా ఉన్న మన పాపాలను సహజంగానే ఈ తిరుమల తొలగించగలదు. సువాసలీనే తామరలో ఉద్భవించిన బ్రహ్మదేవుడు, ముక్కంటి అయిన పరమేశ్వరుడు తిరుమలలో కొలువున్న శ్రీవేంకటేశ్వరుని తిరుచరణాలను పద్మాలతో సదా అర్చిస్తుంటారు.

**44. మంగుల్ తోయ్ చెన్ని వడ వేంగడత్తానై,**
**కంగుల్ పుగుందార్గళ్ కాప్పణివాన్ - తింగళ్**



**సడైయేఱ వైత్తానుం తామరై మేలానుం**
**కుడైయేఱ త్తాం గువిత్తుక్కొండు 43**

మేఘాల గుంపులు ఆకాశాన్నంటుతున్నాయి. అటువంటి సమున్నతమైన ఆకాశాన్నంటే ఎత్తైన శిఖరాలుగల తిరుమలలో వెలసిన శ్రీవేంకటేశ్వరునికి 'తిరువందికాప్పు' (మంగళ హారతి) నిర్వహించడానికై చంద్రశేఖరుడైన శివభగవానుడు. పద్మభవుడైన బ్రహ్మదేవుడు పూజాద్రవ్యాలను తీసుకొని ప్రతి రోజు సంధ్యా సమయంలో తిరుమలకు వెళ్తుంటారు.

**45. కొండు కుడంగాల్ మేల్ వైత్త కుఝవియాయ్,**
**తండ అరక్కన్ తలైత్తాళాల్ - పండెణ్ణి,**
**పోమ్ కుమరన్ నిఱ్కుం పొఝిల్ వేంగడమలైక్కే**
**పోమ్ కుమరరుళ్లీర్! పురిందు. 44**

పూర్వం ఒక సమయంలో బ్రహ్మదేవుని ఒడిలో చిన్నారి శిశువుగా ఉన్న పరమాత్ముడు దండింపబడవలసిన రావణాసురుని పది తలలను తన తిరుచరణాలచే తాకి లెక్క పెట్టి చూశాడు. నిత్య కౌమారంతో విరాజిల్లుతున్న ఆ స్వామి తిరుమలలో నిలబడి అందరినీ అనుగ్రహిస్తుంటాడు. ఆరామాలతో పరివేష్ఠింప బడిన ఆ తిరుమల క్షేత్రానికి మీరందరూ ప్రీతిగా వెళ్లండి.

**46. పురిందు మలరిట్టు పుండరీక పాదం,**
**పరిందు పడుగాడు నిఱ్ప - తెరిందెంగుం**
**తానోంగి నిఱ్కిన్హాన్ తణ్ణరువి వేంగడమే,**
**వానోర్క్కుం మణ్ణోర్క్కుం వైప్పు. 45**

పుష్పాల మీద పుష్పాలను చేర్చినట్లు భక్తులు పద్మాలను పోలిన స్వామి తిరుచరణాలను పుష్పాలతో అర్చించారు. నరికి కింద పడ దోయ బడిన వృక్షాలు ఏవిధంగా చలనం లేకుండా పడి ఉంటాయో ఆవిధంగా ఆ పరమాత్ముని

తిరుచరణాలలో భక్తులు చలనం లేకుండా చేతులు మోడ్చి నిలబడ్డారు. వారి మధ్యలో ఒక సమున్నత వృక్షం వలె అన్నిదిక్కులకు కనిపించేలాగా తన కళ్యాణగుణాలచే మహిమాతి శయంతో విరాజిల్లుతూ శ్రీమన్నారాయణుడు తిరుమలలో నెలకొని ఉన్నాడు. శీతల జలాలను కలిగిన జలపాతాలతో నిండిన తిరుమల అటు దేవతలకు ఇటు భూలోక వాసులకు గొప్ప నిధిగా నిలిచి ఉంది.

**47.** **వైప్పన్ మణి విళక్కా మామదియై, మాలు క్కెన్ఱు**
**ఎప్పొழుదుం కైనీట్టుం యానైయై - ఎప్పాదుం**
**వేడు వళైక్క క్కుఱవర్ విల్లెడుక్కుం వేంగడమే**
**నాడువళై త్తాడుమేల్ నన్ఱు.** **46**

'చల్లని కాంతులను వెదజల్లే అందమైన చంద్రుని తిరుమల వాసునికి ఆరిపోని దీపంగా ఉంచాలి' – అనే దృఢ నిశ్చయంతో ఎల్లప్పుడూ తన తొండాన్ని పైకి లేపి ఉన్న ఏనుగును బంధించడానికి అన్యప్రాంతాల నుండి వచ్చిన వేటగాళ్లు ప్రయత్నిస్తున్నారు. దీన్ని చూచిన వెంటనే ఆ ఏనుగును కాపాడ్డానికై తిరుమలలో నివసిస్తున్న కొరవజాతి ప్రజలు తమ చేతుల్లోకి విల్లంబులు తీసుకొంటున్నారు. పరమ పవిత్రమైన ఈ తిరుమలను దేశంలో ఉన్న ప్రజలందరూ ప్రదక్షిణంగా వచ్చి సంతోషంతో ఆడి పాడి అర్చించి నట్లయితే సకల శుభాలను పొందగలరు.

**48.** **నన్మణి వణ్ణనూర్ ఆళియుం కోళరియుం,**
**పొన్మణియుం ముత్తముం పూమరముం - పన్మణి నీ**
**రోడు పొరుదురుళుం కానముం వానరముం,**
**వేడు ముడై వేంగడం.** **47**

'యాళి' అనే జంతువులను, దృఢంగానూ చురుగ్గానూ ఉన్న సింహాలను, బంగారు గనులను. మాణిక్య శిలలను, ముత్యాలను, అందమైన పుష్పాలను అందించే వృక్షాలను, ప్రవాహంతో పాటు శ్రేష్ఠమైన రత్నాలను మోసుకుంటూ వేగంగా పడుతున్న



పెద్ద పెద్ద జలపాతాలతో కూడిన అరణ్యాలను, వానరులను, వేటగాళ్లను కలిగినది తిరుమల. శ్రేష్ఠమైన ఇంద్ర నీల మణి వంటి మేని కాంతులను కలిగిన శ్రీవేంకటేశ్వరుడు ఈ తిరుమలలో ఆవాసమున్నాడు.

**49.** **వేంగడమే విణ్ణోర్ తొழுవదువుం, మెయ్మ్మైయాల్**
**వేంగడమే మెయ్వినై నోయ్ తీర్ప్పదువుం - వేంగడమే**
**తానవరై వీழத்తన్నాழிప్పడై తొట్టు,**
**వానవరై క్కాప్పాన్ మలై.** **48**

ఎటువంటి ఫలాన్ని ఎదురు చూడకుండా నిజమైన భక్తితో భక్త బృందాలు తిరుమల వచ్చి శ్రీవేంకటేశ్వరుని అర్చిస్తుంటారు. తీరని కష్టాలను, ఘోరమైన పాపాలను, శరీరాన్ని బాధపెడుతున్న రోగాలను ఈ పవిత్ర తిరుమల క్షేత్రం దర్శన మాత్రంచేతనే పోగొట్టగలుగుతుంది. అసురులను నిర్మూలించి, దేవతలను రక్షించడానికై శ్రీవేంకటేశ్వరుడు చక్రయుధాన్ని ధరించి ఈ తిరుమలలో నెలకొని ఉన్నాడు.

**50.** **వీఱ్ఱిరుందు విణ్ణాళ వేండువార్, వేంగడత్తాన్**
**పాల్ తిరుంద వైత్తారే పన్ మలర్గళ్ - మేల్ తిరుంది**
**వాழ்వార్ వరుమది పార్త్తు అన్బినరాయ్, మఱ్ఱవర్క్కే**
**తాழ்వా యిరుప్పార్ తమర్.** **90**

ఈ ప్రపంచాన్ని వదలి వెళ్లిన (మరణించిన) తరువాత పరమ పదాన్ని పొందాలనే కోరికతో కొందరు తిరుమలలో శ్రీవేంకటేశ్వరునికి సామీప్యంలో ఉంటూ ఆ స్వామిని రక రకాల పుష్పాలతో అర్చిస్తుంటారు. వాళ్లకంటె కూడ భగవంతుని మనోగతాన్ని తెలుసుకొని పరమ భక్తితో శ్రీవేంకటేశ్వరుని ధ్యానిస్తూ శ్రీవైష్ణవులకు దాస్యభావంతో కైంకర్యం చేస్తూ వాళ్ల ఆశీర్వాదాలను ఎవరైతే పొందుతారో వాళ్లు మాత్రమే పరమానందంతో ఉండగలరు.

### తిరుచ్చంద విరుత్తం తనియన్
### తిరుక్కచ్చి నంబి అనుగ్రహించినది

**తరుచ్చంద పొఴిల్ తఴువు దారణియిన్ తుయర్ తీర,**
**తిరుచ్చంద విరుత్తం సెయ్ తిరుమఴిసై ప్పరన్ వరుమూర్,**
**కరుచ్చందుం కారగిలుం కమఴ కోంగుం మణనాఱుం,**
**తిరుచ్చందత్తుడన్ మరువు తిరుమఴిసై వళం బతియే,**

కల్పక వృక్షాలు, చందన వృక్షాలు నిండిన ఆరామాలతో పరివేష్టింప బడిన భూలోకంలోని ప్రజల కష్టాలను పోగొట్టడానికై 'తిరుచ్చంద విరుత్తం' అనే దివ్య ప్రబంధాన్ని అనుగ్రహించిన తిరుమఴిసై ఆళ్వారులు అవతరించిన స్థలం తిరుమఴిసై. చందన, అగరు, కోంగు ఊగా సువాసన లీనే వృక్షాలతో నిండినటువంటి పవిత్రక్షేత్రమైన తిరుమఴిసైలో పట్టపురాణి అయిన శ్రీమహాలక్ష్మి సంప్రీతితో కొలువైఉంది.

**ఉలగుం మఴిసైయుం ఉళ్ళునర్న్దు, తమ్మిల్**
**పులవర్ పుగఴ్ క్కోలాల్ తూక్క, ఉలగు తన్నై**
**వైత్తెడుత్త పక్కత్తుం, మానీర్ మఴిసైయే**
**వైత్తెడుత్త పక్కం వలిదు.**

చతుర్వేదాలలో నిష్ణాతులైనవారు, మునివరులు తమహృదయాల్లోని తరాజులో ఒక వైపు తిరుమఴిసై అనే ఊరును, మరొక వైపు భూలోకంలోని సమస్త దేశాలను ఉంచి పరిశీలించినపుడు అన్ని దేశాలను ఉంచిన తట్టకంటె జల సమృద్ధి కలిగిన తిరుమఴిసై అనే ఊరును ఉంచిన తట్ట బరువుగా కిందికి తూగింది.

**51. కున్ఱిల్ నిన్ఱు వానిలిరుందు నీళ్కడల్ కిడందు, మణ్**
**ఒన్ఱుసెన్ఱు ఒన్ఱైయుండు అదొన్ఱిడందు పన్ఱియాయ్**



**నన్ఱుసెన్ఱు నాళవఱ్ఱుళ్ నల్లుయిర్ పడైత్తు అవర్క్కు**
**అన్ఱు తేవమైత్తళిత్త ఆది దేవనల్లైయే? 48**

సమున్నతమైన తిరుమల దివ్య దేశంలోనూ, శుభాలకు నెలవైన పరమపదంలోనూ నెలకొని ఉన్న మహాపురుషుడవు నీవు. పూర్వం ఒక యుగంలో వామనుడుగా అవతరించి ఈ భూలోకాన్నంతా కొలిచి పిదప ప్రళయ కాలంలో రత్నగర్భయైన ఈ భూమిని కాపాడ్డం కోసం మింగి వేసి పొట్టలో దాచుకొన్నావు. వరాహావతారాన్ని ధరించి ఈ భూమిని కోరలతో పైకెత్తిన వాడవు నీవు. సజ్జనులందరినీ సృష్టించి వాళ్లలో రజో తామసాది గుణాలు ప్రవృద్ధమైనపుడు మానవులకంటె ఉన్నతంగా ఇంద్రాదిదేవతలను సృష్టించిన ఆదిదేవుడవు కదా నీవు.

**52. శెఴుంగొఴుం పెరుంబని పొఴిందిడ, ఉయర్న్దవేయ్**
**విఴుందులర్ న్దెఴుందు విణ్పుడైక్కుం వేంగడత్తుళ్ నిన్ఱు**
**ఎఴుందిరుందేన్ పొరుందు పూంబొఴిల్ తఴైక్కొఴుం**
**శెఴుందడం కుడందైయుళ్ కిడందమాలు మల్లైయే? 60**

తిరుమల దివ్య దేశంలో ఎడతెగకుండా కురుస్తున్న మంచు వర్షంవలె దట్టంగా పడుతూ ఉంది. సమున్నతంగా పెరిగిన అక్కడి వెదురు పొదలు తమమీద పడిన మంచు బిందువుల బరువుచే నేలమీదికి వాలి, పిదప సూర్య కిరణాలు సోకడం వలన మంచు బిందువులు తొలగిపోగా పైకి లేచినవై ఆకాశాన్నంటు తున్నాయి. పుష్ప, ఫల వృక్షాలతో కూడిన ఆరామాలను, జలసమృద్ధితో కూడిన తటాకాలను కలిగిన 'తిరుక్కుడందై' (కుంభ కోణం)లో తుమ్మెదలుగుంపు మొదట ఎత్తుగా పైకెగిరి, మళ్లీ కిందికి వచ్చి పుష్పాలమీద కూర్చుంటున్నాయి. తిరుమల పుణ్యక్షేత్రంలో నిలబడి, తిరుక్కుడందైలోశయనించి ఉన్న పరమ పురుషుడవు కదూ.!

**53. కడైంద పాఱ్కడల్ కిడందు కాలనేమియై క్కడిందు**
**ఉడైంద వాలి తన్ తనక్కు ఉదవ వందు ఇరామనాయ్**

**మిడైంద ఏళ్ మరంగళుం అడంగ వెయ్దు, వేంగడమ్**
**అడైంద మాలపాదమే అడైందు నాళుం ఉయ్మ్మినో** **81**

అమృతం కోసం మధించినదైన క్షీరసాగరంలో పవళించిన వాడునూ, కాలనేమి అనే రాక్షసుని సంహరించిన వాడునూ, వాలి తమ్ముడైన సుగ్రీవునికి సహాయం చేయడం కోసమై శ్రీరాముడుగా అవతరించి ఒకే బాణంచే ఏడు తాళ వృక్షాలను నేలకూల్చిన వాడునూ, తిరుమల దర్శనభాగ్యం అనుగ్రహిస్తున్న వాడునూ, దయా సాగరుడునూ అయిన శ్రీమహా విష్ణువు తిరుచరణాలకు శరణాగతులై శాశ్వత మోక్షసామ్రాజ్యాన్ని అందుకోండి.

### వాళ్తిరునామం

**అన్బుడ నందాది తొణ్ణూట్రాఱురైత్తాన్ వాళియే,**
**అళగారు న్దిరుమళిసై యమర్న్ద సెల్వన్ వాళియే,**
**ఇన్బమిగు తైయిల్ మగత్తింగుదిత్తాన్ వాళియే,**
**ఎళిల్ సంద విరుత్తం నూట్రిరుబదీందాన్ వాళియే,**
**మున్బుగత్తిల్ వందుదిత్త మునివనార్ వాళియే,**
**ముళుప్పెరుక్కిల్ పొన్నియెదిర్ మిదంద చొల్లోన్ వాళియే,**
**నన్ బువియల్ నాలాయిర త్తెళునూట్రాన్ వాళియే,**
**నాంగళ్ బత్తి శారాల్ ఇరు నర్పదంగళ్ వాళియే,**

**తిరుమళిసై యాళ్వార్ తిరువడిగళే శరణం.**

# నమ్మాళ్వారు

**వృషభే తు విశాఖాయాం**
**కురుగాపురి కారిజమ్ ।**
**పాండ్యదేశే కలేరాదౌ**
**శఠారిం సైన్యపం భజే ॥**

వీరు తిరునల్వేలి జిల్లాలోని ఆళ్వారు తిరునగరిలో కారి, ఉదయనంగై అనేదంపతులకు ప్రమాది సంవత్సరం వైశాఖశుక్ల చతుర్దశీ విశాఖనక్షత్రం కర్కటకలగ్నంలో శుక్రవారం నాడు శ్రీమహావిష్ణువు సేనాధిపతి అయిన విష్వక్సేనుని అంశంలో జన్మించారు. వీరు తిరువిరుత్తం (100). తిరు వాశిరియం(7), పెరియ తిరువందాది (87) తిరువాయ్ మొళి (1102) అనే ప్రబంధాలను రచించారు. వీరికి శఠగోపులు, శఠారి, మారన్, కారి మారన్, వకుళాభరణుడు అనే పేర్లున్నాయి.

# నమ్మాళ్వారు



**తిరువిరుత్తం తనియన్**

**కిడాంబి యాచ్చాన్ అనుగ్రహించినది.**

**కరువిరుత్త క్కుళి నీత్తపిన్ కామక్కడుం గుళివీళ్న్దు,**
**ఒరు విరుత్తం పుక్కుళ లుఱువీర్! ఉయిరిన్ పొరుళ్ గట్కు,**
**ఒరు విరుత్తం పుగుదామల్ కురుగైయర్ కోనురైత్త,**
**తిరు విరుత్తత్తు ఓరడి కఱ్ఱీర్ తిరునాట్టగత్తే!**

గర్భమనే వర్తులా కారపు గుంతనుండి బయట పడిన తరువాత మళ్లీ అల్ప సుఖాలనే ఘోరమైన గోతిలో పడి అల్లాడి పోతున్న ఓ ప్రజలారా! పుట్టినందులకు మీరు చేరు కోవలసిన లక్ష్యానికి అవాంతరాలు ఇంచుకైనా కలగకుండా ఉండడానికి తిరుకురుగూరు లోని ప్రజలకు ఆరాధనీయుడైన నమ్మాళ్వారు అనుగ్రహించిన తిరు విరుత్తం అనే గ్రంథంలో ఒక పాదమైనా నేర్చుకొని పరమపదంలో ఆనందంగా జీవించండి.

**54.** **కాణ్గిన్డ్రనగళుం**
**కేట్కిన్డ్రనగళుం కాణిల్ ఇన్నాళ్**
**పాణ్ కున్ఱ నాడర్ పయిల్గిన్డ్రన**
**ఇదెల్లాం అఱిందోమ్**
**మాణ్ కున్ఱమేంది తణ్ మామలై వేంగడత్తు**
**ఉంబర్ నంబుం**
**సేణ్గున్ఱం సెన్ఱు, పొరుళ్ పడైప్పాన్**
**కఱ్ఱదిణ్ణనవే.** **8**

తుమ్మెదలు తీయని నాదాన్ని ఆలపిస్తున్న పర్వతమైన తిరుమలను తన స్వదేశంగా భావించాడు నాయకుడు. అతను చేస్తున్న చేష్టలు. అతనిగురించి ఇతరులు చెబుతున్న సంగతులు – వీటిని పరిశీలించి చూసినపుడు గోవర్ధనగిరిధారి అయిన శ్రీకృష్ణుడు నేలకొని ఉన్న పవిత్రక్షేత్రమూ చల్లదనానికి ఆటపట్టూ అయిన తిరుమల ఉన్నత శిఖరాన్ని ఇతడు అధిరోహించి అక్కడ వస్తుసంచయం చేయాలనే తలంపుతో బయలుదేరడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తున్నది.

**55.** **మాయోన్ వడ తిరువేంగడ నాడ**
**వల్లిక్కొడి గాళ్!**
**నోయో ఉరైక్కిలుం**
**కేట్కిన్డ్రిలీర్! ఉరైయీర్ నుమదు**
**వాయో అదువన్ఱి వల్వినైయేనుం**
**కిళియు మెళ్గుం**
**ఆయో? అడుం తొండైయో?**
**అఱైయో! ఇదఱి వరిదే.** **10**

ఆశ్చర్యకరమైన గుణాలచే సంశోభితుడైన శ్రీవేంకటేశ్వరుడు ఆవాసమున్న తిరు వేంగడం అనే దివ్య దేశానికి చెందిన యువతులారా! నేను ఎంతగట్టిగా చెప్పినప్పటికీ నాప్రేమ రోగాన్ని మీరు అర్థం చేసుకోనడానికి ప్రయత్నించడం లేదు. ఇది ఏమి విపరీతం. నన్ను బాధిస్తున్నది ఏదో మీరు చెప్పకూడదా! మీ వదన సౌందర్యం నన్ను సమ్మోహితుని కావించి పీడిస్తున్నది. మీరు చేసే "ఆయో" (పొలాల్లో మంచెల మీదుండి పక్షులను తరమడానికి చేసే శబ్దాలు) అనే మధురములైన శబ్దాలు విని నేను, నాచిలుక కరిగిపోతున్నాము, దొండ పండును పోలినపెదవుల సౌందర్యం నా ప్రాణాలను హరిస్తున్నది. వీటిలో (మీ వదనం, 'ఆయో' – అని మీరు చేసేశబ్దాలు, ఎర్రనిపెదవులు) ఏదినన్ను బాధిస్తున్నదో చెప్పలేక పోతున్నాను. మీరైనా చెప్పకూడదా?.

**56.** **కయలో నుమ కణ్గళ్?**
**ఎన్ఱు కళిఱు వినవినిఱ్ఱీర్,**

**అయలో రతియిలుం**
**ఈ దెన్న వార్త్తై? కడల్ కవర్న్ద**
**పుయలోడులాం కొండల్**
**వణ్ణన్ పున వేంగడత్తెమ్మోడుం**
**పయలోవిలీర్, కొల్లై కాక్కిన్ఱ**
**నాళుం పలపలవే. 15**

పొలాల్లో అడుగు పెట్టిన నాయకుని చూసి చెలికత్తెలు ప్రశ్నిస్తున్నట్లు ఈ పాశురం సాగింది. 'మీరు ఎవరు' అని ప్రశ్నిస్తే "మీ ముఖంలో ఉన్నవి కళ్లా? లేకచేపలా?" అని తిరిగి మమ్మల్నే ప్రశ్నిస్తున్నావు. "ఎందుకిలా మమ్మల్ని వర్ణిస్తున్నావు? మమ్మల్ని వర్ణించడానికి నీకేమి హక్కు ఉంది" అని మేము మళ్లీ ప్రశ్నిస్తే సందర్భంలేకుండా ఏనుగును గురించి మాట్లాడుతున్నావు. పక్కనున్న వాళ్లందరూ చూసి మమ్మల్ని సందేహించేటట్లుగా దగ్గరిగా నిలబడి మాట్లాడుతున్నావు. నీకు ఎలాంటి సంబంధమూలేని ఒక అమ్మాయిని చూసి ఇలా మాట్లాడ్డం ఉచితమా? సముద్రంలోని నీటినంతా పీల్చిన మేఘాల వర్ణాన్ని పోలిన శరీర వర్ణంగల ఓ పరంధామా! శ్రీ వేంకటేశ్వరుని ఆవాసమైన తిరుమలలోని పొలాల్లో కావలికాస్తున్న మా దగ్గరికి వచ్చి దగ్గరి చుట్టరికం ఉందని చెబుతున్నావు. మేము ఇక్కడికి వచ్చి చాలా రోజులవుతోంది. ఇది వరకు మిమ్మల్ని చూడనే లేదే!

**57.** **ఇసైమిన్‌గళ్ తూదెన్ఱు ఇసైత్తాల్**
**ఇసైయిలం, ఎన్ తలై మేల్**
**అసై మిన్‌గళ్ ఎన్ఱాల్**
**అసైయుం గొలాం?, అంబొన్ మామణిగళ్**
**దిసై మిన్ మిళిరుం**
**తిరువేంగడత్తు వన్ దాళ్ సిమయం**



**మిసై మిన్ మిళిరియ పోవాన్,**
**వழிక్కొండ మేగంగళే! 31**

ఖరీదైనవీ, అందమైనవీ అయిన బంగారు రత్నాభరణాలు దశదిశాలా మెరుపు కాంతులను చిమ్ముతూ ప్రకాశమానంగావెలిగే తిరుమలలోని శిఖరాలలో మెరుపులను సృష్టించడానికి బయలు దేరిన మేఘాల్లారా! "మీరు వైకుంఠనాధునికి దూతగావెళ్లాలి" అని నేను ప్రార్థించినప్పటికీ నా కోరికను మన్నించడం లేదు. మీరు వెళ్తున్నపుడు నాతల మీద సోకేటట్లుగానైనా వెళ్లండి. అని ప్రార్థిస్తున్నాను. నా తలను స్పృశిస్తూ వెళ్తారా?

**58.** **ఒణ్ణుదల్ మామై మొళిపయ వామై, విరైందునందేర్**
**నణ్ణుదల్ వేండుం వలవ! కడాగిన్ఱు తేన్ నవిన్ఱ**
**విణ్ముదల్ నాయగన్ నీళ్ముడి వెణ్ముత్త వాసిగైత్తాయ్**
**మణ్ముదల్ సేర్వుఱ్ఱు, అరువిసెయ్యానిఱ్కుం మామలైక్కే 50**

సారథీ! మన రథాన్ని వేగంగా నడిపించు. అందమైన నెన్నుదురుగల మా నాయిక తన మేని కాంతులను కోల్పోక ముందే మనం అక్కడికి చేరు కోవాలి. కాబట్టి త్వరిత గతిని రథాన్ని పోనివ్వు. మనం ఎక్కడికి వెళ్లాలి అని అడుగుతున్నావా! చెబుతున్నాను విను. పరమ పవిత్రమైన తిరుమల క్షేత్రానికి మనం వెళ్లాలి. అక్కడ తుమ్మెదలు ఝుంకారం చేస్తూ మధురమైన సంగీతాన్ని ఆలపిస్తుంటాయి. పరమ పద నాధుడైన శ్రీవేంకటేశ్వరుడు తన నల్లని శిరోజాలలో ధరించి ఉన్న తెల్లని ముత్యాల హారాలను పోలిన జలపాతాలు అక్కడ సమృద్ధిగా ఉన్నాయి. అటువంటి దివ్య దేశమైన తిరుమలకు వేగంగా మన రథాన్ని తీసుకు వెళ్లు.

**59.** **ముల్లైయో ముழுముఱ్ఱుం పోన్దిల మొయ్ పూంగుழల్ కుఱియ**
**కలైయో వరైయిల్లై; నావోకుழுఖుం, కడల్ మణ్ణెల్లాం**

**విలైయో వెన మిళిరుంకణ్ ఇవళ్‌పరమే? పెరుమాన్**
**మలైయో, తిరువేంగడ మెన్ఱు కఱ్కిన్ఱ వాసగమే. 60**

నా కూతురికి వక్షోజాలు ఇంకా అభివృద్ధి చెందలేదు. ఈమె తలలో శిరోజాలు దట్టంగా నిడుపుగా పెరగక ఇంకా పొట్టిగానే ఉన్నాయి. వస్త్రాలను నడుములో నిలిచేలాగా సరిగా కట్టు కోవడానికి కూడా తెలియదు. ఈమె నాలుక ఇంకా పసిపిల్లల మాటలనే ఉచ్చరిస్తూ ఉంది. ఈ మె చూపులు ఇంకాస్థిరంగా ఒకచోట నిలువక ఈ భూమినంతా తిరిగి వస్తున్నాయి. ఈ విధంగా చిన్న పిల్లగా ఉన్న ఈమె శ్రీవేంకటేశ్వరుని ఆవాసమైన తిరువేంగడం అనే నామాన్ని మాత్రం స్పష్టంగానూ, గంభీరంగానూ ఉచ్చరిస్తూ ఉంది.

**60. కావియుం నీలముం వేలుం కయలుం పలపల వెన్ఱు,**
**ఆవియిన్ తన్మై అళవల్ల పారిప్పు, అసురైచ్చెట్ర**
**మావియంబుళ్ వల్ల మాదవన్ గోవిందన్ వేంగడంసేర్**
**తూవియం పేదైయన్నాళ్, కణ్‌గళాయదుణై మలరే. 67**

శ్రీమహా విష్ణువు గరుత్మంతుని అధిరోహించి క్రూరరాక్షసులను సమూలంగా నాశనం చేసిన పరాక్రమోపేతుడు. జగన్మాత అయిన శ్రీమహాలక్ష్మికి ప్రాణనాధుడు. గోవులను, గోపాలురను రక్షించిన పరమోదారుడు. మహిమోపేతుడు అయిన ఆస్వామి కొలువున్న తిరుమలలో అందమైన హంసను పోలినదైన నాయిక నివసిస్తున్నది. ఆమె కన్నులు రెండూ జంటగా ఉన్న తామర పుష్పాలను తలపిస్తున్నాయి. సెంగళునీర్ పుష్పాలు, నల్లని కలువ పూలు, కయల్ గండుచేపలు, జింకకన్నులు ఈమె అందమైన నయనాలముందు వెలవెల పోతున్నాయి. ఈమె నయనసౌందర్యం నన్ను వాడి వత్తలు చేస్తున్నది. ("ఎన్నడూ చలించని నీవు ఈమె సౌందర్యానికి దాసోహమయ్యావా?" అని స్నేహితుడు ప్రశ్నించగా నాయకుడు తాను నాయిక నయనసౌందర్యానికి సమ్మోహితుడయిన విషయాన్ని చెబుతున్నాడు.)



**61. ఉఱుగిన్ఱ కన్మంగళ్ మేలన ఓర్ప్పిలరాయ్ ఇవళై**
**పెఱుగిన్ఱ తాయార్ మెయ్ న్నొందు పెఱార్ కొల్? తుళాయ్ కుళల్‌వాయ్,**
**త్తుఱుగిన్ఱిలర్ తొల్లై వేంగడ మాట్టవుం సూళ్‌గిన్ఱిలర్**
**ఇఱుగిన్ఱదాల్ ఇవళాగం, మెల్లావి యెరి కొళ్లవే. 81**

(నాయకుని ఎడబాసిన నాయిక విరహా వేదనతో రోజు రోజుకు చిక్కి పోతున్నది. నాయిక పడుతున్న విరహవేదనను అర్థం చేసుకోలేక నాయిక తల్లి భూతవైద్యుని పిలిపించింది. నాయిక శరీరం కృశించి పోవడానికి గల కారణం తెలిసిన చెలికత్తె చెబుతున్న మాటలుగా ఈ పాశురం రూపొందింది)

"ఈమె రోగానికి కారణమేమిటి? ఈమెను రోగబాధనుండి విముక్తి కావించడానికి ఏమేమి చేయ వలసి ఉంటుంది" అని ఆలోచించ కుండా కూతురు రోగనివారణకై తల్లి భూతవైద్యుని పిలిపించడం మొదలైన పనులు చేస్తూఉంది. ఈమె శిరోజాలలో తులసిమాలను తురిమేవాళ్లు ఎవరూ లేరా! పవిత్రమైన తిరుమల క్షేత్రానికి ఈమెను పిలుచుకు వెళ్లాలని కూడ వీళ్లు ఆలోచించ లేదా! ఈ విధంగా ఉంటే వియోగవ్యసనం కారణంగా ఈమె శరీరంలో ప్రాణాలు నిలుస్తాయా! ఈమె పరితాపం రోజు రోజుకు ఎక్కువ అవుతున్నదే!

**తిరువాయ్ మొళితనియనులు**
**నాథ మునులు అనుగ్రహించినది.**

**భక్తామృతం విశ్వజనాను మోదనం**
**సర్వార్థదం శ్రీశఠగోప వాఙ్మయం**
**సహస్ర శాఖోప నిషత్ సమాగనుం**
**నమామ్యహం ద్రావిడ వేద సాగరం.**

భగవద్భక్తులకు అమృతాన్ని పోలినదీ, భక్తజన బృందానికి ఆహ్లాదాన్ని కలిగిస్తునదీ, కోరికలన్నింటినీ ఈడేర్చేదీ, సహస్ర శాఖోప శాఖలతో కూడిన సామవేదం

ఉపనిషత్తాది గ్రంథాలతో నిండినటువంటిదీ, అయిన శ్రీనమ్మాళ్వారుల 'తిరువాయ్ మొఱ్ఱి' అనే తమిళ వేద సాగరానికి నేను అంజలి సమర్పిస్తున్నాను.

### ఈశ్వర మునులు అనుగ్రహించినది.

**తిరువఱుది నాడెన్నుం తెన్ కురుగూ రెన్నుం,**
**మరు వినియ వణ్పొరున లెన్నుం, అరుమఱైగళ్**
**అందాది సెయ్దానడియిణైయే ఎప్పొఱుదుం,**
**సిందియాయ్ నెంజే! తెళిందు.**

నా హృదయమా! నీవు సదా తిరువఱుది అనీ, తిరుక్కురుగూరు అనీ, జీవనది అయిన తామ్రపర్ణి అనీ మననం చేస్తుండు.సంస్కృతభాషలో ఉన్న వేదాలను తిరువాయ్ మొఱ్ఱి రూపంలో తమిళవేదంగా అనుగ్రహించిన నమ్మాళ్వారుల దివ్యమైన తిరుచరణాలను ఉపాయంగా స్వీకరించి సదా ధ్యానిస్తూ ఉందువుగాక.

### చొట్టై నంబిగళ్ అనుగ్రహించినది.

**మనత్తాలుం వాయాలుం వణ్ కురుగూర్ పేణుం,**
**ఇనత్తారై యల్లాదు ఇఱైంజేన్, దనత్తాలుం**
**ఏదుం కుఱైవిలేన్, ఎందై శడగోపన్**
**పాదంగళ్ యాముడైయ పఱ్ఱు.**

అందమైన తిరుక్కురుగూరుకు చెందిన వంశంలో ఉద్భవించిన మహాపురుషులకు తప్ప వేరెవరికీ నేను మనసులో గాని, వాక్కులో గాని నమస్కరించను. నాతండ్రి అయిన శ్రీనమ్మాళ్వారుల తిరుచరణాలను ఆశ్రయించి ఉండడం వలన నేను సకలైశ్వర్య సముపేతుడనై, ఎలాంటి కొరతా లేకుండా సుఖంగా ఉన్నాను.



### అనంతాళ్వాన్ అనుగ్రహించినది.

**ఏయ్ంద పెరుంగీర్తి ఇరామానుజ మునితన్,**
**వాయ్ంద మలర్ ప్పాదం వణంగుగిన్టేన్, ఆయ్ంద పెరుం**
**జీరార్ శడగోపన్ సెందమిళ్ వేదం తరిక్కుం**
**పేరాద వుళ్లం పెఱ.**

"సర్వోత్కృష్టమైనదిగా పరిగణింపబడిన శ్రీనమ్మాళ్వారుల 'తిరువాయ్ మొఱ్ఱి' అనే తమిళ వేదాన్ని సదా అధ్యయనం చేస్తుండాలి" అనే స్థిరచిత్తాన్ని నేను కలిగి ఉండాలి. ఆ పవిత్రగ్రంథాన్ని తప్ప వేరొక దాన్ని నా మనసు తలచ కుండా ఉండాలని కోరుకుంటూ శ్రీ మహా విష్ణువు తిరుచరణాలకు వినమ్రుడనై ప్రణామాలర్పిస్తున్నాను.

### భట్టరులు అనుగ్రహించినది

**వాన్ తిగఴుం సోలై మదిళరంగర్ వణ్పుగఴ్ మేల్**
**ఆన్ఱ తమిఴ్ మఱైగళాయిరముం, ఈన్ఱ**
**ముదల్ తాయ్ శడగోపన్, మెయ్మ్బాల్ వళర్త్త**
**ఇదత్తాయ్ ఇరామనుజన్.**

ఆకాశాన్నంటుతున్నట్లు సమున్నతంగా పెరిగిన వృక్షాలతో కూడిన ఆరామాలను, విశాలమైన ప్రాకారాలను గల దివ్యదేశమైన శ్రీరంగంలో నంబెరుమాళ్ శయనించి ఉన్నారు. ఆస్వామి తిరుకళ్యాణగుణాలను కీర్తిస్తున్న తమిళ వేదమైన తిరువాయ్ మొఱ్ఱి పాశురాలను వెయ్యింటిని కన్న తల్లి శ్రీనమ్మాళ్వారులు. వాటిని పెంచిన తల్లి శ్రీ ఎంబెరుమానారు.

**62.** **కణ్ణావాన్ ఎన్నుం,**
**మణ్ణోర్ విణ్ణోర్క్కు,**

**తణ్ణార్ వేంగడ,**

**విణ్ణోర్ వెఱ్పనే.** **1-8-3**

చల్లనైనదీ, నిత్యసూరులకు ఆవాసమైనదీ, పవిత్రక్షేత్రంగా ప్రసిద్ధి చెందినదీ అయిన తిరుమలలో నెల కొన్న శ్రీమహావిష్ణువు వియత్తలం లోని దేవాది దేవులకు, భూమిలోని మనందరికీ (కన్నును పోలిన వాడు) జీవాధారమైన వాడు.

**63.** **ఎన్ తాయ్! తణ్ తిరువేంగడత్తుళ్ నిన్దాయ్!**
**ఇలంగై చెట్రాయ్!, మరామరం**
**పైందాళేழురువ**
**ఒరు వాళి కోత్త విల్లా!,**
**కొందార్ తణ్ణాందుழాయినాయ్! అముదే!**
**ఉన్నై ఎన్నుళ్లే కుழైత్త ఎం**
**మైందా! వాన్ ఏఱే !**
**ఇని ఎంగు ప్పోగిన్దదే?** **2-6-9**

నాతండ్రీ! చల్లని తిరుమలలో నెలకొన్న నాస్వామీ! లంకా రాజ్యాన్ని జయించిన పరాక్రమశాలీ! ఏడు మహావృక్షాల మొదళ్లు కదలి పోయేలా చీల్చు కుంటూ వెళ్లగలిగిన బాణాన్ని ప్రయోగించిన (గొప్పవింటిని గల) కోదండ పాణీ! తులసి మాలాలంకృతుడైన నా ప్రేమస్వరూపీ! ఓ అమృతమూర్తీ! నాహృదయంలో నిన్ను లీనం చేసు కొన్నాను. నిత్య యౌవనంతో విరాజిల్లుతున్న ప్రభూ! నిత్యసూరులకు నాయకుడా! నాలో లీనమైన నీవు నన్ను వదలి ఎక్కడికో ఎందుకు వెళ్లావు.?

**64.** **పోగిన్ద కాలంగళ్ పోయ కాలంగళ్**
**పోగు కాలంగళ్, తాయ్ తందై ఉయి**
**రాగిన్దాయ్! ఉన్నై నాన్**
**అడైందేన్ విడువేనో?,**



**పాడుగిన్ద తొల్ పుగழ் మూవులగుక్కుం**
**నాదనే! పరమా! తణ్వేంగడం**
**మేగిన్దాయ్! తణ్ తుழாయ్**
**విరైనాఱు కణ్ణియనే!** **2-6-10**

దిగంతాలకు వ్యాపించిన కీర్తితో విరాజిల్లే ముల్లోకాధిపతీ! చల్లని తిరుమలలో నెలకొన్న నా స్వామీ! సువాసలీనే తులసి మాలను ధరించిన నా తండ్రీ! భూత భవిష్య ద్వర్తమాన-ఈ మూడు కాలాల్లోనూ తల్లిగానూ, తండ్రిగానూ, ప్రాణంగానూ ఉంటూ వచ్చిన ఆపద్బాంధవా! కళ్యాణగుణాలచే విరాజిల్లే మాధవా! నాలో లీనమైన నిన్ను నేను వదలుకుంటానా!

**65.** **పఱ్పనాబన్ ఉయర్వఱ ఉయరుం పెరుందిఱలోన్,**
**ఎఱ్పరన్ ఎన్నై ఆక్కి క్కొండు ఎనక్కే తన్నై తంద**
**కర్పగం ఎన్ అముదం కార్ముగిల్ పోలుం వేంగడనల్**
**వెఱ్పన్, విసుంబోర్ పిరాన్ ఎందై దామోదరనే!** **2-7-11**

అందమైన తామర పుష్పాన్ని నాభియందు గల వాడునూ, బలపరాక్రమాలలో, ఔన్నత్యంలో తనకు తానే సాటి అయిన వాడునూ, నాపైనే తన చిత్తాన్ని కేంద్రీకరించిన వాడునూ, నన్ను తనకు దాసునిగా చేసుకొని నాకే తన్ను తాను సమర్పించు కొన్న కల్పక వృక్షాన్ని పోలిన వాడునూ, నాకు అమృతం వంటి వాడునూ, నల్లని మేఘాన్ని పోలిన తిరువేంగడమనే పర్వతాన్ని కలిగిన వాడునూ, నిత్యసూరులకు నాయకుడునూ అయిన ఆ పరమాత్ముడు నాకు తండ్రి.

**66.** **ఒழివిల్ కాలమెల్లాం ఉడనాయ్ మన్ని,**
**వழువిలా అడిమై సెయ్యవేండుమ్ నామ్,**
**తెழికురలరువి త్తిరువేంగడత్తు,**
**ఎழిల్ కొళ్ శోది ఎందై తందై తందైక్కే** **3-3-1**

అసమాన సౌందర్యంతో పరంజ్యోతిస్వరూపుడైన ఆ పరంధాముడు, నా తండ్రి తండ్రికి తండ్రి అయినవాడు. ఘోషిస్తున్న జలపాతాలతో కూడిన తిరుమలలో ఆ స్వామి నెలకొని ఉన్నాడు. ఆపరమాత్మునికి ఎల్లప్పుడూ ఎడతెగకుండా సర్వదేశ, సర్వకాల సర్వావస్థల్లో ఎలాంటి కొరతా లేకుండా అంటే కైంకర్యంలో ఏ భాగాన్నీ వేరెవరికీ ఇవ్వకుండా దాసభూతుడనైన నేనే సమస్త కైంకర్యాలను చేయాలని అభిలషిస్తున్నాను.

**67.** **ఎంద్దై తంద్దై తంద్దై తంద్దై త్తంద్దైక్కుం**
**ముంద్దై, వానవర్ వానవర్ కోనోడుం,**
**సిందు పూమగిళ్లుం తిరువేంగడత్తు,**
**అందమిల్ పుగళ్ క్కారెళిల్ అణ్ణలే.** **3-3-2**

తిరుమలేశ్వరుడు ఏడేడు తరాలకు మాత్రమే కాదు. దానికంటె అధికంగా నాకు తండ్రిగా, స్వామిగా ఉన్నాడు. నీల మేఘశ్యాముడై అనంతములైన కీర్తి ప్రతిష్టలతో విరాజిల్లే ఆ పరంధాముని నా ఇల వేల్పుగా భావించి పూజిస్తున్నాను. నిత్యసూరులు, విష్వక్సేనుడు, ఆదిగాగల దేవాది దేవతలు, ఆనందమగ్నులై తరలి వచ్చి సురభిళ పుష్పాలతో శ్రీవేంకటేశ్వరుని అర్చిస్తున్నారు.

**68.** **అణ్ణల్ మాయన్ అణి కొళ్ సెందామరై**
**క్కణ్ణన్, సెంగనివాయ్ క్కరు మాణిక్కం,**
**తెణ్ణిఱై చ్చునై నీర్ తిరు వేంగడత్తు,**
**ఎణ్ణిల్ తొల్ పుగళ్ వానవ రీశనే** **3-3-3**

కురింజి ప్రాంతమైన తిరుమలకు అధిపతి అయినవాడునూ, అత్యాశ్చర్యకరములైన కళ్యాణగుణాలచే విరాజిల్లు తున్న వాడునూ, బంగారు వంటి అందమైన తిరుచరణాలుగల వాడునూ, ఎర్రగా పండిన పండు వంటి వర్ణాన్ని పోలిన నోటిని గలవాడునూ, నీలమణిని పోలిన దేహ కాంతులను గలవాడునూ,



స్వచ్ఛమైన నీటినిగల జలపాతాలతో కూడిన తిరుమలలో ఆవాసమున్న గుణ పరిపూర్ణుడునూ అయిన ఆస్వామి దేవతలందరికీ అధినాయకుడుగా సంభావింపబడుతున్నాడు.

**69.** **ఈశన్ వానవర్ కెన్బన్ ఎన్హాల్, అదు**
**దేశమో తిరు వేంగడత్తానుక్కు?**
**నీశనేన్ నిఱైవొన్ఱు మిలేన్, ఎన్కణ్**
**పాశం వైత్త పరంజుడర్ చోదిక్కే** **3-3-4**

నేను అల్పుడిని, ఎలాంటి సద్గుణాలు లేని వాడిని. ఇటువంటి నేను నిత్యసూరులకు నాయకుడుగా నిన్ను కీర్తించాను. ఈ విధంగా చెప్పడం వలన నాపై వాత్సల్యాన్ని వర్షిస్తున్న వాడునూ, పరంజ్యోతి స్వరూపుడునూ, తిరుమలలో నెలకొన్న వాడునూ అయిన ఆ స్వామికి ప్రశస్తి చేకూరుతుందా! (చేకూరదు అని అర్థం)

**70.** **శోదియాగి ఎల్లా వులగుం తొళ్లుం,**
**ఆది మూర్తి యెన్హాల్ అళవాగుమో?,**
**వేదియర్ ముళ్లువేద త్తముదత్తై,**
**తీదిల్ సీర్ త్తిరువేంగడత్తానైయే.** **3-3-5**

వేదాలన్నీ తిరుమలేశుని అమృత స్వరూపుడుగా ఘోషిస్తున్నాయి. అతడు ఎలాంటి కళంకమూ లేని పరిపూర్ణ గుణ సంశోభితుడు. అతన్ని పరంజ్యోతిస్వరూపుడని, కారణ భూతుడైన ఆది దేవుడని కీర్తిస్తే అది అతనికి పెంపు అవుతుందా! (కాదు;వాటి కంటె ఔన్నత్యం కలిగినవాడు అని అర్థం)

**71.** **వేంగడంగళ్ మెయ్మేల్ వినై ముఱ్ఱవుం,**
**తాంగళ్ తంగట్కు నల్లనవే సెయ్వార్,**
**వేంగడ త్తుఱైవార్క్కు నమ వెన్న**
**లాం కడమై, అదు సుమందార్కట్కే** **3-3-6**

తిరుమలలో నెలకొని ఉన్న ఆ పరమాత్మునికి 'నమస్కారం' అని చెప్పడం మన కర్తవ్యం అవుతుంది. ఆ విధంగా ఎవరైతే చెబుతారో వాళ్ల పాపాలు, పాపాలు చేయడానికి కారణభూతంగా ఉన్న కర్మ బంధాలు అన్నీ అగ్నిలో పడిన దూది వలె భస్మభూతమవుతాయి. అటువంటి పుణ్యాత్ములు తమ గుణ గణాలకు తగిన సత్కార్యాలనే చేస్తుంటారు.

**72. శుమందు మామలర్ నీర్‌చుడర్ దూపం కొండు,**
**అమర్‌న్దు వానవర్ వానవర్ కోనోడుం,**
**నమన్ఱెళుం తిరువేంగడం నంగట్కు,**
**సమన్‌కొళ్ వీడు తరుం తడం గున్ఱమే. 3-3-7**

అందమైనవీ, సౌరభాలను వెదజల్లేవి అయిన పుష్పాలను పుణ్యజలాలను, ప్రజ్వరిల్లుతున్న దీపస్తంభాలను తమ చేతుల్లో ధరించి దేవతలు, దేవతలకు నాయకుడైన విష్వక్సేనుడు 'నమః' అంటూ ఆ తిరుమలేశునికి తలలు వంచి నమస్కరిస్తున్నారు. అటువంటి తిరుమలయే మానవులమైన మనకు కూడ పరమ పదమైన మోక్షాన్ని అనుగ్రహించగలదు.

**73. కున్ఱమేంది కుళిర్‌మళై కాత్తవన్,**
**అన్ఱు ఞాలం అళంద పిరాన్, పరన్**
**సెన్ఱుసేర్ తిరువేంగడ మామలై**
**ఒన్ఱుమే తొళ నమ్ వినై ఓయుమే. 3-3-8**

గోవర్ధన పర్వతాన్ని తన చేతులతో ఎత్తి కుంభవృష్టి బారినుండి గోవులను, గోపాలురను రక్షించాడు. మహాబలి చక్రవర్తి నుండి ఈ భూమిని తన తిరుచరణాలచే కొలిచి దానంగా గ్రహించాడు. ఇటువంటి మహోన్నతుడు అయిన ఆ విశ్వాత్మకుడు తానే ఇష్టపడి తిరుమలలో నెలకొని ఉన్నాడు. అటువంటి మహిమాన్వితమైన తిరుమల శిఖరాన్ని ఎవరైతే నమస్కరిస్తారో వాళ్ల పాపాలన్నీ నశించిపోతాయి.



**74. ఓయుం మూప్పు పిఱప్పు ఇఱప్పు ప్పిణి,**
**వీయుమాఱు సెయ్‌వాన్ తిరువేంగడత్తు**
**ఆయన్, నాళ్‌మలరాం అడిత్తామరై**
**వాయుళ్ళుం మనత్తుళ్ళుం వైప్పార్ కట్కే. 3-3-9**

తిరుమల దైవమైన శ్రీకృష్ణుడు మన వ్యాధులన్నీ మటు మాయంచేయగల మహోదారుడు. వికసించిన పద్మాల వలె మనోహరములైన ఆ స్వామి తిరు చరణాలను హృదయంలో నిలుపుకొని నోరారా స్తుతించినట్లయితే అతడు జననమరణాలనే బంధాలను తొలగించి మనలను ఉజ్జీవింప జేయగలడు.

**75. వైత్త నాళ్‌వరై ఎల్లై కుఱుగిచ్చెన్ఱు,**
**ఎయ్‌త్తు ఇళైప్పదన్ మున్నం అడైమినో,**
**పైత్త పాంబణైయాన్ తిరువేంగడం,**
**మొయ్‌త్త శోలై మొయ్‌ప్పూందడం తాళ్ వరే. 3-3-10**

భుజగేంద్రుడైన ఆదిశేషుని పాన్పుగా చేసుకొని జగద్రక్షకుడైన పరంధాముడు తిరుమలలో ఆవాసమున్నాడు. తుమ్మెదల ఝుంకారంతోను అరవిరిసిన పుష్పాలతోను నిండిన ఆరామాలను, జల సమృద్ధములైన తటా కాలను, మనోహరములైన తిరుమండ పాలను కలిగిన తిరువేంగడమనే తిరుమలను మీరు దర్శించండి. ఆయుస్సు పూర్తయి, దేహంలో జవసత్వాలు ఉడిగిపోవడానికి పూర్వమే పవిత్రమైన తిరుమలకు చేరుకొని పద్మనాభుడైన తిరుమలేశునికి ప్రణమిల్లండి.

**76. తాళ్‌పరప్పి మణ్ తావియ ఈశనై,**
**నీళ్ పొళిల్ కురుగూర్ చ్చడగోపన్ శొల్,**
**కేళ్ళిలాయిరత్తు ఇప్పత్తుం వల్లవర్,**
**వాళ్‌వర్ వాళ్‌వెయ్‌ది ఞాలం పుగళవే. 3-3-11**

తన తిరుచరణాలను విస్తరించి ఈ సువిశాలమైన భూమిని (వామనావతారంలో) కొలిచిన ఆ దేవదేవుడు ఆరామాలతో నిండిన తిరుక్కురుగూరు అనే ఆళ్వారు తిరునగరిలో అవతరించి భక్తులను అనుగ్రహిస్తున్నాడు. పవిత్రములైన సహస్రాధిక పాశురాలలో ఈ పది పాశురాలను ఎవరైతే అధ్యయనం చేస్తారో వాళ్లు ఈ భూమి ఉన్నంతవరకు కీర్తిప్రతిష్ఠలు కలిగి తిరుమలేశుని తిరుచరణాలకు సదా సేవచేసే భాగ్యాన్ని పొందిన వారలవుతారు.

**77. వార్‌పునలందణరువి వడతిరువేంగడ త్తెంద్రై,**
**పేర్ పల సొల్లి పిదట్రి ప్పిత్తరెన్ట్రే పిఱర్ కూఱ,**
**ఊర్ పల పుక్కుం పుగాదుం ఉలోగర్ సిరిక్క నిన్ఱాడి,**
**ఆర్వం పెరుగి క్కునిప్పార్ అమరర్ తొழு ప్పదువారే. 3-5-8**

జల సమృద్ధితో, చల్లదనంతో కూడుకొని ఎడతెగకుండా పడుతున్న జల పాతాలను కలిగినదీ, తమిళ దేశానికి ఉత్తర దిగ్భాగాన వెలసినదీ అయిన తిరుమల పవిత్రక్షేత్రంలో శ్రీమహావిష్ణువు నెలకొని ఉన్నాడు. సర్వంతర్యామి అయిన ఆస్వామి సహస్రాదిక తిరునామాలను జపిస్తూ ఊరూరూ సంచారిస్తాను. ఇతరులు పిచ్చివాడని పిలిచినప్పటికీ, భగవద్భక్తి అంటే ఏమిటో తెలియని మూఢులు గేలి చేస్తున్నప్పటికీ లెక్కచేయక స్వామి తిరునామాలనే ఉచ్చరిస్తూ ఆడుతూ పాడుతూ మైమరిచి ఉన్న ఆ భాగవతోత్తములను దేవతలే వచ్చి సేవిస్తుంటారు.

**78. శొన్నాల్ విరోద మిదు**
**ఆగిలుం సొల్లువన్ కేణ్‌మినో,**
**ఎన్నావిలిన్ కవి యానొరు వరుక్కుం**
**కొడుక్కి లేన్,**
**తెన్నాదెనా వెన్ఱు**
**వండు మురల్ తిరువేంగడత్తు**



**ఎన్నానై ఎన్నప్పన్**
**ఎంబెరుమాన్ ఉళనాగవే. 3-9-1**

మీకు నాపై విరోధభావం కలిగినప్పటికీ, నామాటలు అప్రియమైనప్పటికీ నేను చెప్పేది వినండి. 'తెన్నా, తెన్నా' అని తుమ్మెదలు ఝుంకారం చేస్తున్న తిరుమలలో వెలసిన ఆ పరంధాముడు మత్తేభాన్ని పోలిన వాడు. నాతండ్రి అయిన ఆ దేవదేవుడు ఉండగా నా నాలుకతో నేను వేరొకరిపై కవిత్వం చెప్పజాలను.

**79. మారిమాఱాద తణ్ణమ్మలై వేంగడత్తణ్ణలై,**
**వారి మాఱాద పైంపూం పొழిల్ శూழ் కురుగూర్ నగర్,**
**కారిమాఱన్ శడగోపన్ సొల్లాయిరత్తు ఇప్పత్తాల్,**
**వేరి మాఱాద పూమేలిరుప్పాళ్ వినైతీర్‌క్కుమే. 4-5-11**

వర్షాలు సమృద్ధిగా కురుస్తుండడం వలన తటాకాలలో నీళ్లునిండుగా ఉన్నాయి. దీని కారణంగా ఎత్తైన శిఖరాలుగల తిరుమల పవిత్రక్షేత్రం చల్లగా హృదయాహ్లాదాన్ని కలిగిస్తూ ఉంది. అటువంటి దివ్యదేశంలో శ్రీనివాసుడు ఆవాసమున్నాడు. అక్షీణమైన సంపదలను కలదీ. అందమైన పుష్పాలతో నిండిన ఆరామాలతో ఆవరింప బడినదీ అయిన తిరుక్కురుగూరు అనే దివ్యక్షేత్రంలో కారి అనే మహా పురుషుని కుమారుడునూ, మారన్ అనే వంశంలో సముద్భవించిన వాడునూ అయిన నమ్మాళ్వారు తిరుమలేశుని కీర్తిస్తూ రచించిన సహస్రాధిక పాశురాలుగల తిరువాయ్ మొழிలో ఈ పది పాశురాలను భావాన్ని తెలుసుకొని ఎవరైతే అధ్యయనం చేస్తారో వాళ్ల సమస్త పాపాలను సురభిళమూ, మధుసంభరితమూ అయిన పద్మాలపై అధివసించిన శ్రీనివాసుని పట్టపు దేవేరి అయిన శ్రీమహాలక్ష్మి నిర్మూలిస్తుంది.

**80. మాలుక్కు వైయమళంద మణాళఱ్‌కు,**
**నీల క్కరునిఱ మేగ నియాయఱ్‌కు,**

**కోల చ్చెందామరై క్కణ్ణట్కు, ఎన్ కొంగలర్**
**ఏల క్కుఴలి ఇఴన్దదు సంగే. 6-6-1**

సౌరభాలను వెదజిమ్మేవీ, మధువులు స్రవిస్తున్నవీ అయిన పుష్పాలను తన శిరోజాలలో అలంకరించు కొన్న నా కూతురు తిరుమలేశుడైన శ్రీవేంకటేశ్వరుని కళ్యాణ గుణాలకు, అద్భుత చేష్టితాలకు పరవశించి తన్ను తానే సమర్పణం చేసుకొంది. ఆస్వామి వామనుడుగా వచ్చి ఈ ముల్లో కాలను కొలిచిన పురుషోత్తముడు. నీలమేఘ శ్యాముడూ, కెందామరలను పోలిన నయనాలను గలవాడూ అయిన ఆ దేవాదిదేవుని మీది ప్రగాఢమైన ప్రేమతో నాకూతురు తన చేతిగాజులను జార విడుచు కొంది. (విరహం కారణంగా శరీరం చిక్కిపోవడం వలన చేతిగాజులు వదులై జారి పోయాయి)

**81. శంగు విల్ వాళ్ తండు చక్కర క్కైయట్కు,**
**సెంగని వాయ్ సెయ్య తామరై క్కణ్ణట్కు,**
**కొంగలర్ తణ్ణాందుఴాయ్ ముడియానుక్కు, ఎన్**
**మంగై యిఴన్దదు మామై నిఱమే. 6-6-2**

పాంచజన్యమనే శంఖం, శార్‌ఙ్గమనే విల్లు, నందకం అనే కరవాలం, కౌమోదకి అనే గద, సుదర్శనం అనే చక్రం– ఈ విధంగా శ్రీమహావిష్ణువు హస్తాలలో దివ్యములైన పంచాయుధాలు విరాజిల్లుతున్నాయి. దొండపండు వంటి పెదవిని, కెందామరలను పోలిన నయనాలను కలిగిన సర్వేశ్వరుడతడు. చల్లనిదీ, అందమైనదీ అయిన తులసిమాలను ధరించిన ఆ దేవాదిదేవుని దివ్యసౌందర్యానికి పరవశురాలై నా కూతురు తన మేని రంగును కోల్పోయింది.

**82. నిఱంగరియానుక్కు నీడులగుండ,**
**తిఱంగిళర్ వాయ్ చ్చిఱు క్కళ్వనవర్వక్కు,**



**కఱంగియ చక్కర క్కైయవనుక్కు, ఎన్**
**పిఱంగిరుం కూందల్ ఇఴందదు పీడే. 6-6-3**

శ్రీమహావిష్ణువు నీల మేఘశ్యామ వర్ణంగల మేని కాంతులను కలిగి ఉన్నాడు. సకల చరా చర జగత్తును తన నోటిలో నిక్షిప్తం చేసుకొన్న ఆ చోరశిఖామణి ఏమీ తెలియని పసిపాపవలె వటపత్రంపై శయనించిఉన్నాడు. దశదిశలా కాంతిపుంజాలను విరజిమ్ముతూ పరిభ్రమించే చక్రాయుధాన్ని కలిగి, కళ్యాణ గుణాలచే ప్రకాశించే ఆ పరంధామునికి తుమ్మెదలను పోలిన కుంతలాలను గల నా కూతురు తన సహనాన్ని కోల్పోయింది.

**83. పీడుడై నాన్ముగనై పడైత్తానుక్కు,**
**మాడుడై వైయం అళంద మణాళట్కు,**
**నాడుడై మన్నర్కు తూదు సెల్ నంబిక్కు, ఎన్**
**పాడుడై యల్గుల్ ఇఴన్దదు పణ్బే. 6-6-4**

అఖిలాండ కోటి బ్రహ్మాండాలను సృష్టించే సామర్ధ్యంగల బ్రహ్మదేవుని సృష్టించిన పుండరీకాక్షునికి, ధర్మవర్తనులైన పాండవులకు రాయబారిగా వెళ్లిన ఆ పద్బాంధవునికి విశాలమైన జఘన సౌందర్యంగల నాకూతురు తన సహజ స్వభావాన్ని కోల్పోయింది.

**84. పణ్బుడై వేదం పయంద పరనుక్కు,**
**మణ్బురై వైయం ఇడంద వరాగట్కు,**
**తెణ్ పునట్ పళ్లి ఎమ్ దేవపిరానుక్కు, ఎన్**
**కణ్ పునై కోదై ఇఴందదు కట్పే. 6-6-5**

పరబ్రహ్మమైన తన విరాట్ స్వరూపాన్ని మనకు ఆవిష్కరిస్తున్న వేదాలను శ్రీమహావిష్ణువు బ్రహ్మదేవునికి అనుగ్రహించాడు. ఈ విశాలమైన భూమండలాన్ని వరాహరూపాన్ని ధరించి ఉద్ధరించాడు. ఆపద్బాంధవుడైన ఆస్వామి ప్రళయ కాలంలో స్వచ్ఛమైన జలాలలో వటపత్ర శాయియై పవళించి ఉన్నాడు. దేవతలకే కాదు

మనకూ నాయకుడుగా విరాజిల్లుతున్న సర్వేశ్వరుడతడు. చూస్తున్నవారిని మైమరిపించే కేశసౌందర్యాన్నిగల నాకూతురు కళ్యాణగుణ సంశోభితుడైన పద్మనాభునికి తన చదువు. తెలివితేటలు, జ్ఞానం మొదలైనవాటిని కోల్పోయింది.

**85.** **కఱ్పగ క్కావన నఱ్పల తోళాఱ్కు,**
**పొఱ్చుడర్ కున్ఱన్న పూందణ్ ముడియఱ్కు,**
**నఱ్పల తామరై నాణ్ మలర్ క్కైయఱ్కు, ఎన్**
**విఱ్ పురువ క్కొడి తోఱ్ఱదు మెయ్యే.** **6-6-6**

కావలసిన వరాలను అనుగ్రహించగల కల్పక వృక్షాల ఆరామాన్ని పోలిన వాడునూ, అందమైనవీ, సువిశాలమైనవీ అయిన భుజాలను కలిగిన వాడునూ, తేజస్స్వరూపుడునూ, కాంతులీనే బంగారు శిఖరాన్ని పోలిన వాడునూ, పుష్పాలను పోలిన మృదుత్వాన్ని, చల్లదనాన్ని కలిగిన శిరోజాలతో విరాజిల్లుతున్న వాడునూ అప్పుడే వికసించిన పద్మాలను పోలిన ఎర్రని నయనాలు కలిగిన వాడునూ అయిన ఆపరంధామునికి వింటి వలె వంగిన కనుబొమలు కలిగిన, తీగను పోలిన నాకూతురు తన శరీరాన్ని కోల్పోయింది.

**86.** **మెయ్యమర్ పల్గలన్ నన్గణిం దానుక్కు,**
**పైయరవినణై ప్పళ్ళియినానుక్కు,**
**కైయొడు కాల్ సెయ్య కణ్ణబిరానుక్కు, ఎన్**
**తైయల్ ఇ*ళ*ందదు తన్నుడై చ్చాయే.** **6-6-7**

దివ్యదేహంలో పుష్పించినట్లు శోభాయమానంగా ప్రకాశిస్తున్నవీ, దర్శించిన వారిని మైమరపిస్తున్నవీ అయిన దివ్యాభరణాలను ధరించిన వాడునూ, నీలమేఘశ్యామల వర్ణంగల మేనికి తగినట్లు కెందామరలను పోలిన తిరు హస్తాలను, తిరుచరణాలను కలిగిన వాడునూ అయిన శ్రీకృష్ణునిపై విరహంతో నా కూతురు తన తేజస్సును కోల్పోయింది.



**87.** **శాయక్కురుందుం ఒసిత్తి తమియఱ్కు,**
**మాయ చ్చగడం ఉదైత్త మణాళఱ్కు,**
**పేయై ప్పిణం పడ ప్పాలుణ్బిరానుక్కు, ఎన్**
**వాస క్కు*ళ*లి ఇ*ళ*ందదు మాణ్బే.** **6-6-8**

'కురుంద' వృక్షంలో దాగియున్న క్రూరరాక్షసుడు కిందపడేలా ఆవృక్షాన్ని వేళ్లతో సహా పెకలించి ఆ దుర్మార్గుని సంహరించిన వాడునూ, శకట రూపంలో వచ్చిన రాక్షసుని తన తిరుచరణాలతో తాకి హతమార్చిన మహిమోపేతుడునూ పూతన అనే పేరుగల భయంకరమైన రాక్షసి చను బాలను ప్రాణాలతో సహా పీల్చిన మహోదారుడునూ అయిన ఆ శ్రీకృష్ణునిపై విరహం కారణంగా సౌరభాలను కుమ్మరిస్తున్న శిరోజాలనుగల నాకూతురు తన అందాన్ని కోల్పోయింది.

**88.** **మాణ్బమై కోలత్తు ఎమ్మాయ క్కుఱళఱ్కు,**
**సేణ్ చుడర్ కున్ఱన్న సెంజుడర్ మూర్తిక్కు**
**కాణ్ పెరుం తోఱ్ఱత్తు ఎమ్ కాగుత్తు నంబిక్కు, ఎన్**
**పూణ్ బునై మెన్ములై తోఱ్ఱదు పొఱ్పే.** **6-6-9**

సౌందర్యమే రూపు దాల్చినట్లు చరాచరకోటిని సమ్మోహ పరుస్తున్న జగన్మోహనా కారునికి, బ్రహ్మచారిగా మాయా వటు వేషాన్ని ధరించి వామనుడుగా అవతరించిన ఆ విశ్వైక మూర్తికి, ప్రకాశమానమై. పర్వత సమానమై మిరు మిట్లు గొలుపుతూ ఎర్రని కాంతులను వెదజల్లే దివ్యదేహంగల త్రివిక్రమ మూర్తికి, మళ్లీ మళ్లీ చూడాలనిపించే అతిలోక సౌందర్య సముపేతుడై జగదభిరాముడుగా వినుతికెక్కిన ఆ దశరథరామునికి స్వర్ణాభరణాలతో శోభాయమానంగా ప్రకాశిస్తున్న వక్షోజాలుగల నాకూతురు తన అందాన్ని కోల్పోయింది.

**89.** **పొఱ్పమై నీళ్ముడి ప్పూందణ్ తు*ళ*ాయఱ్కు,**
**మఱ్ పొరు తోళుడై మాయ ప్పిరానుక్కు,**

**నిఱ్పన పల్లురువాయ్ నిఱ్కుమాయఱ్కు, ఎన్**

**కఱ్పుడైయాట్టి ఇఴందదు కట్టే.** **6-6-10**

అందమైనవీ, నిడుపాటివీ అయిన శిరోజాలలో పుష్పాలను, తులసిని అలంకరించు కొన్న వాడునూ, మల్లురను నిర్జించిన సమర్ధవంతములై, బలిష్టములైన భుజాలను కలిగిన వాడునూ, ఈ సకల చరాచర వస్తు కోటిలో అంతర్యామియై ఉన్నటువంటి వాడునూ, అశ్చర్య కరములైన చేష్టలచే మాయావిగా ప్రస్తుతింప బడుతున్న వాడునూ అయిన ఆ పురుషోత్తమునికి అందంలోనూ, జ్ఞానంలోనూ సర్వాతి శాయి అయిన నా కూతురు తన సర్వస్వాన్ని కోల్పోయింది.

**90.** **కట్టెఴిల్ సోలై నల్ వేంగడ వాణనై,**
**కట్టెఴిల్ తెన్ కురుగూర్ చ్చడగోపన్ చొల్,**
**కట్టెఴిల్ ఆయిరత్తు ఇప్పత్తుం వల్లవర్,**
**కట్టెఴిల్ వానవర్ పోగ ముఱ్బారే.** **6-6-11**

దట్టమైనవీ, అందమైనవీ అయిన ఆరామాలతో పరివేష్టింపబడిన పవిత్ర తిరుమల క్షేత్రంలో వెలసిన శ్రీవేంకటేశ్వరుని ప్రస్తుతిస్తూ మనోహరములైన మంటపాలతో కూడిన తిరుక్కురుగూరులోని శఠగోపులు అనుగ్రహించిన వేయి పాశురాలలో ఈ పది పాశురాలను ఎవరైతే అధ్యయనం చేస్తారో వాళ్లు నిత్యసూరులు ఎలాంటి భగవదను భావాన్ని పొందుతున్నారో అటువంటి భగవదనుభావాన్ని పొందగలరు.

**91.** **ఉలగమ్ ఉండ పెరువాయా!**
**ఉలప్పిల్ కీర్తి అమ్మానే!**
**నిలవుంజుడర్ చూఴ్ ఒళి మూర్త్తి!**
**నెడియాయ్! అడియేన్ ఆరుయిరే!**
**తిలద ములగుక్కాయ్ నిన్ద**
**తిరువేంగడత్తు ఎంబెరుమానే!**



**కులతొల్లడియేన్**
**ఉన్పాదం కూడుమాఱు కూఱాయే!** **6-10-1**

ప్రళయ కాలంలో సకల చరాచర బ్రహ్మాండ కోటిని తన ఉదరంలో దాచుకొని సంరక్షించడం కోసం దాన్ని కబళించిన మనోజ్ఞవదనంతో దీపించే పుండరీకాక్షా! అనంతమైన కీర్తితో మహిమాతిశాయియై విరాజిల్లుతున్న పుణ్యమూర్తీ! నిరంతరమై, దశదిశలా కాంతులను వెదజల్లే జ్యోతిస్స్వరూపా! సౌలభ్య, సౌశీల్యాది కళ్యాణ గుణాలతో విరాజిల్లే పురుషోత్తమా! ఈ దాసునికి జీవనాధారంగా ఉన్న శ్రీధరా! భూలోకానికి తిలకాయమానంగా విరాజిల్లు తున్న తిరుమలలో నెలకొని ఉన్న శ్రీమన్నారాయణా! తర తరాలుగా నీకే కైంకర్యం చేస్తూ వచ్చిన పరంపరలోని ఈ దాసునికి పరమపద నాధుడవైన నీవు నీ పాద పద్మాల సన్నిధిని చేరుకోవడానికి మార్గం చూపి నన్ను అనుగ్రహించాలి.

**92.** **కూఱాయ్ నీఱాయ్ నిలనాగి**
**కొడు వల్లసురర్ కుల మెల్లాం,**
**సీఱా ఎఱియుం తిరునేమి వలవా!**
**దెయ్వ కోమానే!**
**సేఱార్ సునై త్తామరై**
**సెందీమలరుం తిరువేంగడత్తానే!**
**ఆఱావన్బిల్ అడియేన్ ఉన్నడి సేర్**
**వణ్ణం అరుళాయే.** **6-10-2**

క్రూర రాక్షసుల బల పరాక్రమాలన్నింటిని చిన్న చిన్న తునుకలుగా, రేణువులుగా, మట్టిలో మట్టిగా కలిసిపోయేలా చేసిన తరువాత కూడా కోపంతో నిప్పులను వెదజల్లుతున్న దివ్య చక్రాయుధాన్ని తిరుహస్తాలలో ధరించిన పరంధామా! దేవతలకు ప్రాణాధారమా! జలసమృద్ధితో కూడిన తటాకాలలో ఎర్రని నిప్పు కణికల

వలె విర బూసిన కెందామరలు కనుల పండువుగా దర్శన మిస్తున్న తిరుమలలో వెలసిన శ్రీవేంకటేశ్వరా! సదా నిన్నే ధ్యానిస్తూ నీపై మరులు గొన్న నాకు నీ తిరుచరణాల సన్నిధి చేరు కోవడానికి మార్గం చూపి అనుగ్రహించవా!

**93. వణ్ణమరుళ్ కోళణి మేగవణ్ణా!**
**మాయవమ్మానే!**
**ఎణ్ణం పుగుందు తిత్తిక్కుం అముదే !**
**ఇమైయో రదిపతియే!**
**తెణ్ణలరువి మణిపొన్**
**ముత్తలైక్కుం తిరువేంగడత్తానే!**
**అణ్ణలే! ఉన్నడిసేర అడియేఱ్కు**
**ఆవా వెన్నాయే. 6-10-3**

నీలమేఘ శ్యామల వర్ణంతో ప్రకాశిస్తున్న మణివర్ణా! ఆశ్చర్యకరములైన చేష్టలతోను, సకల కళ్యాణ గుణగణాలతోను విరాజిల్లే పద్మనాభా! ఆస్వాదిస్తున్నపుడే కాదు తలచినంతమాత్రం లోనే మాధుర్యాన్ని ఒలికించే అమృతమూర్తీ! దేవాది దేవా! అనర్ఘ రత్నాలను, మంచి బంగారును, తెల్లని ముత్యాలను కుమ్మరిస్తున్న స్వచ్ఛమైన జలాలతో కూడిన జలపాతాలుగల పవిత్రక్షేత్రమైన తిరుమలలో ఆవాసమున్న శ్రీనివాసా! సర్వేశ్వరా! కరుణాకటాక్షాలతో నన్ను అనుగ్రహించి నీ తిరుచరణాల సన్నిధి చేరుకునే భాగ్యం నాకు కలిగించు.

**94. ఆవా! ఎన్నాదు ఉలగత్తై యలైక్కుం**
**అసురర్ వాణాళ్ మేల్,**
**తీవాయ్ వాళిమఴై పొఴింద సిలైయా!**
**తిరుమామగళ్ కేళ్వా!**



**దేవా! సురర్గళ్, ముని గణంగళ్ విరుంబుం**
**తిరు వేంగడత్తానే!**
**పూవార్ కఴల్గళ్ అరువినైయేన్**
**పొరుందు మాఱు పుణరాయే. 6-10-4**

“అయ్యో! ఈ కష్టాలను మేము సహించ లేకున్నాము” – అని ప్రజలందరూ హాహా కారాలు చేస్తున్నపుటికీ వాళ్లను ఇంకా అత్యధిక కష్టాలపాలు చేస్తున్న క్రూర రాక్షసులపై అంబువర్షాన్ని ఎడతెగకుండా కురిపించి వాళ్లను సమూలంగా నాశనం చేయగల శార్ఙ్గమనే వింటిని ధరించిన పురుషోత్తమా! శ్రీమహాలక్ష్మికి సమ్మోదాన్ని కలిగిస్తున్న మాధవా! సర్వేశ్వరా! దేవతా సమూహాలు, మునిగణాలు నిన్ను దర్శించాలని అభిలషించే శ్రీవేంకటేశ్వరా! క్రూర పాపకర్ముడనైన నన్ను కెందామరలను పోలిన నీ తిరుచరణాల సన్నిధికి చేరుకునేటట్లు నీవు అనుగ్రహించాలి.

**95. పుణరా నిన్ఱ మరమేఴ్**
**అన్ఱెయ్ద ఒరు విల్ వలవావో!**
**పుణరేయ్ నిన్ఱ మర మిరండిన్**
**నడువే పోన ముదల్ వావో!**
**తిణరార్ మేగ మెన క్కళిఱు సేరుం**
**తిరువేంగడత్తానే!**
**తిణరార్ సార్ఙ్గత్తు ఉన్ పాదం**
**సేర్వదడియేన్ ఎన్నాళే? 6-10-5**

తాళవృక్షాలను ఏడింటిని సుగ్రీవుని కోసం ఒకే బాణంతో నేల కూల్చిన భక్తజన పారి జాతమా! పక్క పక్కనే ఉన్న రెండు మద్ది వృక్షాల మధ్య దూరి వాటిని నేలమట్టం చేసిన పుండరీకాక్షా! దట్టమైన నల్లని మేఘాలో అన్నట్లు తిరుగాడుతున్న ఏనుగుల సమూహాలుగల తిరుమల పవిత్రక్షేత్రంలో వెలసిన శ్రీవేంకటేశ్వరా! మహా

శక్తివంతమైనదీ, దృఢమైనదీ అయిన కోదండమనే వింటిని ధరించిన వాడవూ, వేద వేదుడుగా ప్రస్తుతింపబడుతున్న వాడవూ అయిన నీ తిరుచరణాల సన్నిధికి దాసుడనైన నేను చేరుకోవడం ఎప్పుడో కదా!

**96.** **ఎన్నాళే? నామ్ మణ్ణళంద**
**ఇణైత్తామరైగళ్ కాణ్బదఱ్ కెన్ఱు,**
**ఎన్నాళుం నిన్ఱు ఇమైయోర్‌గళ్ ఏత్తి**
**ఇఱైంజి ఇనమినమాయ్,**
**మెయ్‌న్నా మనత్తాల్ వ*ళి*బాడు**
**సెయ్యుం తిరువేంగడత్తానే!**
**మెయ్‌న్నా నెయ్‌ది ఎన్నాళ్**
**ఉన్నడిగళ్ అడియేన్ మేవువదే'?** **6-10-6**

"సకల చరాచర ప్రపంచాన్ని రెండడుగుల తోనే కొలిచిన ఆ పరంధాముని పాద పద్మాలను మనం ఎప్పుడు దర్శించగలమో కదా!" అని దేవతలు తిరుమలలో ప్రతీక్షిస్తూ మనోవాక్కర్మలలో సదా భగవత్సేవలో నిమగ్నమై ఉన్నారు. అటువంటి పవిత్ర తిరుమల క్షేత్రంలో వెలసిన శ్రీవేంకటేశ్వరా! "తిరుమలక్షేత్రానికి వెళ్లాలి" అని మనసులో మాత్రం భావిస్తూ నోటితో చెబుతూ వస్తున్నాను. నిజంగా నేను తిరుమలకు వచ్చి నీ తిరుచరణాల సన్నిధిని చేరుకోవడం ఎప్పుడో కదా!

**97.** **అడియేన్ మేవి యమర్‌గిన్ఱ అముదే!**
**ఇమైయో రదిపతియే!**
**కొడియా వడు పుళ్ళుడై యానే!**
**కోల క్కనివాయ్ ప్పెరుమానే!**
**సెడియార్ వినైగళ్ తీర్ మరుందే!**
**తిరువేంగడ త్తెంబెరుమానే!**



**నొడియార్ పొ*ళు*దుం ఉన పాదం**
**కాణ నోలా దాత్రానే.** **6-10-7**

దాసుడనైన నేను ప్రీతితో అనుభవిస్తూ వస్తున్న అమృతమా! నిత్యసూరులకు, దేవతలకు అధినాయకుడా! శత్రువులను సమూలంగా నాశనం చేయగలిగిన గరుత్మంతుని కేతనంగా గల మహాప్రభూ! దొండపండు వంటి పెదవినిగల వాసుదేవా! నన్ను నిరంతరమూ బాధిస్తున్న రోగాలనుండి విముక్తి చేయగల దివ్యౌషధమా! తిరుమలలో వెలసిన పరంధామా! నోములు, వ్రతాలు చేసి నేను ఏపుణ్యాలనూ సంపాదించలేదు. నీ తిరుచరణాలను దర్శించడానికి ఇక ఒక్కక్షణంకూడ నేను ప్రతీక్షిస్తూ ఉండలేను.

**98.** **నోలాదాత్రేన్ ఉన పాదం**
**కాణ వెన్ఱు నుణ్ణుణర్విన్,**
**నీలార్ కండ త్తమ్మానుం**
**నిఱై నాన్ముగనుం ఇందిరనుం,**
**సేలేయ్ కణ్ణార్ పలర్ సూ*ళ* విరుంబుం**
**తిరువేంగడత్తానే!**
**మాలాయ్ మయక్కి అడియేన్ పాల్**
**వందాయ్ పోలే వారాయే.** **6-10-8**

"ఓ పుండరీకాక్షా! నిన్ను చేరు కోవడానికి నావద్ద ఎలాంటి సాధనమూ లేదు. నేను ఏవ్రతమూ అనుసరించ లేదు" – అని మాత్రమే నేను చెబుతున్నది. విషాన్ని మింగిన కారణంగా నీల కంఠంతో విరాజిల్లుతున్న శివుడు, జ్ఞానాధికుడైన బ్రహ్మదేవుడు. దేవతలకు నాయకుడైన ఇంద్రుడు – ఈ ముువ్వరూ ఒక్కొ క్కరూ ఏకాంతంగా నిన్ను దర్శించు కొని "నేను ఎలాంటి సాధనాన్ని పొంది ఉండలేదు. అయినప్పటికీ నీ తిరుచరణాలను దర్శించుకోవాలి" అని విన్నవించుకొని నీకు కైంకర్యం చేయడానికి తిరుమల పవిత్ర క్షేత్రానికి వచ్చి నీకు ప్రణమిల్లుతున్నారు. ఇటువంటి

మహిమోపేతుడవైన శ్రీవేంకటేశ్వరా! శ్రీకృష్ణుడిగా అవతరించి అందరినీ సమ్మోహపరిచినట్లు ఈ భక్తుని దగ్గరికి విచ్చేసి సమ్మోహ పరచాలి.

**99. వందాయ్ పోలే వారాదాయ్**
**వారాదాయ్ పోల్ వరువానే!**
**సెందామరై క్కణ్ సెంగనివాయ్**
**నాల్ తోళముదే! ఎనదుయిరే!**
**సిందామణిగళ్ పగరల్లై పగల్ సెయ్**
**తిరు వేంగడత్తానే!**
**అందో! అడియేన్ ఉన పాదం**
**అగలగిల్లేన్ ఇఱైయుమే. 6-10-9**

నా హృదయంలో కనిపిస్తున్న నీరూపాన్ని చూచిన వెంటనే నీవు నాముందర నిజంగానే ప్రత్యక్షమై ఉన్నావని భావించి నిన్ను కౌగలించు కోవడానికి చేతులు చాచగా నీవక్కడ లేవు. ఇతను మన చేతులకు అందడు అని భావించినపుడు ఆ భావన కారణంగా ప్రభూ! నీవు నా హృదయంలో ప్రత్యక్షమవుతున్నావు. అందమైన కెందామరలు వంటి నయనాలతోను, ఎర్రని దొండపండు వంటి అధరములతోను కల్పకవృక్షం విస్తరించినట్లు చతుర్భుజాలతోను సాక్షాత్కరించిన నా అమృతమా! నా ఆత్మస్వరూపమా! కోరిన వరాలనన్నీ అనుగ్రహించగల శ్రేష్ఠములైన రత్నాలు కాంతులను దశదిశలా విరజిమ్ముతూ రాత్రిని పగలుగా చేస్తున్నాయి. అటువంటి తిరుమల పవిత్రక్షేత్రంలో వెలసిన శ్రీవేంకటేశ్వరా! నీ తిరుచరణాలను ఎడ బాసి ఒక్కక్షణంకూడ నేను ఉండలేకపోతున్నాను.

**100. అగలగిల్లేన్ ఇఱైయు మెన్ఱు**
**అలర్మేల్ మంగై యుఱై మార్బా!**
**నిగరిల్ పుగళ్లాయ్! ఉలగం మూన్ఱుడైయాయ్!**
**ఎన్నై యాళ్వానే!**



**నిగరిల్ అమరర్ మునిగణంగళ్ విరుంబుం**
**తిరువేంగడత్తానే!**
**పుగలొన్ఱిల్లా అడియేన్**
**ఉన్నడి క్కీళ్ అమర్న్దు పుగుందేనే. 6-10-10**

తీవ్రమైన ఎండల బాధలకు తపించి అల్లాడుతున్నపుడు చల్లటి నీడలోనికి వచ్చిన తరువాత ఇకమీద ఈ నీడను వదలి నేను వెళ్లను అని చెప్పినట్లు క్షణ కాలమైనా నిన్ను ఎడబాసి ఉండలేనని చెబుతున్న శ్రీదేవిని నీ వక్షస్థలంలో నిలుపు కొన్న శ్రీనివాసా! అప్రతిమాన కళ్యాణ గుణాలచే విరాజిల్లే మధుసూధనా! ముల్లోకాలకు నాయకుడవైన దేవాదిదేవా! నీచుడనైన నన్ను కూడ నీ కరుణా కటాక్షాలచే అనుగ్రహించిన కరుణామూర్తీ! నిత్యసూరులు, ఋషులు, గుంపులుగుంపులుగా బారులు తీరి నీ దర్శనం కోసం వేచియున్న తిరుమల వేంకటేశా! అన్యులను ఆశ్రయించాలనే తలంపు ఏమాత్రమూ లేనివాడనూ, అనన్యగతికుడనూ, నీకు దాసుడనూ అయిన నేను గోవర్ధన పర్వతం కిందికి చేరుకున్నట్లు నీ తిరుచరణాల సన్నిధికి ఎలాంటి ఫలాపేక్షలేకుండా శరణమాశ్రయించి వచ్చాను.

**101. అడిక్కీళమర్న్దు పుగుందు**
**అడియీర్! వాళ్మిన్ ఎన్ఱెన్ఱరుళ్ కొడుక్కుం,**
**పడిక్కేళిల్లా ప్పెరుమానై**
**ప్పళనక్కురుగూర్ చ్చడగోపన్,**
**ముడిప్పాన్ సొన్న ఆయిరత్తు**
**తిరువేంగడత్తు క్కివై పత్తుం**
**పిడిత్తార్ పిడిత్తార్ వీట్రిరుందు**
**పెరియా వానుళ్ నిలావువరే. 6-10-11**

"నా తిరుచరణాలను ఎలాంటి ప్రతిఫలాపేక్షలేకుండా శరణమాశ్రయించి ఉజ్జీవించండి" - అని తన తిరుహస్తాలలోని ముద్ర ద్వారా తెలియజేస్తూ భక్తులను

అనుగ్రహించడానికై అప్రయేయుడైన తిరుమల శ్రీవేంకటేశ్వరుడు నిలబడి ఉన్నాడు. జలసమృద్ధితో కూడిన తిరునగరిలో అవతరించిన నమ్మాళ్వారులు సంసార బంధంనుండి విముక్తులు కావడం కోసం ఆ పరంధాముని స్తుతిస్తూ వేయి పాశురాలను రచించారు. వాటిలో తిరుమలేశునికి సంబంధించి గానం చేయబడిన ఈ పది పాశురాలను అధ్యయనం చేసిన వారు, అధ్యయనం చేస్తున్న వారిని అనుసరించిన వారు పరమ పదంలో శాశ్వతమైన వైకుంఠపదవిని అందుకోగలరు.

**102.** **నంగళ్ వరి వళైయాయంగాళో!**
**నమ్మిడై యేదలర్ మున్బునాణి,**
**నుంగట్కు యాన్ ఒన్రురైక్కుం మాత్రం**
**నోక్కుగిన్ఱేన్ ఎంగుం కాణమాట్టేన్,**
**సంగం సరిందన సాయ్ ఇఴందేన్**
**తడములై పొన్నిఅమాయ్ త్తళర్న్దేన్,**
**వెంగణ్ పఱవైయిన్ పాగన్ ఎంగోన్**
**వేంగడవాణనై వేండి చ్చెన్రే.** **8-2-1**

అందమైన గాజులను ధరించిన చెలికత్తెలారా! మనకు ప్రతికూలురైన మన తల్లులతో నా పరిస్థితిని వివరించి చెప్పడం సిగ్గుగా ఉంది. నా హృదయంలో దాగిన రహస్యాన్ని ఆంతరంగిక చెలికత్తెలైన మీకు చెప్పాలని ప్రయత్నించినప్పటికీ అన్నీ చెప్పలేక పోతున్నాను. నాహృదయం తిరుమలేశుడైన శ్రీవేంకటేశ్వరుని దగ్గరికి వెళ్లింది. శత్రువులను దహించి వేసే తీక్ష్ణమైన చూపులుగల గరుత్మంతుని అధిరోహించి వస్తున్న శ్రీమహావిష్ణువును నేను గాఢంగ ప్రేమించి అతన్ని అపేక్షించి వెళ్లాను. అక్కడికి వెళ్లినప్పటికీ నా అభీష్టం నెరవేరనందు వల్ల నాచేతిగాజులు తమంత తామే జారిపోయేలాగా కృశించి పోయాను. నా మేని కాంతివిహీనమైంది. వియోగబాధ కారణంగా నాపాలిండ్లు రంగును కోల్పోయాయి. ఈ విధంగానేను చిక్కి శల్యమయ్యాను.



**103.** **ఇన్రి ప్పోగ ఇరువినైయుం కెదుత్తు,**
**ఒన్రియాక్కై పుగామై ఉయ్యక్కొళ్వాన్,**
**నిన్రవేంగడం నీళ్ నిలత్తు ఉళ్లదు,**
**సెన్రు దేవర్గళ్ కై తొఴువార్గళే.** **9-3-8**

శ్రీమహావిష్ణువు మన పాప పుణ్యాల రెండింటిని సమూలంగా నాశనం చేయగలడు. మళ్లీ మన ఆత్మ అచిత్తుతో కలసి వేరొక దేహంలో ప్రవేశించి జన్మించకుండా చేసేవాడూ అతనే, ఈ విధంగా మనల్ని ఉజ్జీవింప జేయడానికై పరమపదంలోని శ్రీమన్నారాయణుడు తిరుమల పవిత్ర క్షేత్రంలో శ్రీవేంకటేశ్వరుడుగా మనకు దర్శనాన్ని అనుగ్రహిస్తున్నాడు. మనల్ని పునీతులుగా చేసి పరమ పదం చేరుకోవడానికి దివ్యదేశమైన తిరుమల క్షేత్రం ఈ భూలోకంలో ఉండగా నేను దీన్ని వదలుకుంటానా! దేవతలుకూడ ఈ పుణ్యస్థలానికి వచ్చి తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు. (దీని కారణంగా తిరుమల పరమపదంతో సమానంగా భావించబడుతోంది.)

**104.** **మేయాన్ వేంగడం, కాయామలర్ వణ్ణన్,**
**పేయార్ ములైయుండ, వాయాన్ మాదవనే.** **10-5-6**

'కాయామలర్' అనే పుష్పాన్ని పోలిన మేని వర్ణంగల వాడునూ, పూతన అనేరాక్షసి చను బాలను త్రావి ఆమెప్రాణాలను హరించిన వాడునూ, శ్రీమహాలక్ష్మికి ప్రాణనాథుడునూ అయిన శ్రీవేంకటేశ్వరుడు తిరుమలలో నిత్య వాసం చేస్తున్నాడు.

**105.** **తిరుమాలిరుం జోలై మలైయే**
**తిరుప్పాఱ్ కడలే ఎన్ తలైయే,**
**తిరుమాల్ వైగుందమే**
**తణ్ తిరువేంగడమే ఎనదుడలే,**
**అరుమా మాయత్తు ఎనదుయిరే**
**మనమే వాక్కే కరుమమే**

**ఒరుమా నొడియుం పిరియాన్**
**ఎన్ ఊழி ముదల్వన్ ఒరువనే. 10-7-8**

నన్ను ఎన్నడూ ఎడబాయని శ్రీమహావిష్ణువు తిరుమాలిరుంజోలై, క్షీర సాగరం ఆదిగా గల పవిత్రక్షేత్రాలలో నాశిరసువలె కొలువై ఉన్నాడు. శ్రీవైకుంఠం, తిరుమల దివ్యదేశాల్లో నా శరీరంగా ఉన్నాడు. అటువంటి పురుషోత్తముడు నా హృదయంగానూ, వాక్కుగాను, ప్రాణంగాను, కర్మగాను ఉన్నాడు. సర్వభూతాలకు కారణభూతుడైన శ్రీమహావిష్ణువు అతడే.

### వాழిత్తిరునామం

**మేదినియిల్ వైగాసి విసాగత్తోన్ వాழியే,**
**వేదత్తై సెందమిழిల్ విరిత్తురైత్తాన్ వాழியే,**
**ఆదిగురువాయ్ ప్పువియిల్ అవదరిత్తాన్ వాழியే,**
**అనవరతం జేనైయర్ కోనడి తొழுవోన్ వాழியే,**
**నాదనక్కు నాలాయిర మురైత్తాన్ వాழியే,**
**నన్ మదుర కవి వణంగుం మావీరన్ వాழியే,**
**మాదవన్ పొఱ్ పాదుగైయాయ్ వళర్న్దరుళ్వోన్ వాழியே,**
**మగిழ్మాఱన్ శడగోపన్ వైయగత్తిల్ వాழியே,**
**ఆనతిరు విరుత్తం నూఱు మరుళినాళ్ వాழியே,**
**ఆసిరియ మేழுపాట్టళిత్త పిరాన్ వాழியே,**
**ఈనమఱ వందాది యెణ్ బత్తేழீన్దాన్ వాழியே,**
**ఇలగు తిరువాయ్ మొழி యాయిరత్తొరు నూట్రిరండురైత్తాన్వాழியే,**
**వానణియుం మామాడ క్కురుగై మన్నన్ వాழியే,**
**వైగాసి విసాగత్తిల్ వందుదైత్తాన్ వాழியే,**
**సేనైయర్ కోనవతారం జెయ్ద వళ్లల్ వాழியే,**
**తిరుక్కురుగై చ్చడగోపన్ తిరువడిగళ్ వాழியే,**

**నమ్మాళ్వార్ తిరువడిగళే శరణం.**

# శ్రీకులశేఖరాళ్వారు

**కుంభే పునర్వసౌ జాతం**
**కేరళే కొల్లిపట్టణే ।**
**కౌస్తుభాంశం ధరాధీశం**
**కులశేఖరమాశ్రయే ॥**

వీరు కేరళ రాష్ట్రంలోని తిరువంజిక్కులం అనే దివ్య దేశంలో పరాభవనామ సంవత్సరం కుంభ మాసం శుద్ధ ఏకాదశి గురువారం పునర్వసునక్షత్రంలో కౌస్తుభమణి అంశతో జన్మించారు. వీరు 105 పాశురాలతోకూడిన "పెరుమాళ్ తిరుమొழி అనే ప్రబంధాన్ని రచించారు. వీరు సంస్కృతంలో 'శ్రీముకుందమాల' అనే స్తోత్రగ్రంథాన్ని కూడ రచించారు.

# శ్రీకులశేఖరాళ్వారు

### పెరుమాళ్ తిరుమొழி తనియన్
### ఉడైయవర్ అనుగ్రహించినది

**ఇన్నముద మూట్టుగేన్ ఇంగేవా పైంగిళియే!,**
**తెన్నరంగం పాడ వల్ల సీర్ పెరుమాళ్, పొన్నం**
**జిలై సేర్న్దదలియర్ వేళ్ సేరలర్కోన్, ఎంగళ్**
**కులశేగరన్ ఎన్ఱే కూఱు.**

పచ్చని చిలుకా! రుచికరమైన అమృతాన్ని తినడానికి ఇస్తాను. నా దగ్గరకు రా! దక్షిణదిగ్భాగంలోని పవిత్రక్షేత్రమైన శ్రీరంగాన్ని గురించి కవితలల్లగలిగిన వాడునూ, సద్గుణసముపేతుడునూ, పెరుమాళ్లు అనే శ్రేష్ఠమైన తిరునామాన్ని కలిగిన వాడునూ.విల్లువంటి శరీరాకృతికలిగిన అందమైన స్త్రీలకు మన్మథుని వంటి వాడునూ, చేరవంశ చక్రవర్తియూ అయిన 'శ్రీకులశేఖరపెరుమాళ్' అని నీవు చెప్పాలి.

### మణక్కాల నంబి అనుగ్రహించినది

**అరంగెడ ప్పరనన్బర్ కొళ్లారెన్ఱు, అవర్గళుక్కే**
**వారంగొడు గుడప్పాం పిఠ్ కైయిట్టవన్, మాట్రలరై**
**వీరంగెడుత్త సెంగోల్ కొల్లి కావలన్ విల్లవర్కోన్,**
**సేరన్ కులసేగరన్ ముడివేందర్ సిగామణియే.**

పూర్వం ఒక పర్యాయం కపటాలోచన గల మంత్రులచే ముత్యాల హారం కనిపించకుండా చేయబడినపుడు వైష్ణవులు ఇతరుల సొత్తు అపహరించాలని కలలోకూడ తలవరని నిరూపించడానికై పాములతో నిండిన కుండలో చేతిని ఉంచిన వారు ఎవరు? శత్రువులను నిర్జించిన వాడుగా, ధర్మమార్గాన్ని తప్పని రాజదండాన్ని కలిగిన వాడుగా, కొల్లి అనే నగరాన్ని పాలిస్తున్న వాడుగా, రాజులకందరికీ రాజుగా, చేరవంశానికే శిఖామణిగా ప్రసిద్ధికెక్కిన వాడు కులశేఖర పెరుమాళ్లు.

**106. ఊనేఱుసెల్వత్తు ఉడల్ పిఱవియాన్ వేండేన్,**
**ఆనే ఱేழ் వెన్ఱాన్ అడిమై త్తిఱమల్లాల్**
**కూనేఱు సంగ మిడత్తాన్ తన్ వేంగడత్తు**
**కోనేరి వాழுం కురుగాయ్ ప్పిఱప్పేనే 4-1**

నీలాదేవిని పాణి గ్రహణం చేయడం కోసమై (కన్యాశుల్కంగా) మదించినవీ, బలిష్టమైనవీ అయిన ఏడు వృషభాలను అణచిన వాడైన శ్రీకృష్ణునికి సదా కైంకర్యం చేస్తూ జీవించాలని నా కోరిక. శరీరంలో కండలు పెంచుకోవడానికి దోహదం చేసే ఈ సిరి సంపదలను నేను వాంఛించడం లేదు. తన వామహస్తంలో శంఖాన్ని ధరించిన శ్రీమహావిష్ణువు కొలువై ఉన్న తిరుమల పుష్కరిణిలో జీవించే ఒక కొంగగ పుట్టాలని కోరుకుంటున్నాను.

**107. ఆనాద సెల్వత్తు అరంబైయర్గళ్ తఱ్చూழ**
**వానాళుంసెల్వముం మణ్ణరసుం యాన్ వేండేన్**
**తేనార్ పూంజోలై త్తిరువేంగడ చ్చునైయిల్**
**మీనాయప్పిఱక్కుం విది యుడైయే నావేనే 4-2**

నిత్యయౌవనంతో కూడిన రంభాది దేవతాకన్యలు తన చుట్టు నాట్యమాడుతుండగా ఇంద్రలోకంలో సుఖభోగాలను అనుభవించే అవకాశం కలిగినప్పటికీ నేనది వాంఛించను. ఈ భూలోకాన్నంతటినీ ఏకచ్ఛత్రాధిపతిగా పరిపాలించే అవకాశం కలిగినప్పటికీ నాకది ఇష్టంలేదు. తేనెలు జాలువారే పుష్పాలతో సమృద్ధమైన తిరుమలలోని కొలనులో చేపగా జన్మించాలని కోరుకుంటున్నాను.

(కొంగ ఆ ప్రదేశాన్ని వీడి మరొకచోటికి ఎగిరిపోవచ్చు. కాబట్టి ఆప్రదేశాన్ని వదలిపోకుండా కొలనులోని చేపగా పుట్టాలని కోరుకున్నారు.)

**108. పిన్నిట్ట శడైయానుం పిరమనుం ఇందిరనుం**
**తున్నిట్టు ప్పుగలరియ వైగుంద నీళ్ వాసల్**

**మిన్‌వట్ట చ్చుదరాళి వేంగడ క్కోన్ దానుమిళ్ళుమ్**
**పొన్ వట్టిల్ పిడిత్తు ఉడనే పుగ ప్పెఱువ నావేనే 4-3**

జటా జూటుడైన పరమేశ్వరుడు, చతుర్ముఖుడైన బ్రహ్మదేవుడు, దేవతలకు అధిపతి అయిన దేవేంద్రుడు– వీరు ప్రవేశించడానికి కష్టసాధ్యమై వైకుంఠాన్ని పోలిన తిరుమలలోని సమున్నతముఖద్వారం గుండా కిక్కిరిసిన భక్తబృందంతో కలిసి లోపలికి వెళ్లడానికి ప్రయత్నిస్తున్నారు. మెరుపు తీగలను చుట్టగా చుట్టినట్లు జ్వాజ్వల్య మానంగా ప్రకాశించే చక్రాయుధాన్ని ధరించి విరాజిల్లే శ్రీవేంకటేశ్వరుని కోసమై తాంబూలం ఉమియడానికి ఉపయోగించే బంగారు పాత్రను చేతిలో ధరించిన వాడనై ఆ వాకిలిగుండా లోపలికి వెళ్లి స్వామికి అంతరంగ కైంకర్యం చేయాలని కోరికగా ఉంది.

(నీరు వట్టి పోతే భగవత్సాన్నిధ్య భాగ్యం లేకుండా పోతుంది. అందుకని స్వామికి కైంకర్యంచేసే భాగవతుడుగా ఉండాలని కోరుకున్నారు.)

**109. ఒణ్‌పవళ వేలై యులవు తణ్ పాఱ్‌కడలుళ్**
**కణ్ తుయిలుం మాయోన్ కళలినైగళ్ కాణ్బదఱ్‌కు**
**పణ్‌పగరుం వండినంగళ్ పణ్ పాడుం వేంగడత్తు**
**సెన్బగమాయ్ నిఱ్‌కుం తిరువుడైయే నావేనే 4-4**

కాంతులను విరజిమ్మే పగడాల తీగలను తన అలలచే తీరానికి తీసుకు వచ్చే స్వభావం కలిగిన క్షీరసాగరంలో యోగనిద్రలో పవళించి ఉన్న అనంత పద్మనాభుని అందమైన తిరుచరణాలకు స్తోత్రం చేస్తున్నట్లుగా తుమ్మెదల గుంపు చేసే ఝుంకారం దేవగానమై ప్రతిధ్వనిస్తున్న తిరుమలలో చంపక వృక్షంగా నిలిచే భాగ్యం నాకు కలగాలి.

(మానవ జన్మఎత్తినందు వలన బంగారు తట్టను అపహరించాలనే దుర్బుద్ధికలగవచ్చు. అందుకనే చెట్టుగా పెరిగి పుష్పాలను సమర్పించి భగవత్సేవ చేస్తానని ఆళ్వారులు కోరుకున్నారు.)



**110. కంబమదయానై క్కళుత్తగత్తిన్ మేలిరుందు**
**ఇన్బమరుం సెల్వముం ఇవ్వరసుం యాన్ వేండేన్**
**ఎంబెరుమాన్ ఈశన్ ఎళిల్ వేంగడ మలై మేల్**
**తంబగ మాయ్ నిఱ్‌కుం తవముడైయే నావేనే 4-5**

చూసిన వాళ్లను భయకంపితులను గావించే భీకరాకారాన్ని కలిగిన మత్తేభంపై అధివసించి సకలైశ్వర్యాలను గాని, రత్నాభరణాలను గాని, ఈ భూలోకాన్నంతా శాసించగల సార్వభౌమాధికారాన్ని గాని నేను కోరడం లేదు. నాస్వామి అయిన శ్రీవేంకటేశ్వరుడు అధివసించిన తిరుమలలో దేనికీ పనికి రాని పొదగా ఉండాలని కోరుకుంటున్నాను.

(ముందటి పాశురంలో చంపకవృక్షంగా ఉండాలని ఆళ్వారులు కోరుకున్నారు. ఈ పాశురంలో పొదగా ఉండాలని కోరు కోవడం ఎందుకంటే – చంపక పుష్పాలు సువాసన కలిగిఉండడం వలన ఎవరైనా ఆశతో కోసుకొని వెళ్లిపోవచ్చు. ఆవిధంగా తిరుమలలో నివసించే అదృష్టం లేకుండా పోతుంది. దేనికీ పనికి రాని వస్తువైతే శాశ్వతంగా తిరుమలలో ఉండే భాగ్యం కలుగుతుంది కదా!)

**111. మిన్ననైయ నుణ్ణిడైయార్ ఊర్వసియుం మేనగైయుం**
**అన్నవర్ తం పాడలోడుం ఆడలవై ఆదరియేన్**
**తెన్నవెన వండినంగళ్ పణ్ పాడుం వేంగడత్తుళ్**
**అన్ననైయ పొర్ కువడాం అరుస్దవత్తె నావేనే 4-6**

మెరుపు తీగల వంటి నడుమును కలిగిన దేవకన్యలైన రంభ, ఊర్వశి మొదలైన వారిని పోలిన అందమైన కన్యలను నేను కోరుకోవడం లేదు. వాళ్లసంగీతాన్ని వినాలనే, నాట్యం చూడాలనే వాంఛ నాకు లేదు. తుమ్మెదల గుంపులు 'తెన, తెన,, అంటూ మధురమైన సంగీతాన్ని ఆలపించే తిరుమలలో ఒక సమున్నత శిఖరంగా ఉండాలని కోరుకుంటున్నాను.

(ముందటి పాశురంలో ఒక పొద గా ఉండాలని ఆళ్వారులు కోరుకున్నారు. పొద అయితే జంతువులు మేయవచ్చు. కార్చిచ్చు పాలు కావచ్చు. శిఖరమైతే స్థిరంగా తిరుమలలో ఉండే అదృష్టాన్ని పొందవచ్చు కదా!)

**112.** **వానాళు మామది పోల్ వెణ్కుడై క్కీఴ్, మన్నవర్ తమ్**
**కోనాగి వీట్రిరుందు కొండాడుం సెల్వఱియేన్**
**తేనార్ పూంజోలై తిరువేంగడ మలైమేల్**
**కానాఱాయ్ ప్పాయుం కరుత్తుడైయే నావేనే** **4-7**

ఆకాశంలో విశ్వాన్నంతటినీ దేదీప్యమనం చేస్తూ ప్రకాశించే చంద్రుని పోలిన శ్వేతచ్ఛత్రం కింద రాజాధి రాజుగా, చక్రవర్తిగా విరాజిల్లుతూ ప్రజలందరిచే కొనియాడబడే ఐశ్వర్యాలను నేను లెక్క చేయను. వాటిని తృణప్రాయంగా భావిస్తాను. మధువులు జాలువారే అందమైన పుష్పాలను కలిగిన ఆరామాలతో నిండిన తిరుమలలో ఒక సెలయేరు గా ఉండాలని కోరుకుంటున్నాను.

(ముందటి పాశురంలో తాను ఒక కొండశిఖరంగా తిరుమలలో ఉండాలని కోరుకున్నారు. కొండశిఖరమైతే భక్తులందరూ దానిపై ఎక్కి ఆనందాన్ని అనుభవించ లేరుకదా! ఏ కొందరికి మాత్రమే ఉపకరించడం కన్న అందరికీ ఉపయుక్తమయ్యే సెలయేరుగా మారాలని ఆళ్వారులు కోరుకుంటున్నారు.)

**113.** **పిఱైయేఱు సడైయానుం పిరమనుం ఇందిరనుం**
**ముఱైయాయ్ పెరువేళ్వి క్కుఱై ముడిప్పాన్ మఱైయానాన్**
**వెఱియార్ తణ్ చోలై త్తిరువేంగడ మలైమేల్**
**నెఱియాయ్ కిడక్కుం నిలైయుడైయే నావేనే** **4-8**

నెల వంకను తన జటా జాటంలో ధరించిన పరమేశ్వరుడు, బ్రహ్మదేవుడు, ఇంద్రుడు– తమ తమ పదవులకు తగినట్లు యజ్ఞయాగాదులు చేసినపుడు యాగఫలంగా వాళ్ల కొరతలను తీర్చి, వాళ్ల అభీష్టాలను శ్రీవేంకటేశ్వరుడు



నెరవేరుస్తుంటాడు. వేదాల సార భూతంగా, వేదపురుషుడుగా ప్రస్తుతింప బడుతున్న ఆ స్వామి ఆరామాలతో నిండిన తిరుమలలో ఆవాసముంటున్నాడు. భక్తుల పాద ధూళి నిత్యమూ పడేలాగ తిరుమల పవిత్రక్షేత్రానికి వెళ్లే ఒక మార్గమై ఉండాలని నేను కోరుకుంటున్నాను.

(ముందటి పాశురంలో సెలయేరుగా మారాలని చెప్పారు. సెలయేరు అయితే వర్షాభావం వల్ల ఎండి పోవచ్చు. కాబట్టి అందరూ నడిచే కాలిబాటగా ఉండాలని, ఆ విధంగా భగవద్భక్తుల స్పర్శ తనకు కలగాలనీ ఈ పాశురంలో ఆళ్వారులు కోరుతున్నారు)

**114.** **శెడియాయ వల్వినైగళ్ తీర్క్కుం తిరుమాలే!**
**నెడియానే! వేంగడవా! నిన్ కోయిలిన్ వాసల్**
**అడియారుం వానవరుం అరంబైయరుం కిడందియంగుం**
**పడియాయ్ క్కిడందు ఉన్ పవళ వాయ్ కాణ్బేనే** **4-9**

ఘోరమైన పాపాలను సమూలంగా పరిమార్చిన పరంధామా! అనంతా! మహా పురుషా! తిరుమల శ్రీవేంకటేశ్వరా! పరమ భాగవతోత్తములు, దేవతాదిబృందాలు, భగవద్భక్తులైన దాసదాసీ జనాలు నిత్యమూ దర్శించే నీ కోవిల సన్నిధిలోని వాకిలిముందు సోపానంగా మారాలని కోరుకుంటున్నాను. ఆవిధంగా సోపానంగా మారి పగడం వంటి నీపెదవి సౌందర్యాన్ని చూస్తూ ఉండవచ్చు.

(ముందటి పాశురంలో మార్గంగా ఉండాలని కోరారు. దారిగా ఉంటే భక్తులు తనను ఉపయోగించు కోక వేరే మార్గంలో వెళ్లి పోవచ్చు.కాబట్టి అందరూ తప్పనిసరిగా తొక్కి వెళ్లే వాకిలి సోపానంగా మారాలని ఆళ్వారుల కోరుకుంటున్నారు. ఇప్పటికీ మనం తిరుమలలో స్వామి సన్నిధి ముందు 'కులశేఖరపడి' – చూడవచ్చు)

**115.** **ఉంబ రులగాండు  ఒరు కుడై క్కీఴ్, ఉరుప్పసితన్**
**అమ్ పొఱ్కలై యల్గుల్ పెట్రాలుం ఆదరియేన్**

**సెంబవళ వాయాన్ తిరువేంగడ మెన్నుం**
**ఎంబెరుమాన్ పొన్ మలై మేల్ ఏదేను మా వేనే** **4-10**

దేవలోకాలన్నింటినీ ఒకే ఛత్రం కింద పరిపాలించే అవకాశం కలిగినప్పటికీ, అప్సరస అయిన ఊర్వశి ఆలింగనం లభించినప్పటికీ నాకవి ఇష్టం లేదు. ఎర్రని పగడం వంటి పెదవిగల శ్రీమన్నారాయణుడు శ్రీవేంకటేశ్వరుడనే అందమైన తిరునామంతో నెలకొనిఉన్న తిరుమలలో ఏదైనా ఒక వస్తువుగా జన్మించాలని కోరుకుంటున్నాను.

(ముందటి పాశురంలో తాను పలురకాలైన వస్తువులుగా, ప్రాణులుగా జన్మించాలని కోరుకున్నారు. ఒక్కొక్క వస్తువులోనూ ఏదో ఒక కొరత ఉందని భావించి చివరకు తిరుమలలో ఏదేని ఒక వస్తువుగా (ఏవస్తువనేది తిరుమలేశుడే నిర్ణయించనీ) ఉండాలని ఆళ్వారులు కోరుకుంటున్నారు.)

**116.** **మన్నియ తణ్ శారల్ వడవేంగడత్తాన్ తన్**
**పొన్నియలుం శేవడిగళ్ కాణ్బాన్ పురిందిఱైంజి**
**కొన్నవిలుం కూర్ వేల్ కులశేగరన్ సొన్న**
**పన్నియనూల్ తమిళ్ వల్లార్ పాంగాయ బక్తర్గళే** **4-11**

శత్రువులను నిర్జించడంలో నైపుణ్యంగల వాడునూ, వాడియైన వేలాయుధాన్ని గలవాడునూ అయిన శ్రీకులశేఖరాళ్వారులు చల్లని ప్రాకారాలు కలిగిన తిరుమలలో నెలకొన్న శ్రీవేంకటేశ్వరుని కెందామరాలను పోలిన తిరుచరణాలను దర్శించి, భక్తితో అర్చించి స్తుతిస్తూ చెప్పిన ఈ పాశురాలను ఎవరైతే పఠిస్తారో వాళ్లు శ్రీవేంకటేశ్వరునికి ప్రియమైన భక్తులు అవుతారు.



## వాళ్తిరునామం

**అంజనమా మలైప్పిఱవి యాదరిత్తోన్ వాళియే,**
**అణియరంగర్ మణత్తూణైయడైందుయందోన్ వాళియే,**
**వంజినగరం తన్నిల్ వాళ వందోన్ వాళియే,**
**మాసి తన్నిఱ్ పునర్పూసం వందుదిత్తాన్ వాళియే,**
**అంజలెన కుడప్పాంబిల్ అంగై యిట్టాన్ వాళియే,**
**అనవరత మిరామ కదై యరుళుమవన్ వాళియే,**
**సెంజొల్ మొళి నూట్రంజుం జెప్పినాన్ వాళియే,**
**చేరలర్ కోన్ సెంగమల త్తిరువడిగళ్ వాళియే,**

**కులశేఖర ఆళ్వార్ తిరువడిగళే శరణం**



# పెరియాళ్వారు

**మిథునే స్వాతిజం విష్ణో**
**రథాంశం ధన్వినః పురే ।**
**ప్రపద్యే శ్వశురం విష్ణోః**
**విష్ణుచిత్తం పురశ్శిఖమ్ ॥**

వీరు శ్రీవిల్లిపుత్తూరు దివ్యదేశంలో క్రోధననామ సంవత్సరం మిధునమాసం శుక్లపక్ష ఏకాదశి తిథి, భానువారం నాడు స్వాతినక్షత్రం లో గరుత్మంతుని అంశతో జన్మించారు. వీరు 12 పాశురాలతోకూడిన తిరుప్పల్లాండు, 461 పాశురాలను కలిగిన 'పెరియాళ్వారు తిరుమొళి' అనే ప్రబంధాలను రచించారు. వీరికి భట్టనాథులు, విష్ణుచిత్తులు, భట్టర్ పిరాన్ అనే పేర్లున్నాయి.

# పెరియాళ్వారు

**పెరియాళ్వారుల తిరుప్పల్లాండు తనియన్**
**నాథమునులు అనుగ్రహించినది**

**గురుముఖమనధీత్య ప్రాహ వేదానశేషాన్**
**నరపతి పరిక్లుప్తం శుల్క మాదాతుకామః**
**శ్వశురమమరవంద్యం రంగనాథస్య సాక్షాత్**
**ద్విజకులతిలకం తం విష్ణుచిత్తం నమామి.**

వల్లభుడనే రాజు పెట్టిన పందెంలో బంగారునాణేల సంచిని గెలుచు కొన్నవాడునూ, చతుర్వేదాలనూ వాటి అర్థాలనూ ఆచార్యులమూలంగా కాక స్వయంగా తెలుసుకొన్న వాడునూ, దేవాదిదేవుడైన శ్రీరంగనాథునికి మామగారు అనే గౌరవాన్ని పొందినవాడునూ, దేవతలచే ప్రస్తుతింపబడినవాడునూ, వేదజ్ఞులవంశానికే తిలకమైన వాడునూ అయిన శ్రీవిష్ణుచిత్తులు అనబడే పెరియాళ్వారులను ప్రార్థిస్తున్నాను.

**పాండియ భట్టరులు అనుగ్రహించినది**

**మిన్నార్ తడ మదిల్ సూ*ళ్* విల్లిపుత్తూరెన్రు ఒరుకాల్**
**సొన్నార్ క*ళ్*ఱ్ కమలం సూడినోమ్, మున్నాళ్**
**కి*ళ్*ియఱుత్తా నెన్రురైత్తోం, కీ*ళ్*మై యినిల్ సేరుం**
**వ*ళ్*ియఱుత్తోం నెంజమే! వందు.**

ఓ మనసా! ప్రకాశవంతమైన, ఎత్తైన గోడలు కలిగిన 'శ్రీవిల్లిపుత్తూరు' అని ఎవరైనా ఒక పర్యాయం చెప్పినట్లయితే చాలు. వాళ్ల తిరుచరణాలను మా తలల మీద ధరిస్తాము. "పూర్వం ఒక పర్యాయం వల్లభదేవుడనే రాజు ఏర్పాటు చేసిన వాదంలో గెలిచి అతడు బహుమతిగా ఉంచిన బంగారు కాసుల సంచిని సత్కారంగా

పొందిన వారు పెరియాళ్వారులు" – అని చెప్పాము. ఈ విధంగా చెప్పడం వల్ల నరకప్రాప్తిని కలిగించేవైన మా ఘోర పాపాలను మేము తొలగించు కొన్నాము.

**పాండియన్ కొండాడ బట్టర్‌పిరాన్ వందానెన్ఱు,**
**ఈండియ సంగ మెడుత్తూద, – వేండియ**
**వేదంగ ళోది విరైందు కిళియఱుత్తాన్,**
**పాదంగళ్ యాముడైయ పఱ్ఱు.**

'దివ్యపురుషులు భట్టరులు' అని పాండ్యరాజు వల్లభదేవుడు కొనియాడు తుండగా, అందమైన శంఖాలు ఘోషిస్తుండగా, విచ్చేసిన పెరియాళ్వారులు వాదించడానికి వచ్చిన వారిని తమవేద పఠనంచే ఓడించారు. వాదంలో గెలిచి వల్లభదేవుని నుండి బంగారు కాసులను బహుమతిగా పొందిన పెరియాళ్వారుల తిరుచరణాలే మాకు శరణ్యం.

**117. శుఱ్ఱుమ్ ఒళివట్టం సూళ్న్దు శోది పరందెంగుం**
**ఎత్తనై సెయ్యినుం ఎన్ మగన్ ముగం నేరొవ్వాయ్**
**విత్తగన్ వేంగడ వాణన్ ఉన్నై విళిక్కిన్ఱ**
**కైత్తలం నోవామే అంబులీ! కడిదోడివా! 1-5-3**

అందమైనవీ, కాంతి వంతమైనవీ, చల్లనివీ అయిన కిరణాలుగల ఓ చంద్రుడా! నీ కిరణాల ప్రకాశం దశ దిశలా వ్యాపించి ఉన్నాయి. అట్లున్నప్పటికీ నా కుమారుడైన శ్రీకృష్ణుని వదన కాంతులకు సమానమైనవిగా నీ కాంతి ఉందడం లేదు. అతని ముఖ సౌందర్యం ముందు నీది కాంతి విహీనమై వెలవెల పోతోంది. తన పరత్వసౌలభ్యాలచే అందరినీ ఆశ్చర్య పరవశులను చేస్తున్న తిరుమలలోని శ్రీనివాసుడు తన రెండుచేతులూ పైకెత్తి నిన్ను ఆహ్వానిస్తున్నాడు. చిన్నారిబాలుడైన అతని చేతులు నొప్పి పెట్టక ముందే ఆలస్యం చేయకుండా పరిగెత్తు కుంటూరా.



**118. ఎన్నిదు మాయమ్? ఎన్నప్పన్ అఱిందిలన్**
**మున్నైయ వణ్ణమే కొండు అళవా యెన్న**
**మున్ను నముసియై వానిల్ శుళఱ్ఱియ**
**మిన్ను ముడియనే! అచ్చో వచ్చో**
**వేంగడ వాణనే! అచ్చో అచ్చో 1-9-8**

"నీవు ఈ విధంగా వామనుడుగా వచ్చి ఆ తరువాత విశ్వ రూపాన్ని ధరించడం న్యాయమా? మా తండ్రి అయిన మహాబలి చక్రవర్తికి నీవు ఈ విధంగా మాయ చేష్టలు చేస్తావని తెలియదు. కాబట్టి నీవు పూర్వం ఏరూపంలో వచ్చి యాచించావో అదే రూపంలోనే వచ్చి కొలుచుకో" అని నముచి నిన్నుచూసి వితండవాదం చేశాడు. ఆ నముచిని ఆకాశంలో పడేటట్లుగా విసిరిన పరంధామా! నిత్యమూ, జ్వాజ్వల్యమానమూ అయిన కాంతులను వెదజల్లే కిరీటాన్ని ధరించిన కేశవా! నన్ను వచ్చి కౌగలించుకో. తిరుమలలో నెలకొన్న శ్రీనివాసా! వచ్చి నన్ను కౌగలించుకో (పెరియాళ్వారులు తనను తల్లి యశోదగా, తిరుమల వాసుడైన శ్రీనివాసుని తన శిశువుగా భావించి చెప్పిన పాశురం.)

**119. తెన్నిలంగై మన్నన్ శిరందోళ్ తుణి సెయ్దు**
**మిన్నిలంగుం పూణ్ విబీడణ నంబిక్కు**
**ఎన్నిలంగు నామత్తళవుం అరసెన్ఱ**
**మిన్నలంగారఱ్కు ఓర్ కోల్ కొండువా**
**వేంగడ వాణఱ్కు ఓర్ కోల్ కొండు వా. 2-6-9**

"ఓ కాకీ! అందమైన లంకా నగరానికి రాజైన రావణాసురుని తలలను, భుజాలను ఖండించి "ఈ లోకంలో నా పేరున్నంతవరకు ఈ లంకా రాజ్యాన్ని పరిపాలించు" – అంటూ రాజ్యాధి పత్యాన్ని విభీషణునికి అప్పగించిన వాడూ,

విశ్వమోహనాకారుడూ అయిన శ్రీకృష్ణునికి ఒక కోల తీసుకొని రా! తిరుమల వాసి అయిన శ్రీవేంకటేశ్వరునికి ఒక కోల తీసుకొని రా.

**120. మచ్చొడు మాళిగైయేఱి మాదర్‌గళ్ తమ్మిడం పుక్కు**
**కచ్చొడు పట్టై కిౙిత్తు క్కాంబు తుగిలవైకీఱి**
**నిచ్చలుం తీమైగళ్ సెయ్‌వాయ్! నీళ్ తిరువేంగడత్తు ఎన్ తాయ్!**
**పచ్చై త్తమనగత్తోడు పాదిరి పూచ్చూట్ట వారాయ్. 2-7-3**

శ్రీకృష్ణా! నీవు మేడలెక్కి స్త్రీలున్న చోట్లకు వెళ్లి వాళ్ల రవికలను, చీరలను పట్టు వస్త్రాలను చింపివేసి రోజంతా ఆగడం చేస్తుంటావు. తిరుమలలో నెలకొన్న శ్రీనివాసా! పచ్చని దవనమూ, పాదిరి పూలూ కలిపికుట్టిన దండను ధరించడానికి రారా కన్నయ్యా! (అంటూ యశోద పిలుస్తున్నది)

**121. పోదర్ కండాయ్ ఇంగే పోదర్ కండాయ్**
**పోదరే నెన్నాదే పోదర్ కండాయ్**
**ఏదేనుం శొల్లి అసలగత్తార్**
**ఏదేనుంపేస నాన్ కేట్క మాట్టేన్**
**కోదుకలముడై క్కుట్టనేయో**
**కున్టెడుత్తాయ్! కుడమాడు కూత్తా!**
**వేద పొరుళే! ఎన్ వేంగడవా!**
**విత్తగనే! ఇంగే పోదరాయే. 2-9-6**

కన్నయ్యా! ఇక్కడికి రావయ్యా! వస్తానని చెబుతూ ఆలస్యం చేయకుండా రావాలి. ఇరుగు పొరుగు వాళ్లు నీ మీద చాడీలు చెప్పడానికి వచ్చి ఏవేవో మాట్లాడుతున్నారు. వాటిని విని నేను ఓర్చుకోలేను. అందరికీ ప్రేమ పాత్రుడవైన ఓ నా ముద్దుల తండ్రీ! గోవర్ధనగిరి ధారీ! తలమీద కుండను పెట్టుకొని నాట్యం చేసే



నర్తకుడా! వేద పురుషుడా! శ్రీవేంకటేశ్వరా! ఆశ్చర్యకరమైన చేష్టలు చేసే నాచిట్టి తండ్రీ! నా దగ్గరికి రావయ్యా!

**122. కడియార్ పొౙిలణి వేంగడవా!**
**కరుంపోరేఱే!, నీ యుగక్కుం**
**కుడైయుం సెరుప్పుం కుౙలుం**
**తరువిక్క క్కొళ్లాదే పోనాయ్ మాలే!**
**కడియ వెంగానిడై క్కన్టిన్‌ప్పిన్ పోన**
**సిరుక్కుట్ట చ్చెంగమల**
**అడియుం వెదుంబి, ఉన్ కణ్‌గళ్ సివందాయ్**
**అసైందిట్టాయ్ నీ ఎంబిరాన్. 3-3-4**

సౌరభాలను వెదజల్లే ఆరామాలతో నిండిన అందమైన తిరుమలలో నెలకొన్న శ్రీనివాసా! కార్మేని రంగును కలిగిన వృషభాన్ని పోలిన కన్నయ్యా! నీకు ఇష్టమైన గొడుగు, చెప్పులు తీసిపెట్టాను. నీవు వాటిని తీసుకోకుండానే దూడలను మేపడానికి అడవికి వెళ్లి పోయావు. భయంకరమైన అడవిలో దూడల వెంట తిరగడం వల్ల మృదువైన, కెందామరలను పోలిన నీ తిరుచరణాలు బొబ్బలెక్కాయి. నీకన్నులు కూడ ఎర్ర బడ్డాయి. ఏలా చిక్కిపోయావో నా చిట్టితండ్రీ! (అంటూ యశోద వాపోయింది)

**123. శెన్నియోంగు తణ్ తిరువేంగడ ముడైయాయ్!, ఉలగు**
**తన్నై వాౙ నిన్ఱ నంబి! దామోదరా! సదిరా!**
**ఎన్నైయుం ఎన్నుడైమైయైయుం ఉన్ శక్కర పొఱి యొఱ్ఱి క్కొండు**
**నిన్నరుళే పురిందిరుందేన్ ఇని ఎన్ తిరుక్కుఱిప్పే? 5-4-1**

ఆకాశాన్నంటే ఎత్తైన శిఖరాలను కలిగినదీ. చల్లదనానికి నెలవైనదీ అయిన తిరుమలను ఆవాసంగా చేసుకొన్న శ్రీవేంకటేశ్వరా! లోకంలోని సమస్త ప్రజావళిని

ఉజ్జీవింప జేయడానికై అవతరించిన పరమ పురుషా! యశోదచే బంధింపబడిన దామోదరా! భక్తులు చేసే దోషాలను మన్నించి వాళ్లను సంరక్షించే భద్రాత్మకా! నా ఆత్మలోనూ, నాకు స్వంతమైన నాదేహంలోనూ నీ శ్రీహస్తాలలో ఉన్న చక్రంతో ముద్రవేసుకొన్నాను. తరువాత నీ కృపా కటాక్షాలనే నమ్మి నిలుచున్నాను. నా స్వామీ! ఇక మీద నీమనసు ఎలా ప్రవర్తించనుందో?

### వాళ్గిత్తిరునామం

**నల్ల తిరుప్పల్లాండు నాన్ మూన్ట్రోన్ వాళ్గియే,**
**నానూట్రఱు పత్తొన్ట్రుం నమక్కురైత్తాన్ వాళ్గియే,**
**సొల్లరియ వానిదనిల్ సేది వందాన్ వాళ్గియే,**
**తొడై చూడిక్కొడుత్తవళ్ తన్ తొళ్గుందమప్పన్ వాళ్గియే,**
**సెల్వనంబి తన్నై పోల్ సిఱప్పుట్రాన్ వాళ్గియే,**
**సెన్ఱు కిళ్గియఱుత్తు మాల్ దెయ్వ మెన్ట్రాన్ వాళ్గియే,**
**విల్లిపుత్తూర్ నగరత్తై విళక్కినాన్ వాళ్గియే,**
**వేదియర్ కోన్ పట్టర్ పిరాన్ మేదినియిల్ వాళ్గియే,**

**పెరియాళ్వార్ తిరువడిగళే శరణం**



# తిరుప్పాణాళ్వారు

**వృశ్చికే రోహిణీ జాతం**
**శ్రీపాణం నిచుళా పురే ।**
**శ్రీవత్సాంశం గాయ కేంద్రం**
**మునివాహన మాశ్రయే ॥**

వీరు దివ్యదేశమైన శ్రీరంగక్షేత్రానికి సమీపంలోని ఉఱైయూరులో దుర్మతినామసంవత్సరం, వృశ్చికమాసం కృష్ణద్వితీయ బుధవారంనాడు రోహిణీ నక్షత్రంలో శ్రీవత్సాంశతో జన్మించారు. వీరు పది పాశురాలతో కూడిన ‘అమలనాది పిరాన్’ అనే ప్రబంధాన్ని రచించారు.

# తిరుప్పాణాళ్వారు

**అమలనాది పిరాన్ తనియన్**

**తిరుమలై నంబిగళ్ అను(గ్రహించినది.**

**కాట్టవే కండ పాద కమలం నల్లాడై ఉంది**
**తేట్టరు ముదరబందం తిరుమార్బుగండం సెవ్వాయ్**
**వాట్టమిల్ కణ్గళ్ మేని మునియేఱిందని పుగుందు,**
**పాట్టినాల్ కందు వాழ్గుం పాణర్ తాళ్ పరవి నోమే.**

లోక సారంగుడు అనే మునివరుని భుజాలపై ఎక్కి ఆ మునివరుడు చూపించిన విధంగా తిరుప్పాణాళ్వారు శ్రీరంగనాధులను దర్శించారు. ఆస్వామి అందమైన తిరుచరణాలను, పట్టుపీతంబరాలను, నాభి కమలాన్ని, బంగారు మొలత్రాటిని, లక్ష్మీదేవి కొలువైఉన్న వక్షస్థలాన్ని, అందమైన కంఠాన్ని, కెంపులను తలపించే పెదవులను, అలసట ఎరుగని నయనాలను కలిగిన కరుణా సముద్రుడైన శ్రీమన్నారాయణుని దివ్యశరీరాన్ని తనివితీరా దర్శించి తన పాశురాల ద్వారా అర్చించిన తిరుప్పాణాళ్వారు తిరు చరణాలకు నమస్కరిస్తున్నాను.

**124. అమలనాదిపిరాన్ అడియార్క్కు ఎన్నైయాట్ పడుత్త**
**విమలన్, విణ్ణవర్ కోన్ విరైయార్ పొழిల్ వేంగడవన్**
**నిమలన్, నిన్ మలన్ నీదివానవన్ నీళ్ మదిళరంగత్తమ్మాన్, తిరు**
**క్కమల పాదం వందు ఎన్ కణ్ణినుళ్లన వొక్కిన్ఱదే 1**

అత్యంత పవిత్రమైన వాడుగా, విశ్వానికి ఆది దేవుడుగా, నాకు మార్గ దర్శిగా, అంత్యకులంలో పుట్టిన నన్ను తన దాసులకు దాసుడిగా మార్చడానికి వచ్చిన వాడు ఆ పరంధాముడు. చక్కని మేని కాంతులతో విరాజిల్లుతూ అటూ ఇటూ సదా కైంకర్యం చేసే నిత్యసూరులకు నాయకుడై, సువాసనలీనే ఆరామాలతో పరివేష్టింపబడిన తిరుమలలో శ్రీవేంకటేశ్వరుడై, ప్రతిఫలాన్ని ఎదురు చూడకుండా కరుణావర్షాన్ని కురిపిస్తూ, ధర్మానికి నెలవైన పరమ పదంలో శ్రీమన్నారాయణుడుగా నాయకుడుగా ఉన్నాడు. ఎత్తైనప్రాకారాలతో కూడిన శ్రీరంగంలో పవళించిన శ్రీరంగనాధుని పాదపద్మాలు నా కళ్లలో జొరబడి సదా దర్శన మిస్తున్నాయి.

**125. మందిపాయ్ వడవేంగడ మామలై, వానవర్గళ్**
**సందిసెయ్య నిన్ఱాన్ అరంగత్తరవినణైయాన్,**
**అంది పోల్ నిఱత్తాడైయుం అదన్ మేల్ యనైపడైత్త తోరెழిల్,**
**ఉందిమేల్ తన్ఱో అడియేనుళ్లత్తి న్నుయిరే. 3**

తిరుమలలో కోతులు సదా ఒక చెట్టు కొమ్మపైనుండి మరొక చెట్టు కొమ్మపైకి దూకుతుంటాయి. అక్కడికి నిత్య సూరులు వచ్చి పుష్పాలతో శ్రీవేంకటేశ్వరుని అర్చిస్తుంటారు. ఆ స్వామియే శ్రీరంగంలో ఆదిశేషునిపై శయనించి ఉన్నాడు. ఆ పరంధాముడు ధరించిన ఎర్రని ఆకాశాన్ని పోలిన పట్టు పీతాంబరాలు, బ్రహ్మదేవుడు ఉద్భవించిన నాభికమలం – ఇవి నా హృదయంలో హత్తుకు పోయాయి.

## వాழ్గిత్తిరునామం

**ఉంబర్తొழுం మెయ్జ్ఞాన తుఱైయారాన్ వాழ்ఘియే,**
**ఉరోగిణి నాళ్ కార్తిగైయి లుదిత్త వళ్లల్ వాழ்ఘియే,**
**రంబవిழுదార్ ముని తోళిల్ వంద పిరాన్ వాழ்ఘియే,**
**మలర్ కణ్ణిల్ వేఱొన్ఱుం వైయాదాన్ వాழ்ఘియే,**
**అంబువియిల్ మదిళరంగ రగం పుగుందాన్ వాழ்ఘియే,**
**అమలనాది పిరాన్ పత్తు మరుళినాళ్ వాழ்ఘియే,**
**సెంబొనడి ముడియళవుం సేవిప్పోన వాழ்ఘియే,**
**తిరుప్పాణన్ పొఱ్ పదంగళ్ సేగదలత్తిల్ వాழ்ఘియే,**

**తిరుప్పాణాళ్వారు తిరువడిగళే శరణం**

# తిరుమంగై ఆళ్వారు

**వృశ్చికే కృత్తికా జాతం**
**చతుష్క విశిఖా మణిమ్**
**షట్ప్రబంధ కృతం శార్ఙ్గ**
**మూర్తిం కలిహ మాశ్రయే ॥**

వీరు నళనామసంవత్సరం వృశ్చికమాసం శుక్ల పక్షం పూర్ణిమ గురువారంనాడు కృత్తికానక్షత్రంలో స్వామి హస్తమునందున్న శార్ఙ్గ మనే వింటి అంశతో తిరుక్కుఱైయలూరు అనే దివ్యదేశంలో అవతరించారు. వీరు పెరియతిరుమొఴి (1084) తిరుక్కుఱుందాండకం (20) తిరునెడుందాండకం (30) పెరియతిరుమడల్ (78) సిరియ తిరుమడల్ (40) తిరువెఴు కూఱ్ఱిరుక్కై అనే ప్రబంధాలను రచించారు.

# తిరుమంగై ఆళ్వారు

**పెరియ తిరుమొఴి తనియన్**
**తిరుక్కోళూర్ నంబి అనుగ్రహించినది**

**కలయామి కలిధ్వంసం కవిం లోక దివాకరం ।**
**యస్యగోభిః ప్రకాశాభి రావిద్యం నిహతం తమః ॥**

ఏ సూర్యుని తేజోమయమైన కిరణాలచే అజ్ఞానమనే అంధకారం తొలగి పోయిందో, కలియన్ అనే పేరుగల వాడునూ, విశ్వానికి సూర్యుడునూ అయిన తిరుమంగై ఆళ్వారును ప్రార్థిస్తున్నాను.

**ఎంబెరుమానారు అనుగ్రహించినది**

**వాఴి పరకాలన్ వాఴి కలి కన్ఱి,**
**వాఴి కుఱైయలూర్ వాఴ్ వేందన్ వాఴియరో,**
**మాయోనై వాళ్ వలియాల్ మందిరంగొళ్, మంగైయర్ కోన్**
**తూయోన్ సుడర్ మాన వేల్.**

విరోధులకు యముడైన ఆళ్వారులకు మంగళం, కలిదోషాన్ని పోగొట్టగల సమర్థునికి మంగళం, తిరుక్కుఱైయలూరు తన అవతార స్థలంగా పరిపాలించే ఆళ్వారులకు మంగళం. తన ఖడ్గ విద్యానైపుణ్యంచే మారువేషంలో వచ్చిన శ్రీమహావిష్ణువు దగ్గరినుండి మహిమాన్వితమైన తిరుమంత్రాన్ని ఉపదేశంగా పొందిన ఆళ్వారులకు మంగళం. తిరుమంగైనాడుకు నాయకుడైన పరిశుద్ధులైన అళ్వారుల వెలుగులు విరజిమ్మే నిశిత వేలాయుధానికి మంగళం.

**కూరత్తాళ్వాన్ అనుగ్రహించినది**

**నెంజుక్కిరుళ్ కడి దీపం అడంగా నెడుం పిఱవి**
**నంజుక్కు నల్లవముదం, తమిఴ్ నన్నూల్ తుఱైగళ్**

**అంజక్కిలక్కియం ఆరణసారం, పరసమయ**
**పంజుక్కనలిన్ పొతి పరకాలన్ పనువల్‌గళే.**

తిరుమంగై ఆళ్వారుల పాశురాలు మన హృదయంలోని అజ్ఞానమనే అంధకారాన్ని పోగొట్టగల దీపంగానూ, పుట్టుక అనే విషవలయం నుండి తప్పించగల అమృతంగానూ, తమిళ శాస్త్రగ్రంథాలు ఉదాహరిస్తున్న అయిదు లక్షణాలకు ఉదాహరణంగానూ, వేదాల సారభూతంగానూ, అన్యసిద్ధాంతాలనే, అన్యతత్వాలనే పత్తికి నిప్పుగానూ ఉన్నాయి.

### ఎంబార్ అనుగ్రహించినది

**ఎంగళ్ గతియే! ఇరామానుజ మునియే!**
**సంగై కెడుత్తాండ తవరాసా! పొంగు పుగழ்**
**మంగైయర్ కోన్ ఈందమఱై యాయిర మనైత్తుం**
**తంగుమనం నీ ఎనక్కుత్తా.**

మాకు శరణాగతిని ప్రసాదించిన మహాపురుషా! రామానుజులు అనే పేరును కలిగిన వాడా! వేదగ్రంథాలలోని సందేహాలను పోగొట్టి అందరినీ శిష్యులుగా చేసుకొన్న మహాపురుషా! తపోధనులకు మార్గదర్శి అయిన వాడా! మిక్కిలి ప్రసిద్ధమైనవీ. తిరుమంగై ఆళ్వారులచే అనుగ్రహింపబడినవీ, వేద స్వరూపమైనవీ, అయిన వేయి పాశురాలుగల పెరియ తిరుమొழி నా హృదయంలో సదా నిలిచి ఉండేలా నీవు అనుగ్రహించాలి.

**126.** **కొంగలర్న్ద మలర్ క్కురుంద ఒసిత్త**
**కోవలన్ ఎంబిరాన్,**
**సంగు తంగు తడం గడల్ తుయిల్**
**కొండ తామరై క్కణ్ణినన్,**



**పొంగు పుళ్లియనై వాయ్‌పిళంద పురాణర్**
**తమ్మిడం, పొంగునీర్**
**సెంగయల్ తిళైక్కుం చ్చునై**
**త్తిరువేంగడం అడై నెంజమే!** **1-8-1**

ఓ నా మనసా! తెల్లని శంఖాలు అంతటా నిండినవైన, విశాలమైన క్షీరసాగరంలో శయనించిన శ్రీమహావిష్ణువు యోగ నిద్రలో ఉన్నాడు. అందమైన పద్మాలను పోలిన నయనాలు కలవాడు శ్రీమన్నారాయణుడు. కురుంద అనే వృక్షరూపంలో వచ్చిన రాక్షసుని సంహారించిన శ్రీకృష్ణుడూ అతడే. కొంగ రూపంలో వచ్చిన బకాసురుని కోపంతో నోటిని చీల్చిచంపినవాడూ అతడే. జలసమృద్ధితో, ఎర్రని చేపలుగల తటాకాలతో, జలపాతాలతో నిండిన తిరుమలలో శ్రీమహావిష్ణువు ఆవాసమున్నాడు. ఓ మనసా! నీవు అక్కడికి చేరుకో.

**127.** **పళ్లియావదు పాఱ్కడల్ అరంగం**
**ఇరంగవన్ పేయ్ ముళై,**
**పిళ్లైయాయ్ ఉయిరుండ ఎందై**
**పిరా నవన్ పెరుగు మిడం**
**వెళ్లియాన్ కరియాన్**
**మణినిఱవణ్ణ నెన్ఱెణ్ణి, నాళ్‌దోఱుం**
**తెళ్లియార్ వణంగుం మలై**
**త్తిరువేంగడం అడై నెంజమే!** **1-8-2**

ఘోరమైన విషాన్ని పూసుకొని వచ్చిన పూతన అనే రాక్షసికి యథేచ్ఛగా స్తనాలగుండా పాలను స్రవింపజేసి చిన్నారి శిశువురూపంలో ఆమెప్రాణాలను హరించాడు శ్రీకృష్ణభగవానుడు. నాకు తండ్రిగా, ఉపకారం చేస్తున్న శ్రీమహావిష్ణువు క్షీరసాగరంలోను శ్రీరంగంలోనూ శయనించి ఉన్నాడు. అతడు ప్రవృద్ధమానమయ్యే

స్థలం తిరుమల దివ్యదేశంలో. జ్ఞానులు శ్వేతవర్ణం గల వాడని, నల్లనిమేను గల వాడని, నీలమణిని పోలిన వర్ణంగల వాడని ప్రస్తుతిస్తుండగా ఆ పరమ పురుషుడు వేర్వేరు ఆకారాలతో దర్శనమిస్తూ అందరిచేతా ప్రతిదినమూ తిరుమలలో అర్చనలందుకుంటున్నాడు.

**128.** **నిన్ఱ మామరుదు ఇఱ్ఱు వీழ**
**నడంద నిన్‌మలన్ నేమియాన్**
**ఎన్ఱుం వానవర్ కైతొழுం**
**ఇణై త్తామరైయడి యెంబిరాన్**
**కన్ఱి మారి పొழிందిడ**
**క్కడి దానిరైక్కు ఇడర్ నీక్కువాన్**
**శెన్ఱు కున్ఱ మెడుత్తవన్**
**తిరువేంగడం అడై నెంజమే! 1-8-3**

తనతో కట్టబడిన రోలును మిక్కిలి బలిష్ఠంగానూ, స్థిరంగానూ నిలబడిన మద్దిచెట్ల రెండింటి మధ్య దోగాడుతూ ఈడ్చుకొని వెళ్లి అది ఫెళఫెళమని విరిగి కింది పడేలా చేశాడు చిన్నారికృష్ణుడు. ఘోరమైన మన పాపాలను సమూలంగా నిర్మూలించగల వాత్సల్యగుణ సంశోభితుడు ఆ మహానుభావుడు, భక్తులను రక్షించడం కోసమనే ఎల్లప్పుడూ చక్రాయుధాన్ని ధరించిన వాడునూ, దేవతాది బృందాలచే సదా అర్చింప బడుతున్నవాడునూ, విరిసిన పద్మాలను పోలినతిరుచరణాలను కలిగిన వాడునూ, పూర్వం ఒకపర్యాయం ఇంద్రుడు గర్వంతో రాళ్లవర్షం కురిపించగా గోపాలురను, గోసమూహాలను గోవర్ధనగిరి ధారియై రక్షించిన వాడునూ అయిన శ్రీవేంకటేశ్వరుడు ఆవాసమున్న పరమ పావనక్షేత్రం తిరుమలను ఓ మనసా! చేరుకో.

**129.** **పార్‌త్తఱ్‌కాయ్ అన్ఱు బారదం**
**కైసెయ్‌దిట్టు వెన్ఱ పరంజుడర్,**



**కోత్తు అంగు ఆయర్ తంబాడియిల్**
**కురవై పిణైంద ఎమ్ కోవలన్**
**ఏత్తువార్ తమ్ మనత్తుళ్లాన్**
**ఇడై వెందై మేవియ ఎంబిరాన్,**
**తీర్‌త్త నీర్‌త్తడం జోలై శూழ்**
**తిరువేంగడం అడై నెంజమే! 1-8-4**

కౌరవ పాండవుల మధ్య జరిగిన మహాసంగ్రామంలో అర్జునునికి రథసారథియై దుర్యోధనాది దుర్మార్గులను సంహరింప జేసి విరాజిల్లిన వాడునూ, గోకులంలో గోపాలుడుగా అవతరించి గోపికలతో రాసక్రీడలాడిన వాడునూ, తన్ను శరణాగతి కోరిన వారి హృదయాలలో శాశ్వతంగా నెలకొన్న వాడునూ, తిరు ఇడ వేందై అనే దివ్య దేశంలో సంప్రీతితో ఆవాసమున్న వాడునూ అయిన శ్రీమహావిష్ణువుకు నెలవై, జలపాతాలచేతను, సెలయేళ్లచేతను నిండిన పుణ్యక్షేత్రమైన తిరుమలను ఒక మనసా! చేరుకో.

**130.** **వణ్‌కైయాన్ అవుణర్‌క్కు నాయగన్**
**వేళ్‌వియిల్ సెన్ఱు మాణియాయ్**
**మణ్‌కైయాల్ ఇరందాన్**
**మరా మరమేழுం ఎయ్‌ద వలత్తినాన్**
**ఎణ్‌కైయాన్ ఇమయత్తుళ్లాన్**
**ఇరుంజోలై మేవియ ఎంబిరాన్**
**తిణ్‌కైమ్మా తుయర్ తీర్‌త్తవన్**
**తిరువేంగడం అడై నెంజమే! 1-8-5**

అర్థులు ఏదడిగినా లేదనకుండా సదా దానం చేస్తున్న చేతులు గలవాడునూ, అసురులకు రాజైన వాడునూ అయిన మహాబలి చక్రవర్తియజ్ఞం చేస్తున్న యాగశాలకు

వామనుడిగా వెళ్లి భూమండలాన్నంతా దానంగా పరిగ్రహించిన వాడునూ, ఒకే బాణంతో సప్తతాళ వృంతాలను నేల కూల్చిన శౌర్య సముపేతుడునూ, బ్రహ్మయొక్క యాగమును కాపాడ్డానికై అష్టభుజాలను స్వీకరించిన వాడునూ, హిమాలయ శిఖరాలలో (తిరుప్పిరిది) ఆవాసమున్నవాడునూ, తిరుమాలిరుంజోలై లో ప్రీతిగా నెలకొన్నవాడునూ, బలిష్టమైన ఏనుగును మొసలిబారి నుండి సంరక్షించిన వాడునూ అయిన శ్రీమహావిష్ణువు నివాసమున్న తిరుమల దివ్యదేశానికి ఓ మనసా! చేరుకో.

**131.** **ఎణ్దిసైగళుం ఏఴులగముం వాంగి**
**పొ్పన్ వయిఱ్రిల్ పెయ్దు,**
**పండు ఓ రాలిలై ప్పళ్లి కొండవన్**
**పాల్ మదిక్కు ఇడర్ తీర్త్తవన్,**
**ఒణ్ తిఱలవుణనురత్తు ఉగిర్ వైత్తవన్**
**ఒళ్లెయిఱ్రొడు**
**తిణ్ తిఱలరియా యవన్**
**తిరువేంగడం అడై నెంజమే! 1-8-6**

పూర్వం ఒక పర్యాయం ప్రళయ కాలంలో అష్టదిక్కులూ, సప్తలోకాలూ నిర్మూలింపబడుతున్నపుడు వాటిని ఉద్ధరించడం కోసం సమస్తలోకాలను కడుపులో దాచుకొని మర్రి ఆకుపై ఒకశిశువుగా పవళించిన వాడునూ, పాలవంటి రంగుగల చంద్రునికి శాపంవలన కలిగిన దుఃఖాన్ని పోగొట్టిన వాడునూ, కాంతులీనే కోరలు గల నరసింహావతారాన్ని దాల్చి క్రూరుడైన రాక్షసరాజు హిరణ్య కశిపుని వక్షస్థలాన్ని తన నఖాగ్రాలచే చీల్చి సంహరించిన వాడునూ, అయిన శ్రీమహావిష్ణువు ఆవాసమున్న తిరుమల దివ్యదేశానికి ఓ మనసా! చేరుకో.

**132.** **పారుం నీర్ ఎరికాఱ్రి నోడు**
**ఆగాసముం ఇవై యాయినాన్,**



**పేరుం అయిరం పేస నిన్ఱ**
**పిఱప్పిలి పెరుగు మిడం,**
**కారుం వార్పని నీళ్ విసుంబిడై**
**చ్చోరుమా ముగిల్ తోయ్దర**
**శేరుం వార్ పొ్ఴిల్ శూ్ఴ్**
**ఎ్ఴిల్ తిరువేంగడం అడై నెంజమే! 1-8-7**

భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశం– ఈ పంచ భూతాలు తానే అన్నట్లుగా ప్రవర్తిస్తున్న వాడునూ, సహస్రాదిక నామాలతో అర్చింపబడుతున్నవాడునూ, పుట్టుక అనేదే లేనివాడునూ అయిన శ్రీమహావిష్ణువు విరాజిల్లుతున్న దివ్యదేశం తిరుమల. నల్లని మేఘాలతో, దట్టంగా కురిసే మంచుతో, మేఘాలు సదా సంచరిస్తున్న పర్వత సానువులతో, అందమైన జలపాతాలతో పరివేష్టింపబడిన తిరుమలను ఓ మనసా! చేరుకో.

**133.** **అంబరం అనల్ కాల్ నిలం**
**జలమాగి నిన్ఱ అమరర్ కోన్,**
**వంబులా మలర్ మేల్**
**మలిమడ మంగై తన్ కొ్ఴునవన్,**
**కొంబినన్న ఇడైమడ క్కుఱ మాదర్**
**నీళి దణన్దోఱుం**
**శెంబునమవై కావల్ కొళ్**
**తిరువేంగడం అడై నెంజమే! 1-8-8**

ఆకాశం, అగ్ని, వాయువు, భూమి, జలం– అనే పంచభూతాలుతానే అన్నట్లుగా ఉన్నవాడునూ, దేవతలకు అధినాయకుడునూ, సురభిళ సమ్మిశ్రితమైన పద్మంతో ఉదయించిన శ్రీమహాలక్ష్మికి ప్రాణ నాథుడునూ, అయిన శ్రీమహావిష్ణువు

ఆవాసమున్న తిరుమలలో ఎత్తైన మంచెల మీది నుండి దుప్పికొమ్ముల వలె సన్నముగానున్న నడుముగల కొరవకన్యలు తమ పొలాలను కాపలా కాస్తుంటారు. అటువంటి తిరుమలను ఓ మనసా! చేరుకో.

**134.** **పేసుమిన్ తిరునామం ఎట్టెழுత్తుం**
**శొల్లి నిన్రు పిన్నరుం**
**పేసువార్ తమ్మై ఉయ్యవాంగి**
**ప్పిఅప్పుఉుక్కుం పిరానిడం,**
**వాశమామలర్ నాఱువార్ పొழிల్**
**శూழ்దరుం ఉలగుక్కెల్లాం**
**దేసమాయ్ త్తిగழுం మలై**
**త్తిరువేంగడం అడై నెంజమే!** **1-8-9**

అందరిచే ప్రస్తుతింపబడే మధురమైన నామం- అష్టాక్షరి అనే తిరు మంత్రాన్ని ఉచ్చరించిన వారికి పుట్టువు లేకుండా మోక్షానందాన్ని అనుగ్రహిస్తున్న శ్రీమన్నారాయణుడు నివాసమున్న పవిత్రక్షేత్రం తిరుమల. సుగంధ భరితమూ, మధుసమ్మిశ్రితమూ అయిన పుష్పాలతో నిండిన ఆరామాలను కలిగినదీ, సమస్త ప్రపంచాన్ని ప్రకాశమానం చేసే జ్యోతి వలె విరాజిల్లుతున్నదీ అయిన తిరుమలను ఓ మనసా! చేరుకో.

**135.** **శెంగయల్ తిళైక్కుం శునై**
**త్తిరువేంగడత్తు ఉఱై శెల్వనై**
**మంగైయర్ తలైవన్ కలి కన్రి**
**వణ్ తమిழ் సెంజొల్ మాలైగళ్,**
**సంగైయిన్రి త్తరిత్తు ఉరైక్క వల్లార్గళ్**
**తంజమ దాగవే,**



**వంగమా కడల్ వైయం కావలరాగి**
**వానుల గాళ్వవరే!** **1-8-10**

తుళ్లతూ సంతోషంగా గంతులు వేసే ఎర్రని చేపలు సమృద్ధిగా కలిగిన పెక్కు ఆనకట్టలున్న తిరుమలలో ఆవాసమున్న శ్రీవేంకటేశ్వరునిస్తుతిస్తూ తిరుమంగైరాజ్యానికి రాజునూ, కలియన్ అనే తిరునామము గలిగిన వారునూ అయిన తిరు మంగై ఆళ్వారులు మధురమైన తమిళభాషలో అనుగ్రహించిన పాశురాలను తమ హృదయాలలో నిలుపుకొని, వాటి అంతరార్థాన్ని అవగతం చేసుకొని పఠించిన వారు ఓడలు తిరిగే పెద్దపెద్ద సముద్రాలతో ఆవరింసబడిన ఈ భూలోకంలో చిరకాలం జీవించి పిదప పరమపదాన్ని అందుకోగలరు అనడంలో ఎట్టి సందేహమూ లేదు.

**136.** **తాయే తందై యెన్రుం**
**తారమే కిళై మక్కళెన్రుం,**
**నోయే పట్టొழிన్దేన్ నున్నై**
**కాణ్బదో రాసైయినాల్**
**వేయేయ్ పూంబొழிల్ శూழ்**
**విరైయార్ తిరువేంగడవా!**
**నాయేన్ వందడైన్దేన్ నల్గి**
**ఆళెన్నై కొండరుళే** **1-9-1**

తనను పెంచిపెద్దచేసిన తల్లిదండ్రులే నాకు గతియనీ, అందమైన పెళ్లామే సర్వస్వమనీ, పిదప తనబిడ్డలే గతియనీ నమ్మి దానివలన బంధపాశాలనే తీవ్రరోగంతో పీడింపబడి దుఃఖించాను, కుక్క వంటి నీచ జన్మ ఎత్తిన నేను ఇప్పుడు నీవే శాశ్వతమని తెలుసుకొని నిన్ను దర్శించడానికి ఉవ్విళ్లురుతూ నీ తిరుచరణాలే శరణని నీపాదాల చెంతకు వచ్చాను. ఎత్తైన, దట్టమైన వెదురు పొదలతో సువాసనలీనే పుష్పాలతో

కూడిన ఆరామాలుకలిగిన నన్ను నీవు నీదాసుడిగా, భక్తుడిగా స్వీకరించి అనుగ్రహించాలి.

**137. మానేయ్ కణ్ మడవార్**
**మయక్కిల్ పట్టు, మానిలత్తు**
**నానే నానావిద నరకం పుగుం**
**పావం సెయ్‌దేన్,**
**తేనేయ్ పూంబొయిల్ శూழ்**
**తిరు వేంగడ మామలై, ఎన్**
**ఆనాయ్! వందడైందేన్**
**అడియేనై ఆట్ కొండరుళే! 1-9-2**

పుష్పాలు మకరంద భరితాలు కావడం వలన తుమ్మెదలు వాటిపై వాలుతున్నాయి. అటువంటి పుష్పాలుగల ఆరామాలు తిరుమల అంతటా వ్యాపించి ఉన్నాయి. అటువంటి దివ్యదేశంలో మత్తగజమువలె వేంచేసి ఉన్న ఓ శ్రీవేంకటేశ్వరా! జింకల కళ్లను పోలిన కళ్లుగల స్త్రీల సౌందర్యానికి ఆకర్షితుడనై నరకానికి తీసుకు వెళ్లే అనేక ఘోర పాపకార్యాలను నేను ఒక్కడనే చేశాను. నా అపరాధాలను తెలుసుకొన్నవాడనై నిన్ను శరణాగతి కోరి వచ్చి నీ తిరుచరణాలను ఆశ్రయించాను. దాసుడనైన నాకు కైంకర్య సేవాభాగ్యాన్ని అనుగ్రహించు.

**138. కొన్ఱేన్ పల్లుయిరై**
**క్కుఱిక్కోళొన్ఱిలామైయినాల్,**
**ఎన్ఱేనుం ఇరందార్క్కు ఇనిదాగ**
**ఉరైత్తఱియేన్,**
**కున్ఱేయ్ మేగ మదిర్**
**కుళిర్ మామలై వేంగడవా!**



**అన్ఱే వందడైందేన్**
**అడియేనై ఆట్‌కొండరుళే! 1-9-3**

కొండల్లో మేఘాల గుంపుల గర్జనలు వినిపిస్తున్నాయి. చల్లదనానికి నెలవైనవీ మహిమోపేతమైనవీ అయిన తిరుమల కొండల్లో అవతరించిన స్వామీ! నేను పాప కర్మలను చేస్తూ ఏ లక్ష్యమూ లేకుండా ఎందరినో హత్య చేశాను. భిక్షమడుగుతూ వచ్చిన వారిపై కనికరం చూపక క్రూరంగా ప్రవర్తించి వాళ్లని అవమానించాను. 'లేదు' అని చెప్పడానికి కూడ కఠినమైన పదాలనే ప్రయోగించాను. మధురమైన నీ నామాన్ని విన్న వెంటనే నిన్ను శరణమర్థించాను. స్వామీ! నన్ను నీ దాసునిగా స్వీకరించు.

**139. కులందా నెత్తనైయుం**
**పిఱందే యిఱందెయ్ త్తొழிన్దేన్,**
**నలందా నొన్ఱు మిలేన్**
**నల్లదో రఱం సెయ్‌దు మిలేన్,**
**నిలందోయ్ నీళ్ ముగిల్‌సేర్**
**నెఱియార్ తిరువేంగడవా!**
**అలందేన్ వందడైందేన్**
**అడియేనై ఆట్ కొండరుళే 1-9-4**

ఈ లోకంలో ఉన్న అన్ని కులాల్లోనూ నేను జన్మించాను. ఎన్నో రకాలైన రూపాలతో, ఆకారాలతో జన్మల నెత్తాను. అయితే ఏ జన్మలోనూ నేను పుణ్యకార్య మంటూ ఏమీ చేయలేదు. ఈ విధంగా ఏ ప్రయోజనమూలేక ఒక్కొక్క కులంలోనూ పుడుతూ, మరణిస్తూ వచ్చాను. ఈ విధమైన జనన మరణాలనే చక్రభ్రమణంలో తిరుగుతూ, సత్కర్మ రహితుడనై విసిగిపోయాను. భూమిలోని మేఘాలు గుంపులు

గుంపులుగా వెళ్లే దారిలో ఉన్న ఓ తిరుమలేశుడా! నీతిరుచరణాలను ఆశ్రయించాను. నన్ను నీ దాసునిగా స్వీకరించు.

**140. ఎప్పావుం పలవుం ఇవైయే సెయ్దు**
**ఇళై త్తొழిందేన్**
**తుప్పా! నిన్నడియే**
**తొడర్న్దేత్తవుం కిట్కిన్తిలేన్,**
**సెప్పార్ తిణ్ వరై శూழ்**
**తిరు వేంగడ మామలై, ఎన్**
**అప్పా! వందడైందేన్**
**అడి యేనై ఆట్ కొండరుళే. 1-9-5**

పలు విధాలైన పాపాలను చేస్తూ వచ్చిన నేను నేడు జవసత్వాలను కోల్పోయి దిక్కుతెలియక అల్లాడుతున్నాను. నీ తిరుచరణాలను ఆశ్రయించిన నాకు నిన్ను ఎలా స్తుతించాలో కూడ తెలియదు. ఉన్నతమైనవీ దృఢమైనవీ అయిన శిఖరాలచే ఆవరింపబడిన తిరుమల వాసా! శ్రీవేంకటేశ్వరా! నాకు తండ్రివై నా పాపాలను తొలగించి నన్ను సంరక్షించు. నిన్ను ఆశ్రయించి వచ్చిన నన్ను నీ దాసునిగా స్వీకరించు.

**141. మణ్ణాయ్ నీర్ ఎరికాల్**
**మంజులావుం ఆకాసముమాం**
**పుణ్ణారాక్కై తన్నుళ్**
**పులంబిత్తళర్న్దు ఎయ్త్తొழிన్దేన్**
**విణ్ణార్ నీళ్ సిగర**
**విరైయార్ తిరువేంగడవా!**
**అణ్ణా! వందడైందేన్**
**అడియేనై ఆట్ కొండరుళే 1-9-6**



భూమి, నీరు, అగ్ని, వాయు, ఆకాశం– లనే పంచభూతాత్మక మైన ఈ శరీరంలో తగులుకొని రోగగ్రస్తుడనై దరిచేరే మార్గం తెలియక అలమటిస్తూ వచ్చాను. అకాశాన్నంటే ఎత్తైన శిఖరాలు కలిగినదియూ, సువాసన భరితములైన చల్లని గాలులతో కూడినదియూ అయిన తిరుమలలో ప్రత్యక్షమై ఉన్న ఓ శ్రీవేంకటేశ్వరా! నాతో అన్ని రకాలైన సంబంధాలను కలిగి ఉన్న ఓ పరంధామా! నీ పాదారవిందముల చెంతకు చేరుకున్నాను. నిన్ను ఆశ్రయించిన నన్ను దాసునిగా స్వీకరించు.

**142. తెరియేన్ బాలగనాయ్**
**ప్పల తీమైగళ్ సెయ్దు మిట్టేన్**
**పెరియే నాయిన పిన్**
**పిఱర్కే యుழைత్తు ఏழைయానేన్**
**కరిసేర్ పూం బొழில్ శూழ்**
**గన మామలై వేంగడవా!**
**అరియే! వందడైందేన్**
**అడియేనై ఆట్కొండరుళే. 1-9-7**

నేను బాల్యంలో తెలిసీ తెలియక పెక్కు పాప కర్మలు చేశాను. యౌవనంలో స్త్రీలకు దాసుడనై వాళ్లను సంతృప్తి పరచడానికి చేయరాని పనులు చేస్తూ వచ్చాను. శరీరం రోగగ్రస్తమై, పేదరికంతో నానా కష్టాలు పడుతున్నాను. సంచారం చేస్తున్న గజ సమూహాలతో, అందమైన పుష్పారామాలతో కూడిన సమున్నతమైన తిరుమలలో ఆవాసమున్న నరసింహ మూర్తీ! నీదగ్గరికి వచ్చిన నన్ను దాసునిగా స్వీకరించు.

**143. నోట్రేన్ పల్ పిఱవి నున్నై క్కాణ్బదోరాసైయినాల్**
**ఏట్రేన్ ఇప్పిఱప్పే ఇడరుట్రనన్ ఎంబెరుమాన్!**
**కోల్తేన్ పాయ్న్దొழுగుమ్ కుళిర్ శోలైచూழ் వేంగడవా!**
**ఆట్రేన్ వందడైందేన్ అడియేనై ఆట్ కొండరుళే 1-9-8**

చెట్లకొమ్మలనుండి తేనెలు సదా స్రవిస్తుండగా సాగిపోతున్న ప్రవాహాలతో, చల్లని గాలులు వీస్తున్న ఆరామాలతో నిండిన తిరుమలలో ఆవాసమున్న శ్రీవేంకటేశ్వరా! నేను పూర్వం ఎన్నో జన్మలు ఎత్తాను. ఆయా జన్మల్లో సుఖభోగాల కోసమే వ్రతాలు చేశాను. కాని ఆజన్మల్లో నేను చేసిన పాప కర్మల ఫలితంగా మళ్లీమళ్లీ జన్మల నెత్తవలసి వచ్చింది. ఈ జన్మలోనైనా నీ కరుణాకటాక్షాలను పొందాలి అనే ఆశతో వ్రతాన్ని ప్రారంభించాను. అయితే ఇందులోనూ నా మనసును స్థిరంగా ఉంచలేక పోతున్నాను. ఇక నాకు పుట్టువు అంటూ లేకుండా చేయాలని కోరుతూ నీ సన్నిధికి వచ్చాను. పరమాత్మా! నన్ను నీదాసునిగా స్వీకరించు.

**144.** **పట్రేల్ ఒన్రు మిలేన్ పావమే సెయ్దు పావియానేన్**
**మట్రేలొన్ఱ ఱియేన్ మాయనే! ఎంగళ్ మాదవనే!**
**కల్తేన్ పాయ్ న్దొழుగుం కమలచ్చునై వేంగడవా!**
**అట్రేన్ వందడైందేన్ ఆట్ కొండరుళే.** **1-9-9**

తేనెలుస్రవించి ప్రవహిస్తున్న కొండ గుహలతోనూ, అందమైన తామర పుష్పాలతోకూడిన జలపాతాలతోనూ నిండిన తిరుమలలో ఆవాసమున్న శ్రీనివాసా! ఏ విధమైన లక్ష్యమూ, కోరికా నాకు లేదు. ఇంతకుముందు నేను ఎత్తిన జన్మల్లో అనేక పాపాలు చేసి ఉండడం వలన పాపాత్ముడుగా పరిగణింపబడుతున్నాను. భక్తి అంటే ఏమిటో నాకు తెలియదు. సమస్తమూ నీవే అని నమ్మి నిన్ను శరణాగతి కోరి వచ్చాను. లక్ష్మీపతీ! ఆశ్చర్యకరములైన గుణాలను కలిగిన దామోదరా! నన్ను నీ దాసునిగా స్వీకరించు.

**145.** **కణ్ణాయ్ ఏழులగుక్కు ఉయిరాయ్ ఎమ్ కార్ వణ్ణనై**
**విణ్ణోర్ తాంపరవుం పొழిల్ వేంగడ వేదియనై**
**తిణ్ణార్ మాడంగళ్ శూழ் తిరుమంగైయర్ కోన్ కలియన్**
**పణ్ణార్ పాడల్ పత్తుం పయిల్వార్క్కు ఇల్లై పావంగళే.** **1-9-10**



ఏడులోకాలకూ కనుపాప వలె, ప్రాణం వలె విరాజిల్లుతున్న వాడునూ, పరులను ఆశ్చర్య చకితులను చేసే నీల మేఘం వంటి మేని వర్ణం గల వాడునూ, దేవతలు గుంపులుగుంపులుగా వచ్చి అర్చిస్తున్న పవిత్రక్షేత్రం తిరుమలలో ఆవాసమున్న వాడునూ, వేదాల మూలంగా తెలుసుకోబడుతున్న వాడునూ అయిన శ్రీమహావిష్ణువును స్తుతిస్తూ దృఢమైన ప్రాకారాలతో ఆవరింపబడిన తిరుమంగై రాజ్యంలోని ప్రజానీకానికి రాజైన తిరుమంగై ఆళ్వారులు రాగబద్ధంగా అనుగ్రహించిన ఈ పాశురాలను హృదయంలో నిలుపుకొని పఠించిన వారికి ఎటువంటి పాపకర్మాలు అంటవు.

**146.** **కణ్ణార్ కడల్ శూழ் ఇలంగైక్కు ఇఱైవన్ తన్**
**తిణ్ణాగం బిళక్క చ్చరం సెల ఉయ్త్తాయ్!**
**విణ్ణోర్ తొழుం వేంగడ మామలై మేయ**
**అణ్ణా! అడియే నిడరై క్కళైయాయే.** **1-10-1**

సువిశాలమైనదీ, కన్నులార్పకుండా చూడాలనిపించేలా చేసేటంత అందమైనదీ, సముద్రంచే ఆవరింపబడినదీ అయిన లంకానగరాన్ని పరిపాలిస్తున్న రావణాసురుని శరీర బలాన్ని, మానసిక ధైర్యాన్ని క్షీణించేలా చేసి బాణవర్షంచే హతమార్చిన దశరథరామా! అమరలోకంలోని దేవతలు శిరసులు వంచి వినమ్రులై నిలబడిన గొప్ప పర్వతమైన తిరుమలలో నిత్యవాసం చేస్తున్న శ్రీవేంకటేశ్వరా! నిన్ను శరణుకోరి వచ్చాను. నా కష్టాలను పోకార్చి నన్ను అనుగ్రహించు.

**147.** **ఇలంగైప్పదిక్కు అన్రు ఇఱైయాయ, అరక్కర్**
**కులం కెట్టు అవర్ మాళ క్కొడిప్పుళ్ తిరిత్తాయ్**
**విలంగల్ కుడుమి త్తిరు వేంగడం మేయ**
**అలంగల్ తుళప ముడియాయ్! అరుళాయే.** **1-10-2**

రావణాసురునికి పూర్వం లంకారాజ్యాన్ని పరిపాలించిన ‘మాలి’ అనే క్రూర రాక్షసుని గరుడారూఢుడై సంహరించిన కేశవా! తాము పయనం చేస్తున్న మార్గానికి

అడ్డంగా ఉందని సూర్యుడు, చంద్రుడు పక్కకు తొలిగి వెళ్లేంతగా ఎత్తైన శిఖరాలను కలిగిన తిరుమలలో కాపురమున్న శ్రీనివాసా! తులసిమాలను ధరించిన గోపకిశోరా! నన్ను నీవు రక్షించాలి.

**148. నీరార్ కడలుం నిలనుం ముழுదుండు**
**ఏరాల మిళం దళిర్‌మేల్ తుయిల్ ఎందాయ్**
**సీరార్ తిరువేంగడ మామలైమేయ**
**ఆరావముదే! అడియేఱ్కు అరుళాయే 1-10-3**

నదీజలాలచే సమృద్ధమైన అగాధ సాగరాన్నీ, సకలప్రాణి కోటికి ఆధారమైన చరాచర భూమి ప్రపంచాన్నీ ప్రళయ కాలంలో కాపాడ్డం కోసం కడుపులో దాచుకొని చిన్నారి శిశువుగా మర్రి ఆకుపై శయనించిన వాసుదేవా! సకలైశ్వర్యాలతో, సిరిసంపదలతో నిండినదీ, సమున్నతమైనదీ అయిన తిరుమలలో కాపురమున్న నా స్వామీ! ఎంతకాలం అనుభవించి నప్పటికీ రుచి తగ్గని అమృతం వంటి వాడా! నీ దాసుడనైన నా కష్టాలను తొలగించు.

**149. ఉండాయ్ ఉఱిమేల్ నఱునెయ్ అముదాగ**
**కొండాయ్ కుఱళాయ్ నిలం ఈరడియాలే**
**విణ్ తోయ్ సిగర తిరువేంగడ మ్మేయ**
**అండా! అడియేనుక్కు అరుళ్ పురివాయే. 1-10-4**

ఇళ్లల్లో కట్టిన ఉట్లలోని వాసనలీనే మధురమైన నేతిని అమృతంగా భావించి శ్రీకృష్ణావతారంలో నీవు ఆరగించావు. వామనావతారంలో బలిచక్రవర్తి దగ్గరికి వామనుడిగా వెళ్లి మూడడుగుల నేలను దానంగా యాచించి రెండడుగుల్లోనే ఈ భూమినంతటినీ ఆక్రమించావు. పరత్వసౌలభ్య గుణాలతో విరాజిల్లే ఓ శ్రీనివాసా! పరమ పదాన్నంటే ఎత్తైన శిఖరాలుగల తిరుమలలో ఆవాసమున్న శ్రీవేంకటేశ్వరా! నీ తిరుచరణాలను ఆశ్రయించిన నాకు కష్టాలన్నీ తొలగిపోయేలా అనుగ్రహించు.



**150. తూణాయ్ అదనూడు అరియాయ్ వందు తోన్టి**
**పేణా అవణ నుడలం పిళందిట్టాయ్**
**సేణార్ తిరువేంగడ మామలైయే**
**కోణా గణైయాయ్! కుఱిక్కొళ్ ఎనై నీయే. 1-10-5**

రాతిస్తంభాన్ని పగలగొట్టిన వెంటనే దానినుండి నరసింహమూర్తిగా అవతరించిన భక్తవత్సలా! నిన్నులెక్క చేయక బలగర్వంతో విర్రవీగిన హిరణ్య కశిపుని వక్షస్థలాన్ని చీల్చిన మహాపురుషా! మహిమాన్వితమైన తిరుమలలో ఆవాసమున్న కరుణాసాగరా! ఆదిశేషుని పాన్పుగా చేసుకొన్న పురాణపురుషా! నన్ను నీ మనసులో శాశ్వతంగా నిలుపుకో.

**151. మన్నా ఇమ్మనిస ప్పిఱవియై నీక్కి**
**తన్నాక్కి త్తన్ ఇన్నరుళ్ సెయ్యుం తలైవన్**
**మిన్నార్ ముగిల్ సేర్ తిరువేంగడమ్మేయ**
**ఎన్నానై ఎన్నప్పన్ ఎన్ నెంజి లుళానే 1-10-6**

ఎంతో తపస్సు చేసినప్పటికీ అశాశ్వతమైన ఈ మానవ జన్మమనే బంధాలనుండి విముక్తులు కాలేరు. కాని దయా సముద్రుడైన శ్రీవేంకటేశ్వరుడు, తనను ఆశ్రయించిన వారిని తనలో ఐక్యం చేసుకొని తన కరుణా కటాక్షాలతో పరిపూర్ణంగా అనుగ్రహిస్తున్నాడు. ఆర్త రక్షకుడైన ఆ పరంధాముడు మెరుపులతో కూడిన మేఘాలు గుంపులు గుంపులుగా సంచరించే తిరుమలలో ఆవాసమున్నాడు. తండ్రివలె ఎల్లవేళలా నన్ను సంరంక్షించే ఆ భక్తవత్సలుడు నాహృదయంలో శాశ్వతంగా నెలకొని ఉన్నాడు.

**152. మానేయ్ మడనోక్కి తిఱత్తు ఎదిర్ వంద**
**ఆనేழ் విడై శెర్ర అణివరై త్తోళా!**

**తేనే! తిరువేంగడ మామలై మేయ**
**కోనే! ఎన్ మనం కుడి కొండిరుందాయే. 1-10-7**

జింక కళ్లను పోలిన అందమైన నయనాలతో ప్రకాశిస్తున్న నీలాదేవిని పరిణయమాడ్డం కోసం బలిష్టములైన ఏడు వృషభాల గర్వాన్ని అణచిన వాడా! అందమైనవీ, దృఢమైనవీ అయిన భుజ స్కందాలను కలిగిన వాడా! నాకు పరమాప్తుడా! ప్రసిద్ధమైన తిరుమలలో ఆవాసమున్న నా ప్రభూ! నీవు నా హృదయంలో స్థిరంగా ఆవాస మేర్పరచుకొని ఉన్నావు.

**153. శేయన్ అణియన్ ఎన సిందైయుళ్ నిన్ఱ**
**మాయన్, మణి వాళొళి వెణ్ తరళంగళ్**
**వేయ్ విండు ఉదిర్ వేంగడ మామలై మేయ**
**ఆయనడియల్లదు మఱ్ఱఱియేనే. 1-10-8**

తనను ఆశ్రయించిన వాళ్లకు అత్యంత ఆత్మీయుడుగానూ, మిగిలిన వారికి అందరాని వాడుగానూ, నా హృదయంలో నెలకొని సదా వాసం చేసే మాయావి గానూ, పొడవాటి వెదురు కొమ్మలు పగలడం వలన అంతటా చిందిన వైన కాంతివంతములైన ముత్యాలు, రత్నాలు నిండిన మహిమాన్వితమైన తిరుమలలో కాపురమున్న వాడునూ అయిన గోపాలకృష్ణుని తిరుచరణాలను తప్ప వేరే ఏపదార్థాన్నీ నేను ఆశించను.

**154. వందాయ్ ఎన్ మనం పుగుందాయ్ మన్ని నిన్ఱాయ్!**
**నందాద కొழுంజుడరే! ఎంగళ్ నంబీ!**
**శిన్దామణియే! తిరువేంగడమ్మేయ**
**ఎందాయ్! ఇనియాన్ ఉన్నై ఎన్ఱుం విడేన్. 1-10-9**

పరమపదమైన శ్రీవైకుంఠాన్ని వదలి నేనున్న చోటికి వెతుక్కుంటా వచ్చావు. వచ్చిన వెంటనే నా హృదయంలో స్థిరంగా ఆవాసం ఏర్పరచుకొన్నావు. హృదయంలో



చోటు చేసుకొన్న తరువాత ఎన్నడూ విడిపోనంతగా నాలో సంలీనమయ్యావు. అకుంఠితమైన తేజో వికాసాలను కలిగిన పుణ్యమూర్తీ! మేము అను కొన్నది అను కొన్నట్లు (అర్థించకనే) అనుగ్రహించే భక్తచింతామణీ! తిరుమల వాసా! ఈ విధంగా నీవు ఇష్టపడే నా హృదయంలో ప్రవేశించావు. నా అభీష్టాలను నెరవేర్చే గుణ పరిపూర్ణుడైన నిన్ను ఒక రోజు కూడ వదలి ఉండలేను.

**155. విల్లార్ మలి వేంగడ మామలై మేయ**
**మల్లార్ తిరళ్ తోళ్ మణివణ్ణ నమ్మానై**
**కల్లార్ తిరళ్ తోళ్ కలియన్ సొన్నమాలై**
**వల్లారవర్ వానవ రాగువర్ తామే 1-10-10**

విల్లంబులను ధరించి తిరిగే వేటగాళ్లు అధికంగా ఉన్న తిరుమలలో శ్రీవేంకటేశ్వరుడు ఆవాసమున్నాడు. సమున్నతమైన భుజ స్కందాలను కలిగిన వాడునూ, నీల మణిని పోలిన శరీర వర్ణంగలవాడునూ అయిన శ్రీమహావిష్ణువును స్తుతిస్తూ పర్వతం వలె బలిష్టములైన భుజాలనుగల తిరుమంగై ఆళ్వారులు అనుగ్రహించిన ఈ పాశురాలను భావాన్నెరిగి పఠించగలిగిన వాళ్లు శ్రీవైకుంఠంలో పరమపద నాథునికి నిత్య కైంకర్యం చేసే నిత్యసూరుల వలె సకల సౌభాగ్యాలను పొందగలరు.

**156. వానవర్ తంగళ్ సిందైపోల**
**ఎన్ నెంజమే! ఇనిదువందు, మాదవ**
**మానవర్ తంగళ్ సిందై**
**అమర్న్దు ఉఱైగిన్ఱ ఎందై**
**కానవరిడు కారగిల్ పుగై**
**ఓంగు వేంగడంమేవి, మాణ్ కుఱళ**
**ళాన అందనఱ్కు ఇన్ఱు**
**అడిమై తొழிల్ పూండాయే 2-1-1**

తపోధన సంపన్నుల హృదయాలలో చోటుచేసుకొని ఉన్న నా అధి నాథుడునూ, వేటగాళ్లు నల్లగా చేవదేలిన 'అగిల్' అనే చెట్టు కఱ్ఱలను అగ్నిలో వేయగా లేచిన పొగలు ఆకాశాన్నంటుతుండగా సమున్నత శిఖరాలతో కూడిన తిరుమలలో ఆవాసమున్న వాడునూ, అందమైన వామనావతారం ధరించి దానాన్ని పరిగ్రహించిన పరమపదనాథుడునూ అయిన శ్రీమహావిష్ణువు నకు దేవతల మధుర హృదయాలను పోలినవై అత్యంత ప్రీతితో ఇప్పుడు కైంకర్యమనే ఆభరణాన్ని ఓ మనసా! నీవు స్వీకరించావు.

**157. ఉఱవు సుఱ్ఱ మెన్రొన్రిల్లా**
**ఒరువన్ ఉగందవర్ తమ్మై, మణ్మిసై**
**ప్పిఱవియే కెడుప్పాన్**
**అదు కండు ఎన్ నెంజమెన్బాయ్**
**కుఱవర్ మాదర్గళోడు వండుకుఱింజి**
**మరుళిసై పాడుం వేంగడత్తు**
**అఱవనాయగఱ్కు ఇన్రు**
**అడిమై త్తొఴిల్ పూండాయే. 2-1-2**

బంధువులు, రక్త సంబంధీకులు అనే ఏ విధమైన బంధాలు లేని వాడునూ, సాటిలేని వాడునూ, తనను బంధువుగా ఎవరు భావిస్తారో వాళ్ల భవబంధాలను తెగటార్చేవాడునూ, అందమైన కురవ స్త్రీలతో కలసి కురింజి అనే పాటను పాడుతూ భ్రమరాలతో కూడిన తిరుమలలో ఆవాసమున్నవాడునూ, అయిన శ్రీమహావిష్ణువు జన్మ రాహిత్యమనే గొప్ప వరాన్ని అనుగ్రహించడం చూసి ఓమనసా! నీవు అతనికి కైంకర్యం చేయ ఆయత్తమయ్యావా!

**158. ఇండైయాయిన కొండు తొండర్గళేత్తువా రుఱవోడుం, వానిడై**
**క్కొండు పోయిడవుం అదు కండు ఎన్ నెంజమెన్బాయ్,**



**వండు వాఴ్వడ వేంగడమలై కోయిల్ కొండదనోడుం, మీమిసై**
**అండ మాండిరుప్పాఱ్కు అడిమై త్తొఴిల్ పూండాయే. 2-1-3**

పూలహారాలను చేతిలో పెట్టుకొని వచ్చి తనకు నమస్కరిస్తున్న వాళ్లనూ, ఆవిధంగా నమస్కరిస్తున్న వాళ్ల బంధువులనూ, వాళ్లు మరణించిన తరువాత పరమ పదంలో చేరుస్తున్న సౌలభ్య సౌశీల్యాది కళ్యాణ గుణసంశోభితుడు ఆ సర్వేశ్వరుడు. భ్రమరాలతో నిండిన తిరుమలకు శ్రీవైకుంఠానికి సర్వాధిపతిగా ఉన్న శ్రీమహా విష్ణువునకు ఓ మనసా! నీవు సదా కైంకర్యం చేస్తున్నావుకదా!

**159. పావియాదు సెయ్దాయ్ ఎన్ నెంజమే!**
**పండుతొండు సెయ్దారై, మణ్మిసై**
**మేవి ఆట్కొండు పోయ్**
**విసుంబేఱ వైక్కుం ఎంద్రై**
**కోవి నాయగన్ కొండలుందుయర్**
**వేంగడ మలై యాండు, వానవర్**
**ఆవియా యిరుప్పాఱ్కు**
**అడిమై త్తొఴిల్ పూండాయే. 2-1-4**

నా హృదయమా! అది చేయవచ్చు, ఇది చేయకూడదు అని తటపటాయించకుండా నీవు అతనికి కైంకర్యం చేస్తున్నావు. ఈ భూలోకంలో జన్మించి పూర్వం తనకు కైంకర్యం చేసిన వాళ్లకు సేవకుడుగా ఉంటూ వాళ్లకు స్వయంగా వైకుంఠపదవిని అనుగ్రహిస్తున్న జగన్నాథుడునూ, గోపికలకు ప్రియతమమైన వాడునూ, మేఘాలను కిందికి నెట్టివేసేటంత ఎత్తైన శిఖరాలుగల తిరుమలలో నెలకొన్న వాడునూ, జ్ఞానులను తన ప్రాణసమానంగా భావించే సుగుణాభిరాముడునూ అయిన శ్రీమహావిష్ణువునకు నీవు సదా కైంకర్యం చేస్తున్నావు.

**160.** **పొంగు పోదియుం పిండియుం ఉడై**
**బుత్తర్ నోన్బియర్ పళ్లియుళ్లుత్తై,**
**తంగళ్ దేవరుం తాంగళుమేయాగ**
**ఎన్ నెంజ మెన్బాయ్!**
**ఎంగుం వానవర్ దానవర్ నిత్తైందేత్తుం**
**వేంగడమ్మే వి నిన్తరుళ్**
**అంగణాయగఱ్కు ఇన్తు**
**అడిమై త్తొழిల్ పూండాయే.** **2–1–5**

విశాలంగా వ్యాపించిన కొమ్మలతో కూడిన అశ్వత్థ, అశోక వృక్షాలను తమకు ఆవాసంగా చేసుకొని బౌద్ధులు, జైనులు తమ మత సిద్ధాంతాలను, తమదైవాలను అన్ని ప్రదేశాలలో వ్యాపింపజేయడానికి ప్రయత్నిస్తున్నారు. కాని వాళ్లు పవిత్రక్షేత్రమైన తిరుమలలో అడుగు పెట్టలేక పోతున్నారు. దీనికి కారణం దర్శనార్థమై నలువైపులా దేవతలు, రాక్షసులు ఒకరినొకరు తోసుకుంటూ వస్తున్న తిరుమల పుణ్యక్షేత్రంలో భక్తులను తన కటాక్ష వీక్షణాలతో అనుగ్రహిస్తూ అందమైన నయనాలుగల శ్రీమన్నారాయణుడు నెలకొని ఉండడమే. ఆ పరంధామునికి ఓ నా మనసా! కైంకర్యం చేసే భాగ్యాన్ని పొందావు కదా!

**161.** **తువరియాడైయర్ మట్టైయర్**
**శమణ్ తొండర్గళ్ మండియుండు పిన్నరుం,**
**తమరుం తాంగళుమే తడిక్క**
**ఎన్ నెంజ మెన్బాయ్!**
**కవరి మాక్కణం సేరుం వేంగడం**
**కోయిల్ కొండ కణ్ణార్ విసుంబిడై,**



**అమరనాయగఱ్కు ఇన్తు**
**అడిమై త్తొழిల్ పూండాయే.** **2–1–6**

కాషాయ వస్త్రాలను ధరించి, తలలను బోడి చేసు కొన్న వారలై, జైనమతాన్ని ఆదరిస్తున్న వాళ్లు మితిమించిన ఆహారాన్ని తీసుకుంటూ ఉంటారు. తమ బంధువులు, తాముమాత్రమే తమ దేహారోగ్యాలను పెంచు కోవాలనే వాళ్ల స్వభావాన్ని తెలియక కొందరు వాళ్ల మతంలో చేరాలని ముందుకు వస్తారు. ఓ నాహృదయమా! నీవు వాళ్లవైపు మొగ్గక అందమైన జింకలు గుంపులుగుంపులుగా తిరిగే తిరుమలలో ఆవాసమున్న వాడునూ, విశాలమైన శ్రీవైకుంఠంలో దేవతలచే అర్చింపబడుతున్న వాడునూ అయిన శ్రీమహా విష్ణువునకు కైంకర్యం చేసే భాగ్యాన్ని పొందావు కదా!

**162.** **తరుక్కినాల్ శమణ్సెయ్దు**
**సోఋతణ్ తయిరినాల్ తిరళై, మిడఱ్ఱిడై**
**నెరుక్కువార లక్కణదు కండు**
**ఎన్ నెంజమెన్బాయ్!**
**మరుట్కళ్ వండుగళ్ పాడుం వేంగడం**
**కోయిల్ కొండదనోడుం, వానిడై**
**అరుక్కన్మేవి నిఱ్పార్క్కు**
**అడిమై త్తొழిల్ పూండయే.** **2–1–7**

ఫలితం లేని, ఆధారాలు లేని, వ్యర్థ వివాదాలతో తమ జైనమతాన్ని ప్రచారం చేస్తూ, మీగడతో కూడిన చల్లటి గట్టిపెరుగును అన్నంలో కలుపుకొని గొంతువరకు నిండేలా తింటూ, దానినే ఒక వ్రతంగా చెప్పుకుంటూ తిరిగే జైన మతస్థులను చూస్తూ ఓ మనసా! నీవు విసిగి పోయావు. భ్రమరాలు 'మరుళ్' అనే తీయని సంగీతాన్ని ఆలపిస్తున్న తిరుమల పవిత్రక్షేత్రాన్ని తన ఆవాసంగా చేసుకొన్న వాడునూ, సూర్యునికి ప్రాణాధారంగా ఉంటున్న వాడునూ అయిన శ్రీవేంకటేశ్వరునికి ఓ మనసా! నీవు కైంకర్యం చేసే భాగ్యాన్ని పొందావు కదా!

**163. శేయన్ అణియన్ సిఱియన్ పెరియన్**
**ఎన్బదుం సిలర్ పేస కేట్టిరుందే**
**ఎన్ నెంజ మెన్బాయ్!**
**ఎనక్కు ఒన్రు సొల్లాదే,**
**వేయ్‌గళ్ నిన్రు వెణ్ ముత్తమే సొరి**
**వేంగడ మలై కోయిల్ మేవియ,**
**ఆయర్ నాయగఱ్‌కు ఇన్రు**
**అడిమై త్తొழில్ పూండాయే. 2-1-8**

శ్రీవైకుంఠనాథుని సుదూరంలో ఉన్న వాడనీ తప్పులెన్నుతూ, ఆలయంలో నెలకొని ఉన్న శ్రీనివాసుని సమీపస్తుడనీ చులకన చేస్తూ, భూలోకంలో అవతరించి గోపబాలురతో క్రీడించిన శ్రీకృష్ణుని సౌలభ్యగుణాలను చూసి సామాన్యుడని తృణీకరిస్తూ, క్షీరాబ్ధినాథుని అందరానివాడని తిరస్కరిస్తూ బుద్ధిహీనులు కొందరు చేసే దోషారోపణలను విని కూడ నా కొక్కమాట కూడ చెప్పక వెదుళ్లనుండి ముత్యాలు జాలువారుతున్న తిరుమల పవిత్రక్షేత్రాన్ని తన ఆవాసంగా చేసుకొన్న యాదవ కుల దీపకునికి ఓ మనసా! నీవు సదా కైంకర్యం చేస్తున్నావు కదా!

**164. కూడియాడి యురైత్తదే ఉరైత్తాయ్**
**ఎన్ నెంజ మెన్బాయ్! తుణిందు కేళ్,**
**పాడి యాడి ప్పలరుం**
**పణిందేత్తి క్కాణ్‌గిలర్,**
**ఆడు తామరైయోనుం ఈశనుం**
**అమరర్ కోనుం నిన్రేత్తుం, వేంగడత్తు**
**ఆడు కూత్తనుక్కు ఇన్రు**
**అడిమై తొழில్ పూండాయే 2-1-9**



ఓ నా మనసా! ప్రజలతో కలసి వాళ్లు చెబుతున్న మాటలనే వల్లెవేస్తూ ఇంతకాలమూ నీవు తిరిగావు. ఇప్పుడు నేను చెబుతున్న మాటలను జాగ్రత్తగా విను. భగవంతుని కీర్తిస్తూ, ఆడుతూ పాడుతూ వినయంతో సేవలు చేస్తున్నప్పటికీ ప్రజలు అతని స్వరూప స్వభావాలను తెలుసుకోలేక పోతున్నారు. బ్రహ్మదేవుడు, పరమేశ్వరుడు, ఇంద్రుడు ఆదిగా గల దేవతలు స్తోత్రపాఠాలు చేస్తూ వినమ్రులై నిలబడి ఉన్న తిరుమల పుణ్యక్షేత్రంలో ఆవాసమున్న వాడునూ, గోకులంలో గోపికలతో కలసి రాసక్రీడలను ప్రదర్శించిన వాడునూ అయిన గోపాల కృష్ణునికి నీవు ఈనాడు కైంకర్యం చేసే భాగ్యాన్ని పొందావు కదా!

**165. మిన్ను మా ముగిల్ మేవు**
**తణ్ తిరువేంగడ మలై కోయిల్ మేవియ,**
**అన్నమాయ్ నిగழ்ందు**
**అమరర్ పెరుమానై,**
**కన్ని మామదిళ్ మంగైయర్ కలికన్రి**
**ఇన్ తమిழ் ఉరైత్త, ఇ**
**మ్మన్ను పాడల్ వల్లార్‌క్కు**
**ఇడమాగుం వానులగే 2-1-10**

మిరుమిట్లు గొలుపుతూ మెరుపు కిరణాలను వెదజిమ్ముతున్న మేఘాలగుంపులతో ఆవరింప బడినదీ, సమున్నతమైనదీ, చల్లనిదీ అయిన తిరుమలను తనకు ఆవాసంగా చేసుకున్న వాడునూ, దేవాదిదేవుడునూ, దేవతలకు వేదాలను తిరిగి అందించడం కోసం హంస రూపాన్ని దాల్చిన వాడునూ అయిన శ్రీవేంకటేశ్వరుని స్తుతిస్తూ పెద్ద అగడ్తలతో కూడిన తిరుమంగై దేశంలోని ప్రజలందరి పాపాలను పోగొట్టినవాడునూ, శాశ్వతమైనవీ, వినడానికి మధురమైనవీ అయిన పాశురాలను తమిళ భాషలో రచించిన తిరుమంగై ఆళ్వారు పాశురాలను భావాన్నెరిగి పఠించ గలిగిన వాళ్లు పరమ పదమే శాశ్వత ఆవాసంగా కలిగి ఉంటారు.

**166. అన్ఱియ వాణ నాయిరం తోళుం తుణియ**
**అన్ఱు ఆశ్రి తొట్టానై,**
**మిన్ తిగశ్రు కుడుమి వేంగడమలై మేల్**
**మేవియ వేద నల్ విళక్కై,**
**తెన్ దిశై త్తిలద మనైయవర్ నాంగై**
**శెంబొన్ చెయ్ కోయిలి నుళ్ళే,**
**మన్నదు పొలియ మగిశ్రున్దు నిన్ఱానై**
**వణంగి నాన్ వాశ్రు న్దొశ్రిన్దేనే. 4-3-8**

తన మనుమడైన అనిరుద్ధునికి శత్రువైన బాణాసురుడనే రాక్షసుని సహస్ర బాహువులను తన సుదర్శన చక్రంతో పూర్వమొక కాలంలో శ్రీకృష్ణుడు తెగటార్చాడు. బాణాసురుని పోలిన రాక్షసులు మళ్ళీవస్తే వాళ్లని పరిమార్చడానికై సదా కాంతికిరణాలను వెదజిమ్మే సమున్నత శిఖరాలుగల తిరుమలలో ఆవాసం ఏర్పరచు కొన్నాడు. వేదస్వరూపుడునూ, కాంతిపుంజము వలె దశదిశలా వెలుగులను వెదజిమ్మే తేజోరూపుడునూ, మధుర గీతాలను ఆలపిస్తున్న భాగవతగోష్ఠి పరివేష్టించి యుండగా ఆనందంతో తన్మయుడై యున్న వాడునూ, దక్షిణదిగ్భాగానికి ఒక తిలకంగా ప్రకాశమానమై వెలిగే నాంగూరిలోని శెంబొన్ శెయ్ ఆలయంలో వెలసిన జగద్రక్షకుడునూ అయిన ఆ పరంధాముని నేను దర్శించి వినమ్రుడనై నమస్కరించి పరమానంద భరితుడనయ్యాను.

**167. వేడార్ తిరువేంగడం మేయ విళక్కే,**
**నాడార్ పుగశ్రు వేదియర్ మన్నియ నాంగూర్,**
**సేడార్ పొశ్రిల్ చూశ్రు తిరు వెళ్ల క్కుళత్తాయ్,**
**పాడావరువేన్ వినైయాయిన పాత్రే. 4-7-5**



వేటగాళ్లు సంచరించే తిరుమలలో నిత్యవాసం చేస్తున్న పరంజ్యోతీస్వరూపా! కీర్తి ప్రతిష్టలతో దేశమంతటా ప్రసిద్ధి చెందిన వైదికులు నిత్యవాసం చేసే తిరునాంగూరిలో వెలసిన మాధవా! ఆరామాలతో నిండిన తిరువెళ్లక్కుళంలో వెలసిన మహాపురుషా! నిన్ను ప్రస్తుతిస్తూ వస్తున్న ఈ దాసుని పాపాలన్నింటినీ నీవు నిర్మూలించాలి.

**168. వాంబరియుగ మన్నర్ తమ్ ఉయిర్సెగ**
**ఐవర్ గట్కు అరసళిత్త,**
**కాంబినార్ తిరువేంగడ ప్పొరుప్ప**
**నిన్ కాదలై అరుళ్ ఎనక్కు,**
**మాంబొశ్రిల్ తళిర్ కోదియ**
**మడక్కుయిల్ వాయదు తువర్ ప్పెయ్ద,**
**తీంబలంగని త్తేనదు నుగర్**
**తిరు వెళ్లఱై నిన్ఱానే! 5-3-4**

అశ్వారూఢులై లంఘిస్తూ వేగంగా వచ్చిన దుర్యోధనాదుల సైన్యాన్ని సమూలంగా సంహరించి పాండవులకు రాజ్యాన్ని అప్పగించిన, వెదుళ్ల పొదళ్లతో నిండిన తిరుమలలో నెలకొన్న ఓ శ్రీనివాసా! అందమైన మామిడి తోటలలోని లేత చిగుళ్లను తిన్న శ్రావ్యమైన కంఠస్వరంగల కోయిలలు తమ నోటి వగరును పోగొట్టు కోవడానికై మధురమైన పనస తొనలను తింటున్న తిరు వెళ్లరై అనే పవిత్ర క్షేత్రంలో నెల కొన్న జగద్రక్షకా! నాలో భక్తిభావాన్ని నెలనాటి నీ కరుణా కటాక్షాలతో అనుగ్రహించు.

**169. వెరువాదాళ్ వాయ్వెరువి**
**వేంగడమే! వేంగడమే! ఎన్గిన్ఱాళాల్,**

**మరువాళాల్ ఎన్ కుడంగాల్ వాళ్ నెడుంగణ్**

**తుయిల్ మఱందాళ్, వందార్‌కొండల్**

**ఉరువాళన్ వానవర్ తముయిరాళన్**

**ఒలిదిరై నీర్‌ప్పావం కొండ**

**తిరువాళన్, ఎన్ మగళై చెయ్‌దనగళ్**

**ఎంగనం నాన్ సిందిక్కేనే? 5-5-1**

ప్రస్తుతం తను పడుతున్న అవస్థలు చూచి పరులు ఏమను కుంటారో ననే బిడియం ఏమాత్రమూ లేకుండా (నాకూతురు) సదా "వేంగడమే! వేంగడమే!" అని పలవరిస్తూ ఉంది. నా ఒడిలో పడుకొని నిద్రపోనంటూ ఉంది. ఈటెలవలె తీక్ష్ణమైన విశాలమైన నయనాలు గల తను నిద్రపోవడం మరిచి పోయింది. తుమ్మెదల వలె, మేఘాలు వలె నల్లని శరీర వర్ణంగల వాడునూ, నిత్యసూరులకు ఆధారభూతుడునూ, ఘోషిస్తున్న సముద్రంలో ఆవిర్భవించిన శ్రీమహాలక్ష్మికి ప్రాణనాధుడునూ, అయిన శ్రీమహావిష్ణువు నా కూతురికి కలిగిస్తున్న పరితాపాన్ని నేనెలా చూడగలను?

**170. శిందనైయై త్తవనెఱియై**

**త్తిరుమాలై పిరియాదు**

**వందు ఎనదు మనత్తు ఇరుంద**

**వడమలైయై, వరివందార్**

**కొందనైంద పొళ్ళిల్ కోవల్**

**ఉలగళప్పాన్ అడినిమిర్త**

**అందణనై, యాన్ కండదు**

**అణినీర్ త్తెన్నరంగత్తే 5-6-7**

శ్రీమన్నారాయణునికి సదా కైంకర్యం చేస్తూ దాసాను దాసుడిగా ఉండాలనే నా అభీష్టాన్ని తెలుసు కొని, దాన్ని పొందడానికి నాకు మార్గోపాయాన్ని చూపిన భక్త



వత్సలుడునూ, పరమపదం నుండి వచ్చి నా హృదయంలో నిరంతరం ఆవాస మేర్పరచు కొన్న ఆర్తత్రాణ పరాయణుడునూ, తిరువేంగడమలైకి అధినాధుడునూ భ్రమరాలు ఝుంకారం చేస్తుండగా పుష్పగుచ్ఛాలతో ఆవరింప బడిన ఆరామాలతో కూడిన తిరుక్కోవలూరులో ఈ జగత్తును కొలవడానికై తన తిరుచరణాలను పైకెత్తి నిలబడిన త్రివిక్రమావతార మూర్తిని దర్శనంగా భక్తులకు అనుగ్రహిస్తున్నవాడునూ, అయిన ఆ పరంధామునికి కావేరి నదిచే పరివేష్టింప బడిన శ్రీరంగంలో నేను ప్రణామాలర్పించాను.

**171. మాన్‌కొండ తోల్‌మార్విన్ మాణియాయ్, మావలి మణ్**

**తాన్ కొండు తాళా లళంద పెరుమానై,**

**తేన్ కొండ శారల్ తిరువేంగడత్తానై,**

**నాన్ సెన్టు నాడి నఱైయూరిల్ కండేనే. 6-8-1**

జింక చర్మాన్ని తన వక్ష స్థలంలో ధరించి వామన బ్రహ్మచారిగా మహాబలి చక్రవర్తి దగ్గరకు వెళ్లి దానంగా మూడడుగులనేలను పొంది, తన తిరుచరణాలచే బ్రహ్మాండాలను కొలిచిన వాడునూ, సమృద్ధిగా తేనెలు జాలువారుతున్న శిఖరాలుగల తిరుమలలో నెలకొన్న వాడునూ అయిన శ్రీమహావిష్ణువును నా కష్టాలను పోగొట్టు కోవడానికై వెతుక్కుంటూ వెళ్లి తిరునారై యూరిలో భక్తిశ్రద్ధలతో సేవించాను.

**172. ఆంగు వెన్నగరగత్తు అళ్ళుందుం పోదు**

**అంజేలెన్టు అడియేనై అంగే వందు**

**తాంగు, తామరై యన్న పొన్నారడి**

**ఎంబిరానై ఉంబర్ క్కణియాయ్ నిన్ఱ,**

**వేంగడ త్తరియై ప్పరిగీఱియై**

**వెణ్ణెయుండు ఉరలినిడై యాప్పుండ**

**తీంగరుంబినై, తేనై నన్‌పాలినైయన్ని**
**ఎన్ మనం సింద్దై సెయ్యాదే** **7-3-5**

యమలోకంలోని ఘోర నరకంలో చిక్కు కొని కష్టాలను అనుభవిస్తున్న కాలంలో ఆ చోటికి వచ్చి "భయపడవద్దు" అని ఈ దాసుని ఓదార్చిన వాడునూ, కెందామరలను పోలిన అందమైన తిరుచరణాలుగల వాడునూ, ఊర్ధ్వలోకాలకు అలంకారప్రాయంగా ఉన్న తిరుమలలో నరసింహుడుగా నెలకొని ఉన్న వాడునూ, గుర్రం ఆకారంలో వచ్చిన కేశి అనే రాక్షసుని నోటిని చీల్చిన వాడునూ, వెన్నను దొంగలించడం వలన రోటికి బంధింప బడిన వాడునూ, తీయని చెరకు రసాన్ని, మధురమైన తేనెను, చవులూరించే క్షీరాన్ని పోలిన మృదుమధుర స్వభావుడునూ పరమ భోగ్యుడునూ అయిన తిరునరైయూరు నంబిని తప్ప అన్యులను నా హృదయం తలవనైనా తలవదు.

**173.** **ఎంగళుక్కు అరుళ్ సెయ్‌గిన్ఱ ఈశనై**
**వాసవార్ కుళ్ఴలాళ్ మలై మంగైతన్**
**పంగనై, పంగిల్ వైత్తుగందాన్ తన్నై**
**ప్పాన్నైయై ప్పునిమామదియం తవళ్ఴ్,**
**మంగులై చ్చుడరై వడ మామలై యుచ్చియై**
**నచ్చినామ్ వణంగ ప్పడుం**
**కంగులై, పగలై చ్చెన్ఱు నాడి**
**క్కణ్ణమంగైయుళ్ కండు కొండేనే** **7-10-3**

మమ్మల్ని తన కరుణాకటాక్షాలచే అనుగ్రహిస్తున్న వాడునూ, సౌరభాలను వెదజల్లే కుంతలాలను గల పార్వతిని తన దేహార్ధంగా చేసుకొన్న పరమేశ్వరుని ఆలింగనం చేసుకొని తన దక్షిణ దిగ్భాగంలో ఆసీనుని కావించిన సకల కళ్యాణగుణ



సంశోభితుడునూ, చల్లని నిండు చంద్రుడు సంచరించే ఆకాశానికి అధిపతి అయిన వాడునూ, సూర్యునికి ఆధారభూతుడునూ, ఉత్తర దిగ్భాగాన నున్న తిరువేంగడ పర్వత శిఖరంలో మనచే ప్రేమపూర్వకంగా నమస్కృతులు అందుకుంటున్నవాడునూ, రాత్రింబగళ్లకు నాయకుడునూ అయిన శ్రీమన్నారాయణుని వెతుక్కుంటూవెళ్లి తిరుక్కణ్ణమంగపురంలో దర్శించు కోగలిగాను.

**174.** **అరువిశోర్ వేంగడం నీర్‌మలై యెన్ఱువాయ్**
**వెరువినాళ్, మెయ్యం వినవి యిరుక్కిన్ఱాళ్,**
**పెరుగు సీర్ కణ్ణపుర మెన్ఱు పేసినాళ్**
**ఉరుగినాళ్, ఉళ్ మెలిందాళ్ ఇదు ఎన్ కోలో?** **8-2-3**

పర్వత సానువుల నుండి జాలువారిన జలపాతాలతో కూడిన తిరువేంగడం అనీ, తిరునీర్ మలై యనీ తన్నుతాను మైమరచి ఈ యువతి పలవరిస్తూ ఉంది. తిరుమెయ్యం అని చెప్పి ఏదోప్రశ్నిస్తున్నట్లు అలాగే నిలబడి పోతోంది. ఎడతెగక పారే నదివలె సుగుణాలనే సంపదతో కూడిన 'తిరుక్కణ్ణప్పురం' అని చెప్పి నిలబడి పోతోంది. నీళ్ల వలెకరగి పోతోంది. హృదయం పరితాపంతో వాడి పోతోంది. అయ్యో! ఎటువంటి సంతాపంతో ఈ యువతి బాధపడుతున్నదోకదా!?

**175.** **పణ్ణులా మెన్ మొళ్ఴి ప్పావైమార్**
**పణై ములై యణైదుం నామెన్ఱు,**
**ఎణ్ణువారెణ్ణ మదొళ్ఴిత్తు,**
**నీ పిఱైత్తు ఉయ్య క్కరుదినాయేల్,**
**విణ్ణుళార్ విణ్ణిన్ మీదియన్ఱ**
**వేంగడత్తుళార్, వళంగొళ్ మున్నీర్**
